# సూర్య


జాతీయ తెలుగు దినపత్రిక

తెలుగు

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | సోమవారం 16 జూన్, 2025 | సంపుటి : 04 / సంచిక : 135/ పేజీలు : 8 / వెల : రూ.5/-




స్వల్పంగా దిగి వచ్చిన పసిడి, వెండి ధరలు..



## నేడు విశాఖకు ముఖ్యమంత్రి
# చంద్రబాబు

**విశాఖపట్నం :** ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం విశాఖపట్నం వెళ్లనున్నారు. విజయవాడ నుంచి ప్రత్యేక విమానంలో బయలుదేరి ఉదయం 11.40కి విశాఖ చేరుకుంటారు. అనంతరం బీచ్‌రోడ్డుకు వెళ్లి, యోగా వేడుకలకు సంబంధించి ప్రధాన వేదికల వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తారు. ఆ తర్వాత ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానానికి చేరుకుంటారు. మధ్యాహ్నం నోవాటెల్ హోటల్‌కు వెళ్లి, అక్కడే అధికారులతో సమీక్షిస్తారు. పీఎంపాలెంలోని వైజాగ్ కన్వెన్షన్స్ సెంటర్‌లో తెదేపా కార్యకర్తల సమావేశంలో పాల్గొని.. యోగా వేడుకలకు జన సమీకరణ విషయంలో చేపట్టాల్సిన అంశాలపై నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులకు దిశానిర్దేశం చేస్తారు. సాయంత్రం తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఇంటికి చేరుకుని కుటుంబసభ్యులను పరామర్శిస్తారు. రాత్రికల్లా విజయవాడకు బయలుదేరి వెళతారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో మంత్రులు డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, పార్థసారథితో పాటు ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన మంత్రులు, ఉన్నతాధికారులు ఆదివారం విశాఖపట్నం చేరుకున్నారు.

## పొగాకు భారంలో.. బోర్డు...
# సగం భరించాలి

- మామిడి గుజ్జుపై జీఎస్టీని 12% నుంచి 5% తగ్గించండి
- పామోలిన్ దిగుమతి సుంకం తగ్గింపుపై పునరాలోచించండి
- ఆక్వా ఎగుమతులపై అమెరికా సుంకాల భారం తప్పించండి
- కేంద్రమంత్రి పీయూష్ గోయల్‌ను కోరిన సీఎం చంద్రబాబు

**అమరావతి :** హెచ్‌డీ బర్లీ పొగాకు ధరలు తగ్గిన నేపథ్యంలో.. రాష్ట్ర ప్రభుత్వమే రూ.300 కోట్లతో 20 మిలియన్ కిలోలు కొనాలని నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్రం ఖర్చు పెడుతున్న రూ.300 కోట్లలో రూ.150 కోట్లు పొగాకు బోర్డు భరించేలా చూడాలని కేంద్రాన్ని కోరారు. కేంద్ర వాణిజ్య, పరిశ్రమలశాఖ మంత్రి పీయూష్ గోయల్ ఆదివారం ఉండవల్లిలోని నివాసంలో సీఎం చంద్రబాబును కలిశారు. ఈ సందర్భంగా హెచ్‌డీ బర్లీ పొగాకు కొనుగోలు, పామోలిన్ దిగుమతి సుంకం తగ్గింపు, ఆక్వా ఎగుమతులపై ప్రతీకార సుంకాలు, మామిడి గుజ్జుపై జీఎస్టీ తదితర అంశాలపై వారు చర్చించారు. బాపట్ల, గుంటూరు, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో ఏడు చోట్ల పొగాకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని చంద్రబాబు వివరించారు. పొగాకు ఉత్పత్తి, మార్కెటింగ్‌ను బోర్డు ద్వారా నియంత్రించేలా చట్ట సవరణ చేయాలని కోరారు. ముడి పామోలిన్‌పై దిగుమతి సుంకాన్ని 10 శాతానికి తగ్గించడం వల్ల రాష్ట్ర రైతులు నష్టపోతున్నారని సీఎం పేర్కొన్నారు. ఈ నిర్ణయం నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ లక్ష్యానికి కూడా ఇది ఇబ్బందికరమేనని

..2వ పేజీలో

హెచ్‌డీ బర్లీ పొగాకు ధరలు తగ్గిన నేపథ్యంలో.. రాష్ట్ర ప్రభుత్వమే రూ.300 కోట్లతో 20 మిలియన్ కిలోలు కొనాలని నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు.





## సర్కారు బడుల్లో...
# అత్యాధునిక బోధన

### ఉచిత సేవలకు ముందుకొచ్చిన ఆరు స్వచ్ఛంద సంస్థలు
### సీఎం సమక్షంలో విద్యాశాఖ ఒప్పందాలు

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అత్యాధునిక సాంకేతిక బోధన సేవలను ఉచితంగా అందించాలన్న లక్ష్యంతో రాష్ట్ర విద్యాశాఖ.. ప్రముఖ స్వచ్ఛంద సంస్థ(ఎన్‌జీఓ)లతో పరస్పర అవగాహన ఒప్పందాలు (ఎంఓయూ) కుదుర్చుకుంది.

**హైదరాబాద్:** ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అత్యాధునిక సాంకేతిక బోధన సేవలను ఉచితంగా అందించాలన్న లక్ష్యంతో రాష్ట్ర విద్యాశాఖ.. ప్రముఖ స్వచ్ఛంద సంస్థ(ఎన్‌జీఓ)లతో పరస్పర అవగాహన ఒప్పందాలు (ఎంఓయూ) కుదుర్చుకుంది. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరొందిన ఆరు ప్రముఖ సంస్థల భాగస్వామ్యంతో ప్రభుత్వ పాఠశాలల్లో అధునాతన ఎడ్‌టెక్ సదుపాయాలు కల్పించనుంది. జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో విద్యాశాఖ ఉన్నతాధికారులు ఆదివారం ఆరు ఎన్‌జీఓ ప్రతినిధులతో ఎంఓయూ పత్రాలపై సంతకాలు చేశారు. నందన్ నీలేకని నేతృత్వంలోని ఏక్‌స్టెప్ ఫౌండేషన్, డాక్టర్ సునీతా కృష్ణన్ నేతృత్వంలోని ప్రజ్వల ఫౌండేషన్, అలక్ పాండే ఆధ్వర్యంలోని ఫిజిక్స్ వాలా, ఖాన్ అకాడమీ, షోయబ్‌దార్ నిర్వహిస్తున్న పైజామ్ ఫౌండేషన్, సఫీనా హుస్సేన్ ఆధ్వర్యంలోని

..2వ పేజీలో

# రూ.30 వేల కోట్ల పెట్టుబడులే లక్ష్యం

### 15 వేల ఎకరాలు.. నాలుగు నోడ్‌లు
### త్వరలో నూతన డిఫెన్స్ పాలసీ! ...రాష్ట్ర ప్రభుత్వ ప్రణాళిక



**అమరావతి :** రక్షణరంగ పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నూతన 'డిఫెన్స్ పాలసీ' తీసుకురాబోతోంది. ఈ పాలసీ ద్వారా రాబోయే ఐదేళ్లలో సుమారు రూ.30 వేల కోట్ల పెట్టుబడులు ఆకర్షించాలని నిర్దేశించింది. ఈ మేరకు త్వరలో నూతన పాలసీని ప్రభుత్వం అధికారికంగా ప్రకటించనుంది. ఈ రంగంలో పెట్టుబడులతో వచ్చే పరిశ్రమల కోసం సుమారు 15వేల ఎకరాలను సేకరించాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించింది. దేశంలో రెండు రక్షణరంగ పరిశ్రమల కారిడార్‌లను కేంద్రం అభివృద్ధి చేస్తోంది. ఇప్పటికే వాటిని ఇతర రాష్ట్రాలకు కేటాయించింది. ఈ రంగంలో మరో కారిడార్‌ను కేంద్రం అనుమతించే అవకాశం లేదు. దీంతో కారిడార్‌లకు ప్రత్యామ్నాయంగా డిఫెన్స్ నోడ్ (ప్రత్యేక ప్రాంతాలను) లను అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఈ పాలసీ ద్వారా ఎలక్ట్రానిక్స్, డిఫెన్స్, ఏరోస్పేస్ రంగాలకు సంబంధించిన పరిశ్రమల ఏర్పాటుకు వీలుగా మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాలన్నది ప్రభుత్వ ఉద్దేశం. రాష్ట్రంలో నాలుగు రక్షణ రంగ పారిశ్రామిక నోడ్‌ల అభివృద్ధికి నూతన పాలసీలో మార్గదర్శకాలను ప్రభుత్వం సిద్ధం చేసినట్లు అధికారులు చెబుతున్నారు. జాతీయ రహదారికి అనుసంధానంగా వాటిని అభివృద్ధి చేయడం వల్ల పెట్టుబడులు వేగంగా వచ్చే అవకాశం ఉందని పేర్కొంటున్నారు. అనంతపురం జిల్లా లేపాక్షి నుంచి కర్నూలు జిల్లా ఓర్వకల్లు మధ్య భారీ నోడ్‌ను అభివృద్ధి చేయాలని భావిస్తున్నారు. దీన్ని జాతీయ రహదారికి అనుసంధానంగా ఏర్పాటు చేయనున్నారు. బెంగళూరుకు దగ్గరగా ఉన్న ప్రాంతం కావడంతో రక్షణరంగ పరిశ్రమల ఏర్పాటుకు దిగ్గజ సంస్థలను ఆకర్షించే అవకాశం ఉంటుందన్నది ప్రభుత్వ ఆలోచన. నెల్లూరు– దొనకొండ మధ్య మరో నోడ్ అభివృద్ధికి అధికారులు ప్రతిపాదించారు. దొనకొండ దగ్గర భారీ విస్తీర్ణంలో ప్రభుత్వ భూములు అందుబాటులో ఉన్నాయి. త్వరలో అందుబాటులోకి రానున్న రామాయపట్నం పోర్టుకు దగ్గరగా నోడ్‌ను అభివృద్ధి

..2వ పేజీలో

## ఉత్తరాంధ్రవాసులకు కేంద్రం
# గుడ్ న్యూస్..!!

### విశాఖ దక్షిణ కోస్తా జోన్‌నుకు జీఎం నియామకం!

ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల కోరిక విశాఖ కేంద్రంగా సౌత్ కోస్ట్ రైల్వే జోన్ ఏర్పాటు ప్రక్రియ ముందుకు కదులుతోంది. ఇప్పటికే జోన్ ప్రధాన కార్యాలయానికి పనులు ప్రారంభం కాగా.. తాజాగా సౌత్ కోస్ట్ రైల్వే జోన్‌కు తొలి జనరల్ మేనేజర్‌ను రైల్వే బోర్డు నియమించింది. నూతన జీఎంగా పోస్టింగ్ పొందిన సందీప్ మాథుర్ శనివారం బాధ్యతలు చేపట్టారు.




ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల కోరిక విశాఖ కేంద్రంగా సౌత్ కోస్ట్ రైల్వే జోన్ ఏర్పాటు ప్రక్రియ ముందుకు కదులుతోంది. ఇప్పటికే జోన్ ప్రధాన కార్యాలయానికి పనులు ప్రారంభం కాగా.. తాజాగా సౌత్ కోస్ట్ రైల్వే జోన్‌కు తొలి జనరల్ మేనేజర్ సందీప్ మాథుర్‌ను రైల్వే బోర్డు నియమించింది. ఇండియన్ రైల్వే సర్వీస్ ఆఫ్ సిగ్నల్ ఇంజినీర్స్ 1988 బ్యాచ్‌కు చెందిన ఆయన గతంలో రైల్వే బోర్డులో ప్రిన్సిపల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా పని చేశారు. కాగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ జనరల్ మేనేజర్‌గా పోస్టింగ్ పొందిన సందీప్ మాథుర్ శనివారం దొండపర్తిలో ఉన్న డివిజనల్ రైల్వే మేనేజర్

..2వ పేజీలో

# పొగాకు భారంలో.. బోర్డు సగం భరించాలి

**(మొదటిపేజి తరువాయి)** వివరించారు. సుంకం తగ్గింపు నిర్ణయంపై పునరాలోచన చేయాలన్నారు. ఆక్వా ఎగుమతులపై అమెరికా సుంకాల ప్రభావం తీవ్రంగా ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. సముద్ర ఆహార ఉత్పత్తుల ఎగుమతులపై అమెరికా 27% సుంకం విధించడం వల్ల ఆంధ్రప్రదేశ్‌లో ఆక్వా రంగంపై ఆధారపడిన రైతులు సహా 8 లక్షల మందిపై ప్రభావం పడుతుందని వివరించారు. ఈ విషయంలో అమెరికాతో చర్చలు జరపాలన్నారు. మామిడి గుజ్జుపై 12% జీఎస్టీని 5% చేయాలని కోరారు. వివిధ సమస్యలపై కేంద్రమంత్రికి ఆయన వినతిపత్రం అందించారు.

**కేంద్ర సహకారానికి పీయూష్ హామీ: సీఎం చంద్రబాబు**

ఆంధ్రప్రదేశ్‌ను ఎగుమతులు, దిగుమతుల్లో అగ్రగామిగా మార్చడంలో కేంద్రం నుంచి సంపూర్ణ సహకారం ఉంటుందని పీయూష్ గోయల్ హామీ ఇచ్చారని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. 'పొగాకు రైతులకు కేంద్ర సహాయం, మామిడి గుజ్జుపై జీఎస్టీ తగ్గింపు, ఆక్వా ఎగుమతులు, క్రూడ్ పామాయిల్ దిగుమతులపై సమీక్ష గురించి ఆయన్ను కోరాను. పారిశ్రామికాభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, మూడు పారిశ్రామిక కారిడార్ల ఏర్పాటు ద్వారా యువతకు ఉద్యోగాల కల్పన, నైపుణ్య శిక్షణ గురించి చర్చించాం. సానుకూల వాతావరణంలో చర్చలు జరిగాయి. రాష్ట్రాభివృద్ధి కోసం మేం కలిసి పనిచేస్తాం' అని చంద్రబాబు ఎక్స్ వేదికగా ఆదివారం వెల్లడించారు.

# రూ.30 వేల కోట్ల... పెట్టుబడులే లక్ష్యం

**(మొదటిపేజి తరువాయి)** చేయడం వల్ల ఎగుమతులకు అవకాశం ఉంటుందన్నది అధికారుల ఆలోచన. విశాఖపట్నం దగ్గర మరో నోడ్‌ను అభివృద్ధి చేయాలన్నది ప్రభుత్వ యోచన. ఇందుకోసం కనీసం 2వేల ఎకరాలను సేకరించాలని భావిస్తున్నారు. జగ్గయ్య పేట దగ్గర మరో డిఫెన్స్ నోడ్‌ను అధికారులు ప్రతిపాదించారు. అక్కడ సుమారు 2వేల ఎకరాలను ఇప్పటికే గుర్తించినట్లు అధికారులు చెబుతున్నారు. నవరత్నాల్లో ఒకటిగా ఉన్న భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ శ్రీసత్యసాయి జిల్లా పాలసముద్రం దగ్గర డిఫెన్స్ సిస్టం ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్‌ను రూ.1,400 కోట్ల పెట్టుబడులతో ఏర్పాటు చేయనుంది. దీనికి అవసరమైన భూములను ప్రభుత్వం ఇప్పటికే ఆ సంస్థకు అప్పగించింది. రాడార్, వెపన్ ఇంటిగ్రేషన్, టెస్టింగ్ కేంద్రాన్ని ఆ సంస్థ ఇక్కడ ఏర్పాటు చేయనుంది. భారత్ ఫోర్జ్ అనుబంధ సంస్థ కళ్యాణి స్ట్రాటజిక్ సిస్టమ్స్ లిమిటెడ్ శ్రీసత్యసాయి జిల్లా మడకశిరలో డిఫెన్స్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ ఏర్పాటుకు ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. ఆ సంస్థ రెండు దశల్లో రూ.2,400 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. క్షిపణులు, వార్‌హెడ్స్ తయారీ యూనిట్ ఏర్పాటు కోసం వెయ్యి ఎకరాలను ప్రభుత్వం కేటాయించింది. మడకశిరలో రక్షణ రంగానికి సంబంధించి ఆర్టిలరీ మందుగుండు సామగ్రి షెల్, టీఎన్‌టీ ఫిల్లింగ్, మల్టీమోడ్ హ్యాండ్ గ్రనేడ్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ ఏర్పాటుకు మీడియా మ్యాట్రిక్స్ వరల్డ్‌వైడ్ లిమిటెడ్ సంస్థ రూ.1,197 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ఇప్పటికే ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది.

## ఉత్తరాంధ్రవాసులకు కేంద్రం గుడ్ న్యూస్..!!

**(మొదటిపేజి తరువాయి)** ఆఫీస్‌లో బాధ్యతలు స్వీకరించారు. అయితే జీఎంగా పదవి బాధ్యతలు చేపట్టిన సందీప్ మాథుర్ విశాఖ వచ్చి కీలక సమావేశం నిర్వహించడంతో జోన్ పనులు కూతపెట్టినట్లేనని విస్తృతంగా చర్చ మొదలైంది. విశాఖ కేంద్రంగా ఏర్పాటైన




సౌత్ కోస్తా రైల్వే తొలి జనరల్ మేనేజర్‌గా బాధ్యతలు చేపట్టిన సందీప్ మాథుర్ తొలిసారిగా విశాఖ వచ్చారు. కుటుంబ సమేతంగా సింహాచలం వరహాలక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్నారు. వీరికి ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి స్వాగతం పలికారు. స్వామివారి వారి దర్శనం అనంతరం వేదమంత్రాలతో వేద ఆశీర్వచనం నుంచి స్వామి వారి శేష వస్త్రంతో జీఎం మాథుర్‌ను సత్కరించారు. స్వామి వారి దర్శనం తర్వాత ఆయన అక్కడి నుంచి వాల్తేర్ డీఆర్ఎం కార్యాలయానికి వెళ్లారు. అక్కడ వాల్తేరు డివిజన్ రైల్వే డీఆర్ఎం లలిత్ బోహారా, సౌత్ పోస్ట్ రైల్వేజోన్ ఓ ఎస్ డీ చంద్రశేఖర్‌తో పాటు ఇతర ఉన్నతాధికారులతో కలిసి పలు అంశాలపై సమీక్ష నిర్వహించారు. కాగా నూతన జీఎం త్వరలోనే జోన్‌కు చెందిన మిగతా డివిజన్లను కూడా సందర్శించే అవకాశం ఉందిని తెలుస్తోంది. జీఎం విశాఖ రాకతో విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్ కార్యకలాపాలు ఊపందుకోనున్నాయి.

# నేడు రైతులతో సీఎం ముఖాముఖి..

### ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి తుమ్మల

**రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయరంగానికి పెద్దపీట వేస్తోందని.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ఏడాదిన్నరలోనే రైతు సంక్షేమానికి రూ.78,000 కోట్లు ఖర్చు చేసినట్లు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.**

**హైదరాబాద్:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయరంగానికి పెద్దపీట వేస్తోందని.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ఏడాదిన్నరలోనే రైతు సంక్షేమానికి రూ.78,000 కోట్లు ఖర్చు చేసినట్లు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఆదివారం ఆయన రాజేంద్రనగర్‌లోని వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. సోమవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొనే రైతులతో ముఖాముఖి కార్యక్రమం ఏర్పాట్లను పరిశీలించారు. వ్యవసాయశాఖ కార్యదర్శి రఘునందన్‌రావు, సంచాలకుడు గోపి, విశ్వవిద్యాలయ ఉప కులపతి అల్దాస్ జానయ్యలకు పలు సూచనలు చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. రైతునేస్తం కార్యక్రమంలో సీఎం స్వయంగా పాల్గొని రైతులతో ముఖాముఖి నిర్వహిస్తారని, కీలక నిర్ణయాలు వెల్లడిస్తారని చెప్పారు. గత ఏడాది మార్చి నుంచి నిర్వహిస్తున్న రైతునేస్తం కార్యక్రమాల్లో ఇంతవరకు 6.35 లక్షల మంది పాల్గొన్నారన్నారు. ప్రస్తుతం 566 రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ సౌకర్యం ఉండగా.. సోమవారం మరో 1,034 వేదికల్లో ఈ సౌకర్యాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయ విశ్వవిద్యాలయ ఆడిటోరియంలో సాయంత్రం 4 గంటలకు జరిగే సీఎం ముఖాముఖికి 1,500 మంది రైతులు హాజరవుతారని, ఈ కార్యక్రమాన్ని 1,600 రైతు వేదికల్లో ప్రసారం చేయనున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు జిల్లాల్లో కలెక్టర్ల ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.

# సర్కారు బడుల్లో అత్యాధునిక బోధన

**(మొదటిపేజి తరువాయి)** ఎడ్యుకేట్ గర్ల్స్ వంటి పేరొందిన సంస్థలు ఎంఓయూలు కుదుర్చుకున్న ఎన్‌జీవోల జాబితాలో ఉన్నాయి. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో పేరొందిన ఈ సంస్థల భాగస్వామ్యంతో.. విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావచ్చని ప్రభుత్వం భావిస్తోంది. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో బోధన నాణ్యత ప్రమాణాలను మెరుగుపరచాలన్న ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా సర్కారు ఈ నిర్ణయం



తీసుకుంది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు, విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా, ప్రత్యేక కార్యదర్శి హరిత, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి, పాఠశాల విద్య సంచాలకుడు నర్సింహారెడ్డి, త్వరలో పాఠశాల విద్య సంచాలకుడిగా బాధ్యతలు స్వీకరించనున్న నవీన్ నికోలస్, ఏక్‌స్టెప్ ఫౌండేషన్ సీవోవో జగదీశ్‌బాబు, ప్రజ్వల ఫౌండేషన్ చీఫ్ డా.సునీతా కృష్ణన్, ఫిజిక్స్ వాలా కో-ఫౌండర్ ప్రతీక్ మహేశ్వరి, ఖాన్ అకాడమీ ఇండియా ఎండీ స్వాతి వాసుదేవన్, పైజామ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు షోయబ్ దార్, ఎడ్యుకేట్ గర్ల్స్ సీఈఓ గాయత్రి నాయిర్ లోబో తదితరులు పాల్గొన్నారు. నందన్ నీలేకని నేతృత్వంలోని ఏక్‌స్టెప్ ఫౌండేషన్.. కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత ప్లాట్‌ఫాంతో 540 పాఠశాలల్లో ఇప్పటికే పనిచేస్తోంది. ఇకపై 33 జిల్లాల పరిధిలో ఐదు వేలకు పైగా ప్రాథమిక పాఠశాలలకు తన సేవలు విస్తరించనుంది. మూడో తరగతి నుంచి 5వ తరగతి వరకు తెలుగు, ఇంగ్లిష్ భాషలతో పాటు గణితంలో ప్రాథమికాంశాలను ఈ సంస్థ బోధిస్తుంది. ఫిజిక్స్ వాలా.. ఇంటర్ విద్యార్థులను నీట్, జేఈఈ, క్యాట్ పరీక్షలకు సన్నద్ధులను చేస్తుంది. పాఠశాల స్థాయి నుంచే పోటీ పరీక్షల దృక్కోణంలో విద్యార్థులకు శిక్షణ అందిస్తుంది. ఖాన్ అకాడమీ.. రాష్ట్రంలో 6వ తరగతి నుంచి పదో తరగతి వరకు విద్యార్థులకు పాఠ్యాంశాలకు అనుగుణంగా వీడియో ఆధారిత స్టెమ్ (సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, మ్యాథ్స్) శిక్షణను అందజేస్తుంది. ప్రజ్వల ఫౌండేషన్.. 6-12వ తరగతి వరకూ విద్యార్థులకు బాలసురక్ష, రక్షణ కార్యక్రమాలు ప్రారంభిస్తుంది. పైజామ్ ఫౌండేషన్.. 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులకు కోడింగ్, కంప్యుటేషనల్ థింకింగ్‌పై శిక్షణ ఇస్తుంది. ఎడ్యుకేట్ గర్ల్స్ సంస్థ.. రాష్ట్రంలో పాఠశాలలకు దూరంగా ఉన్న 16 వేల మందికి పైగా పిల్లలను తిరిగి బడిలో చేర్పించటంతో పాటు.. బాలికల అక్షరాస్యత, విద్యావకాశాలను మెరుగుపరుస్తుంది.

# సర్కార్ బడుల్లో చదివే పేదింటి పిల్లలకు స్కాలర్‌షిప్ ఛాన్స్..

## వెంటనే దరఖాస్తు చేసుకోండి!

**ప్రభుత్వ, ప్రభుత్వ అనుబంధ పాఠశాలల్లో, స్థానిక సంస్థల పాఠశాలల్లో 2025-26 విద్యా సంవత్సరం 8వ తరగతి చదువుతూ ఉన్న విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం యేటా మీన్స్-కమ్-మెరిట్ స్కాలర్‌షిప్ అందిస్తున్న సంగతి తెలిసిందే. 2025-26 విద్యా సంవత్సరానికి కూడా విద్యార్థుల నుంచి దరఖాస్తులు కోరుతూ నోటిఫికేషన్..**




కేంద్ర ప్రభుత్వం యేటా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన ప్రతిభావంతులైన విద్యార్థులకు నేషనల్ మీన్స్-కమ్-మెరిట్ స్కాలర్‌షిప్ అందిస్తున్న సంగతి తెలిసిందే. 2025-26 విద్యా సంవత్సరానికి కూడా ఈ పథకాన్ని అమలు చేసేందుకు నోటిఫికేషన్ విడుదల చేసింది. 8వ తరగతి తర్వాత విద్యార్థుల డ్రాప్‌ఔట్ కాకుండా నివారించి, వారిని చదువుకునేందుకు ప్రోత్సహించడం, ప్రాథమిక విద్యను కొనసాగించడమే లక్ష్యంగా కేంద్ర సర్కార్ ఈ పథకాన్ని అమలు చేస్తుంది. అర్హులైన విద్యార్థులు ఆన్‌లైన్ విధానంలో ఆగస్టు 31, 2025వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవచ్చు. నేషనల్ మీన్స్-కమ్-మెరిట్ స్కాలర్‌షిప్ స్కీమ్ (NMMSS)కు సంబంధించిన ఇతర వివరాలు ఈ కింద చెక్ చేసుకోవచ్చు. ప్రభుత్వ, ప్రభుత్వ అనుబంధ పాఠశాలల్లో, స్థానిక సంస్థల పాఠశాలల్లో 2025-26 విద్యా సంవత్సరం 8వ తరగతి చదువుతూ ఉన్న విద్యార్థులు ఈ స్కాలర్‌షిప్‌కు దరఖాస్తు చేసుకోవచ్చు. అలాగే విద్యార్థుల తల్లిదండ్రుల వార్షికాదాయం రూ.3.50 లక్షలకు మించకుండా ఉండాలి. 7వ తరగతిలో కనీసం 55 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించి ఉండాలి. ఎస్సీ/ ఎస్టీ విద్యార్థులు 50 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధిస్తే సరిపోతుంది. ఈ పథకానికి ఎంపికైన లక్ష మంది విద్యార్థులకు నెలకు రూ.1000 చొప్పున ఏడాదికి మొత్తం రూ.12000 స్కాలర్‌షిప్‌గా అందిస్తారు. తొమ్మిదో తరగతి నుంచి ఇంటర్మీడియట్ పూర్తిచేసే వరకు ఉపకారవేతనం లభిస్తుంది. అయితే కేంద్రీయ విద్యాలయాలు, నవోదయలు, రెసిడెన్షియల్ స్కూల్స్‌లో చదువుతున్న విద్యార్థులకు ఈ స్కాలర్‌షిప్ వర్తించదు. విద్యార్థుల వయసు 13 నుంచి 15 సంవత్సరాల వయస్సులో కలిగిన 8వ తరగతి విద్యార్థులు అందరూ ఈ స్కాలర్‌షిప్‌కు దరఖాస్తు చేసుకోవచ్చు. విద్యార్థుల ఎంపికకు రాష్ట్రస్థాయిలో రెండు పేపర్ల రాత పరీక్షలు నిర్వహిస్తారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు నేషనల్ స్కాలర్‌షిప్ పోర్టల్ (NSP) ద్వారా నేరుగా ఆన్‌లైన్‌లో ఆగస్టు 8, 2025వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. రాత పరీక్షల్లో ప్రతిభకనబరచిన విద్యార్థుల బ్యాంకు ఖాతాలో ఏడాదికి రూ.12 వేలు చొప్పున డైరెక్ట్ గా స్కాలర్‌షిప్ జమ చేస్తారు. ఈ స్కాలర్‌షిప్ అత్యధికంగా 4 సంవత్సరాల పాటు అంటే తొమ్మిదో తరగతి నుంచి పన్నెండో తరగతి వరకు ప్రభుత్వం అందిస్తుంది.


## తెలంగాణలో ఆసక్తికర పోరుకు

# రంగం సిద్ధం..

### నెలాఖరులోగా ఎన్నికల షెడ్యూల్ విడుదలకు ఛాన్స్

**మంత్రివర్గ విస్తరణ తరువాత సీఎం రేవంత్ రెడ్డి పాలనా పరంగా కీలక నిర్ణయాలకు సిద్ధమయ్యారు. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్‌లో వరుసగా చోటు చేసుకుంటున్న పరిణామాలు.. కేసీఆర్, కేటీఆర్ విచారణ ఎదుర్కొంటున్న వేళ.. రాజకీయంగా తన పట్టు నిరూపించుకోవాలని భావిస్తున్నారు.**

మంత్రివర్గ విస్తరణ తరువాత సీఎం రేవంత్ రెడ్డి పాలనా పరంగా కీలక నిర్ణయాలకు సిద్ధమయ్యారు. ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్‌లో వరుసగా చోటు చేసుకుంటున్న




పరిణామాలు.. కేసీఆర్, కేటీఆర్ విచారణ ఎదుర్కొంటున్న వేళ.. రాజకీయంగా తన పట్టు నిరూపించుకోవాలని భావిస్తున్నారు. అందులో భాగంగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ దిశగా రేవంత్ ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. రేపు తెలంగాణ మంత్రులతో సీఎం సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల తేదీలపై తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఈ నెలాఖరులోగా స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసే అవకాశం ఉందని ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు రావడానికి 15 రోజులు మాత్రమే గడువు ఉందన్నారు. మీ గ్రామాల్లో లోటుపాట్లు ఉంటే.. సరిదిద్దుకుని ఎన్నికలకు సిద్ధం కావాలని చెప్పారు. వారంలోగా అర్హులైన రైతులందరికీ రైతు భరోసా, బోనస్ ఇస్తామన్నారు పొంగులేటి. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ఇదే సరైన సమయంగా సీఎం రేవంత్ భావిస్తున్నారు. ఇటీవల ముగ్గురు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసారు. కుల గణన తరువాత క్షేత్ర స్థాయిలో కాంగ్రెస్‌కు ఆశాజనకంగా పరిస్థితి ఉందని అంచనా వేస్తున్నారు. మంత్రివర్గ విస్తరణలో వ్యూహాత్మకంగానే సామాజిక సమీకరణాలు అమలు చేసారు. ఇప్పుడు బీఆర్ఎస్‌లో చోటు చేసుకుంటున్న పరిణామాలు.. అటు కేసీఆర్.. ఇటు కేటీఆర్ వరుసగా విచారణలు ఎదుర్కొంటున్న వేళ ఎన్నికల నిర్వహణ విషయంలో పైచేయి సాధించవచ్చనే అంచనాలతో కాంగ్రెస్ ఉన్నట్లు తెలుస్తోంది. జెడ్పీటీసీ.. ఎంపీటీసీ ఎన్నికల నిర్వహణ తరువాత గ్రామ పంచాయతీ.. మున్సిపల్ ఎన్నికలు నిర్వహించే ఛాన్స్ కనిపిస్తోంది. అదే సమయంలో రిజర్వేషన్ల ఆధారంగా అభ్యర్థుల ఎంపిక ఉండనుంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలలో ఇటీవల నాలుగు పథకాలను అమలు చేయటం ప్రారంభించటం, సన్నబియ్యం పంపిణీతో ప్రస్తుతం గ్రామీణ వాతావరణం రాజకీయంగా తమకు అనుకూలంగా ఉందనే అంచనాల్లో కాంగ్రెస్ నేతలు ఉన్నారు. దీంతో, ఎన్నికలకు సిద్ధం అవుతున్నారు. అదే సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పైన గ్రామీణ ప్రజల్లో వ్యతిరేకత ఉందని.. వచ్చే అన్ని ఎన్నికల్లోనూ సత్తా చాటాలని బీఆర్ఎస్ ప్రయత్నిస్తోంది. దీంతో, ఇప్పుడు ఎన్నికల సమరం తెలంగాణలో మరోసారి రాజకీయంగా ఉత్కంఠ పెంచుతోంది.

# స్వల్పంగా దిగి వచ్చిన పసిడి, వెండి ధరలు..

**భారతీయులకు బంగారానికి అవినావభావ సంబంధం ఉంది. బంగారం నగలు అలంకారానికి మాత్రమే కాదు.. ఆర్థిక భరోసాగా కూడా భావిస్తారు. అందుకనే ప్రతి ఒక్కరూ ఏ చిన్న సందర్భం వచ్చినా శక్తి కొలదీ బంగారం, వెండి వంటి లోహాలను కొనుగోలు చేయడనికి ఆసక్తిని చూపిస్తారు. గత కొంత కాలంగా పసిడి, వెండి లోహాలను మంచి పెట్టుబడిగా భావిస్తున్నారు. దీంతో ఈ లోహాలకు భారీ డిమాండ్ నెలకొంది. అయితే గత కొన్ని రోజులుగా అంతర్జాతీయ మార్కెట్ పరిస్తితులను బట్టి దేశీయంగా బంగారం ధరలు చుక్కలను తాకుతూ దుసుకుపోతున్నాయి.**

భారతీయుల జీవితంలో బంగారం, వెండి లోహాలు కాదు.. అవి కష్ట సమయంలో ఆదుకునే ఆర్థిక భద్రత.. దీంతో పండగలు, పర్వదినాలు, శుభ సందర్భాల్లో ఏ సమయం, ఏ సందర్భంలోనైనా పసిడిని కొనుగోలు చేస్తారు. అందుకనే అంతర్జాతీయంగా ధరలు పెరిగినా.. దేశీయంగా పసిడి ధర ఆల్ టైం హైకి చేరుకున్నా.. బంగారానికి ఉన్న డిమాండ్ ఎప్పుడూ తగ్గదు. అయితే ఇప్పుడు బంగారం కొనాలనుకునే వారికి నిజంగా ఇది షాకింగ్ విషయమే.. ఎందుకంటే బంగారం ధరలు చుక్కలను తాకుతూ పెరిగాయి.



ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న రాజకీయ అనిశ్చితి, ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధం వంటి పరిస్థితుల ప్రభావంతో బంగారం ధరలు ఆకాశానికి చేరుకున్నాయి. దీని వల్ల సహజంగానే బంగారం ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. గత వారం దేశీయంగా బంగారం ధరలు భారీగా పెరుగుతూ.. లక్షకు పైగా చేరుకున్నాయి. ఇప్పటికే గరిష్ట స్థాయికి పసిడి, వెండి ధరలు చేరుకున్నాయి. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ సహా దేశ వ్యాప్తంగా ఉన్న ప్రధాన నగరాల్లో సోమవారం (జూన్ 14వ తేదీ) ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం.. గత నాలుగు రోజుల్లో ఏకంగా రూ. 3750 పెరిగిన బంగారం ధర నేడు స్వల్పంగా తగ్గింది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ నగరంలో ప్రస్తుతం 22 క్యారెట్ల పుత్తడి ధర స్వల్పంగా తగ్గి తులం (10 గ్రాములు) రూ.93,190 వద్ద ఉంది. 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారం ధర తులం రూ.1,01,670 వద్ద ట్రేడవుతోంది. ఇవే ధరలు తెలుగు రాష్ట్రాలలోని ప్రధాన నగరాలైన విజయవాడ, విశాఖ పట్నం, పొద్దుటూరు, రాజమండ్రి, వరంగల్ లో కూడా కొనసాగుతున్నాయి. దేశ వ్యాప్తంగా ప్రధాన నగరాల్లో నేటి పసిడి ధరలు.. దేశంలో బంగారం ధరలు ప్రపంచ బంగారం ధరలపై ఆధారపడి ఉంటాయి, ద్రవ్యోల్బణం, కేంద్ర బ్యాంకు బంగారు నిల్వ, వడ్డీ రేట్లలో హెచ్చుతగ్గులు, ఆభరణాల మార్కెట్లు వంటి అనేక అంతర్జాతీయ అంశాలపై ప్రభావితం అవుతాయి. దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,01,820కు చేరుకుంది. 10 గ్రాముల బంగారం ధర 22 క్యారెట్ల ధర రూ. 93,340 గా ఉంది. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో 10 గ్రాముల బంగారం ధర 22 క్యారెట్ల ధర రూ. 93,190లు ఉండగా.. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,01,670లకు చేరుకుంది. ఇవే ధరలు దేశంలో ప్రధాన నగరాలైన చెన్నై, ముంబై, కోల్‌కతా, బెంగళూరు, కేరళలలో కూడా కొనసాగుతున్నాయి.

**వెండి ధరలు ఎలా ఉన్నాయంటే..** భారతదేశంలో వెండి ధర అంతర్జాతీయ ధరలపై ఆధారపడి ఉంటుంది. డాలర్‌తో పోలిస్తే రూపాయి కరెన్సీ కదలికపై కూడా వెండి ఆధారపడి ఉంటుంది. డాలర్‌తో పోలిస్తే రూపాయి పడిపోతే, అంతర్జాతీయ ధరలు స్థిరంగా ఉంటే వెండి మరింత ఖరీదైనదిగా మారుతుంది. అయితే బంగారం బాటలోనే వెండి నడుస్తూ నేడు స్వల్పంగా తగ్గింది. ఈ రోజు కిలో వెండి ధర వంద రూపాయల మేర తగ్గి రూ. 1,09,900లగా కొనసాగుతోంది. దేశ ప్రధాన నగరాలతో పాటు, తెలుగు రాష్ట్రాల్లో ప్రధాన నగరాల్లో కూడా ఇవే ధరలు కొనసాగుతున్నాయి.

### జర్నలిస్ట్ లోవరాజు ను పరామర్శించిన

# ఎమ్మెల్యే బండారు

**రావులపాలెం జూన్ 15 సూర్య న్యూస్:** కొత్తపేట నియోజకవర్గం ప్రైమ్ లైన్ న్యూస్ రిపోర్టర్ గా పనిచేస్తున్న లావరాజు ను ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పరామర్శించారు.



రావులపాలెం గ్రామానికి చెందిన జర్నలిస్ట్ ఆకుల లోవరాజు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాదంలో కాలు మూడు చోట్ల విరిగిపోవడం జరిగిందని వైద్యులు తెలిపారు. ఇప్పటికే మూడు ఆపరేషన్లు నిర్వహించబడగా,ఇంకా ఒక శస్త్రచికిత్స అవసరమని వైద్యులు సూచించారు. అయితే శనివారం కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యనందరావు లోవరాజు గృహానికి వెళ్లి పరామర్శించారు. వారి యొక్క ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పి అనంతరం ఆర్థిక సహాయం అందజేశారు.

### అసాంఘిక కార్యకలాపాలకు...

# ప్రజలు దూరంగా ఉండాలి

**చట్ట పరిధిలో ప్రజలందరూ జీవించాలి.. రూరల్ ఎస్సై శ్రీనివాసులు**

**దర్మవరం జూన్ 15 సూర్య న్యూస్:** అసాంఘిక కార్యకలాపాలకు ప్రజలు దూరంగా ఉండాలని చట్ట పరిధిలోని గ్రామ ప్రజలందరూ తప్పక జీవించాలని రూరల్ ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని బృందావనం కాలనీలో




గ్రామ సభను వారు ఏర్పాటు చేశారు. అనంతరం రూరల్ ఎస్సై మాట్లాడుతూ గ్రామాలలో ఏవైనా సమస్యలు ఉంటే పోలీస్ స్టేషన్లో సమాచారం అందించాలని, విచారణ జరిపి న్యాయం జరిగేలా కృషి చేస్తామని తెలిపారు. అంతేకాకుండా ఫ్యాక్షన్కు దూరంగా ఉండాలని, పేకాటకు దూరంగా ఉండాలని మధ్యానికి బానిస కాకూడదని తెలిపారు. తదుపరి సైబర్ క్రైమ్ పైన కూడా అవగాహన కల్పించడం జరిగిందని వారు తెలిపారు. గ్రామాల్లో కొత్త వ్యక్తులు సత్కరిస్తే స్టేషన్కు సమాచారం అందించాలని, మైనారిటీ బాలలకు టూవీలర్లు ఇవ్వరాదని తెలిపారు. అంతేకాకుండా వాహనాలను నడిపేటప్పుడు తనిఖీ సమయంలో పోలీసులకు సహకరించాలని తెలిపారు. వాహనాలను నడిపేటప్పుడు వాటికి సంబంధించిన లైసెన్సు, తదితర రికార్డులు తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. టూవీలర్ నడిపేవారు హెల్మెట్ ధరించాలని, ఫోర్ వీలర్ నడిపేవారు సీటు బెల్టు వేసుకోవాలని తెలిపారు. ప్రమాదాలు జరిగినప్పుడు తనకు ఎటువంటి ప్రమాదం జరగకుండా కాపాడే అవకాశం ఉంటుందని వారు తెలిపారు. మైనారిటీ బాలికలకు వివాహాలు జరపరాదని, అలా జరిపితే తల్లిదండ్రులతో పాటు అందరూ కూడా శిక్ష అర్హులు అవుతారని తెలిపారు. బాలికలను బాలుడు తో పాటు చక్కగా చదివించాలని తేడాలు ఉండరాదు అని తెలిపారు. ప్రభుత్వం కూడా బాల బాలికలకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని, ఆ పథకాల ద్వారా తమ పిల్లలను ఉన్నత విద్య వరకు చదివించాల్సిన బాధ్యత తల్లిదండ్రులదేనని వారు స్పష్టం చేశారు.

### రాష్ట్రంలో తల్లికివందనంతో...

# పండగ వాతావరణం

**సీఎం చంద్రబాబు నాయుడుకు అభినందనలు తెలిపిన ఐటీడీపీ యువ నాయకులు - మనుమంతు**

**హొలగుంద జూన్ 15 సూర్య న్యూస్:** రాష్ట్రంలో తల్లికి వందనం పథకం విడుదలతో పండుగ వాతావరణం నెలపొందని ఐటిడీపీ నాయకులు హనుమంతు టిడిపి యువ



నాయకుడు మంజునాథ్ గౌడ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని స్థానిక టీడీపీ కార్యకర్తలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సూపర్ సిక్స్ లో భాగంగా మరో ముఖ్యమైన హామీకి సిఎం చంద్రబాబు గ్రీన్ సిగ్నల్ తెలిపారని, కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది అవుతున్న సందర్భంగా తల్లులకు కానుక గా తల్లికి వందనం ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి ఒక్కొక్కరికి 13 వెలు చొప్పున తల్లుల ఖాతాలో నగదు జమ చేసిన ఘనత సీఎం చంద్రబాబుదన్నారు. అలాగే జగన్మోహన్ రెడ్డి తన హయాంలో కేవలం 40 లక్షల మంది విద్యార్థులకే అమ్మఒడి ఇచ్చారని కానీ మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాత్రం 67,27,164 మంది విద్యార్థులకు తల్లికి వందనం పేరిట ప్రతి ఒక్క విద్యార్థికి 13వెలు ఇస్తున్నారన్నారు. తల్లికి వందనం పథకం కింద తల్లుల ఖాతాల్లో రూ. 8745 కోట్లు జమ చేసిన రాష్ట్ర ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది ఏపీ రాష్ట్రమన్నారు.సూపర్ సిక్స్ హామీల్లో ఇప్పటికే పింఛన్ల పెంపు,అన్నా క్యాంటీన్, మెగా డీఎస్సీ, దీపం-2 పథకాలు , త్వరలోనే అన్నదాత సుఖీభవ అమలు చేస్తున్నందుకు రాష్ట్ర ప్రభుత్వానికి , సీఎం చంద్రబాబుకు డిప్యూటీ సీఎం పవన్ కు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ వారు అభినందనలు తెలిపారు.

### మృతుని కుటుంబానికి...

# 10వేలు సాయం చేసిన గురజాల గోపి

**పినపాక జూన్15 సూర్య న్యూస్** మారుమూల అటవీ ప్రాంతం రేగుల గంది గ్రామానికి చెందిన జగన్ పొలం పనులు ముగించుకుని తిరిగి ఇంటికి వస్తుండగా శనివారం



పిడుగుల శబ్దం, బోరున వర్షం, కురుస్తుండడంతో అందులో జగన్ పై పిడుగు పడడం తో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. నిరుపేద కుటుంబం, రెక్కాడికాని డొక్కాడని కుటుంబం గురించి సమాచారం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గురజాల గోపి మానవత్వం పరిమళించి దహన సంస్కారాల నిమిత్తం పదివేల రూపాయలు రేణుకా అక్షరా మహిళా మండలి సభ్యుల ద్వార మృతుని కుటుంబానికి అందించి మానవత్వాన్ని చాటుకున్నారు గిరిజాల గోపి.కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# మేరీమాతను దర్శించుకున్న ఎస్సీ కమిషన్ చైర్మన్ కేఎస్ జవహర్

**తాళ్లపూడి జూన్ 15 సూర్య న్యూస్ :** ఎస్సీ కమిషన్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొట్ట మొదటిసారిగా తాళ్లపూడి మండలం వేగేశ్వరపురం గ్రామంలో గోదావరి నది ఒడ్డున ఉన్న నిత్య సహాయ గోదావరి మేరీ మాత పుణ్యక్షేత్రాన్ని కె. ఎస్. జవహర్ దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా జవహర్ మాట్లాడుతూ ఫాదర్ జాన్ మరియు సంఘ విశ్వాసులకు ప్రార్థనలు చేసే వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. పాఠశాలలు పున ప్రారంభం అయ్యే నేపథ్యంలో పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ పిల్లలు తల్లిదండ్రులు చూపిన బాటలో చక్కగా చదువుకుని భవిష్యత్తులో మంచి స్థితిలో ఉండాలని ఆకాంక్షించారు. ఇటీవల గత ప్రభుత్వంలో హత్యలకు గురైన కుటుంబాలను కలవడం జరిగిందని బాధితులకు తగిన న్యాయం న్యాయం జరగలేదని బాధిత కుటుంబాలకు తగిన న్యాయం జరిగేలా చేస్తానని హామీ ఇచ్చారు. కమిషన్ తరపు నుండి తప్పకుండా వారికి న్యాయం జరిగేలా కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్రంలో దళితులపై జరిగే దాడులపై త్వరలో ప్రతి జిల్లాలో రివ్యూ నిర్వహించడం జరుగుతుందని, ప్రజలకు





ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. ప్రతి వారం ఎస్సీ కమిషన్ కార్యాలయం విజయవాడలో గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఎవరికైనా ఏ సమస్య ఉన్న నేరుగా కలవచ్చునని లేకపోతే పోస్ట్ ద్వారా తెలియపరచవచ్చునని పేర్కొన్నారు. అనంతరం తాళ్లపూడి బిజెపి నాయకులు కలిశెట్టి సన్యాసి నాయుడు ఎస్సీ కమిషన్ చైర్మన్ కు పుష్ప గుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అత్కూరి. రాంబాబు, కొత్తపల్లి ఆశిష్ లాల్, నామా సురేంద్ర కుమార్, అడ్వకేట్ కొప్పాక నరసయ్య, పసలపూడి బోస్, మల్లిపూడి రాంబాబు, వెంపా నాగేశ్వరరావు, కొప్పాక పోసియ్య, మెరిపో వెంకట్రావు,ఇమ్ము, వినోద్, సతీష్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

### మానవత ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరానికి

# విశేష స్పందన

**వేంపల్లి జూన్ 15 సూర్య న్యూస్ :** మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని శ్రీ చైతన్య హైస్కూల్ నందు ఉచిత మెగా కంటి వైద్య శిబిరం



నిర్వహించినట్లు వేంపల్లి మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ చక్రపాణి రెడ్డి ,కో చైర్మన్ కావలి కృష్ణ తేజ,మండల శాఖ అధ్యక్షులు శ్రావణ్ కుమార్, వేంపల్లి మండల శాఖ ఉపాధ్యక్షులు ఫిజియోథెరపీ డాక్టర్ యోగేశ్వర బాబు లు తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ ఉచిత కంటి వైద్య శిబిరంలో దాదాపు 500 మందికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు.కంటిపొర ,కంటి శుక్లము ఉన్న 45 మందికి తిరుపతి లోని అరవింద్ కంటి ఆసుపత్రి లో సోమవారం ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహించనున్నట్లు తెలిపారు.వీరికి ఉచితంగా బస్సు సౌకర్యం తో పాటు ఉచిత భోజన వసతి కల్పిస్తామని తెలిపారు.అనంతరం ఆపరేషన్ చేసిన తర్వాత వారిని ఉచితంగా బస్సు సౌకర్యం ద్వారా వేంపల్లె కు తీసుకువస్తామని వారు తెలిపారు. వేంపల్లె మండలంలోని ప్రజలే కాకుండా చుట్టు పక్కల ఉన్న మండలాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారని వారు తెలిపారు. వేంపల్లిలో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరానికి పెద్ద ఎత్తున ప్రజలు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ రాయలసీమ ప్రింట్ %& ఎలక్ట్రానిక్ మీడియా కన్వీనర్ ఓబులరెడ్డి రాజశేఖర్ రెడ్డి ,మానవతా రీజనల్ చైర్మన్ చల్లా బాలాజీ , మానవతా మండల కోశాధికారి శ్రీకళ , ఈసీ ఎడ్యుకేషన్ చైతన్య కుమార్ , మానవతా డైరెక్టర్ గంగయ్య , అరవింద్ కంటి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

### విద్యార్థులకు నోట్ బుక్స్ పరీక్ష ప్యాడ్స్ వాటర్ బాటిల్స్ జామెంట్రీ బాక్సులు

# పంపిణీ చేసిన ఈఎంసీ ఫౌండేషన్

**ఉదయగిరి జూన్ 15 సూర్య న్యూస్:** దుత్తలూరు మండల పరిధిలోని ఎర్రమ్మ మెమోరియల్ క్రిస్టియన్ ఫౌండేషన్ వారు బుచ్చిరెడ్డిపాలెం మండలంలోని






రామచంద్రాపురం, న్యూ రామచంద్రాపురం, మరియు వివేకాలూరు మండలం వెలగాలమ్మ గుంట గ్రామంలో గల ఎస్టీ కాలనీలో చిన్నారులకు నోట్ బుక్స్ , పరీక్ష ప్యాడ్స్, వాటర్ బాటిల్స్ మరియు జామెంట్రీ బాక్స్ లు పంపిణీ చేశారు . ఈ సందర్భంగా ఈఎంసీ ఫౌండేషన్ కార్యనిర్వాహకులు పి ఎడ్వర్డ్ మాట్లాడుతూ,పాస్టర్ జాషువా దానియేల్ , పాస్టర్ ఇస్సాకు అందించిన సమాచారం మేరకు వెంటనే స్పందించి విద్యార్థులు చదుకొనుటకు కావలసిన సంబంధిత వస్తువులు తమవంతు సహకారం అందించడం జరుగుతుందని, అన్నారు. అదేవిధంగా విద్యార్థులు క్రమశిక్షణ కలిగి చిన్నప్పటి నుంచే చక్కగా చదువుకున్నట్లయితే మంచి భవిష్యత్తు ఉంటుందని మరియు చదువు ద్వారా గొప్ప ప్రయోజకులు అవుతారని అన్నారు.

# భక్తులతో పోటెత్తిన బోయకొండ

**భక్తుల సౌకర్యాలు దగ్గరుండి పరివేక్షించిన ఈ.ఓ**

**చౌడేపల్లి జూన్ 15 సూర్య న్యూస్ :** ప్రముఖ పుణ్యక్షేత్రం,భక్తుల కోర్కెలు తీర్చే కల్పవల్లి బోయకొండ గంగమ్మ దేవస్థానం భక్తులతో కిటకిటలాడింది. ఇటు ఆంధ్రప్రదేశ్ అటు





కర్ణాటక,తమిళనాడు లనుండి భక్తులు అధికంగా వచ్చారు,భక్తులు ఉదయం నుండి క్యూలైన్లలో అమ్మవారి మొక్కులు తీర్చుకోవడానికి బారులు తీరారు.ప్రధాన అర్చకులు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు.భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కార్యనిర్వాహణాధికారి మరియు ఉపకమీషనర్ ఏకాంబరం ఏర్పాట్లను పరిశీలించారు.చలువ పందిళ్ళు ఏర్పాటు చేశారు.అనంతరం ఉచిత ప్రసాదాల వద్ద తోపులాటలు లేకుండా అందరు క్యూలైన్లో వెళ్లి ప్రసాదాలు తీసుకొనే విధముగా సిబ్బందిని ఆదేశించారు,అమ్మవారి బలిపీఠము వద్ద జంతుబలులను,అక్కడ గల సౌకర్యాలను,అలాగే తలల వేలం పాటవద్ద గల భక్తులతో చర్చించి,వేలం పాట సవ్యంగా జరుగుతున్నదా లేదా అనేవిషయాలపై,సిబ్బంది భక్తులతో మాట్లాడుతున్న తీరుపై భక్తులను అడిగి తెలుసుకున్నారు,కళ్యాణ కట్ట వద్ద భక్తులకు తలనీలాలు సమర్పించే భక్తులు టికెట్లు ద్వారానే తలనీలాలు సమర్పించాలని,ఎవరికీ అధనంగా పైకము చెల్లించవద్దని భక్తులకు తెలియజేశారు, కళ్యాణ కట్ట లో ఎవరైనాసిబ్బంది చేతివాటం ప్రదర్శించినట్లు కార్యాలయం దృష్టికి వస్తే ఖచ్చితమైన చర్యలు ఉంటాయని కళ్యాణ కట్ట సిబ్బందిని హెచ్చరించడం జరిగింది,అంతే కాకుండా అనునిత్యం సమాచార కేంద్రం నుండి ఆలయ ప్రాంగణం లో జేబుదొంగలున్నారని,తమ విలువైన వస్తువులు జాగ్రత్తగా చూసుకోవాలని భక్తులకు హెచ్చరికలు చేశారు,ఎవరికైనా ఏదైనా అసౌకర్యం కలిగినా,ఎవరైనా పిల్లలు తప్పిపోయినా పరిపాలనా కార్యాలయం ఎదురుగా గల సమాచార కేంద్రం లో సంప్రదించాలని సూచించడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఆయన వెంట సూపరింటెండెంట్ రామనాథం,సుధాకర్ రెడ్డి,మణి తదితరులు ఉన్నారు.

### ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ట్రైలర్స్ ఫెడరేషన్ చైర్మన్ కలిసిన

# వంబోలు పోసి బాబు

**తాళ్ళపూడి జూన్ 15 సూర్య న్యూస్ :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ట్రైలర్స్ ఫెడరేషన్ చైర్మన్ ఆకాశపు స్వామిని సాయి రామ్ కళ్యాణ మండపంలో మర్యాద పూర్వకంగా కలిసిన తూర్పు గోదావరి




జిల్లా టైలర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ కార్యదర్శి, వంబోలు పోసి బాబు, రాజమహేంద్రవరంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు.జిల్లాల వారీగా ఉన్న టైలర్ లను కలుసుకునే సందర్భంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు. తాళ్ళపూడి మండల ట్రైలర్స్ సొసైటీ కార్యదర్శి ఎలమర్తి సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

### డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి వైద్య,

# సామాజిక సేవకు గుర్తింపు:ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి

**పొద్దుటూరు జూన్ 25 సూర్య న్యూస్:** స్థానిక శ్రీరాముల పేటలోని ఉపాధ్యాయ సేవా కేంద్రంలో ఆదివారం ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం నూతన పాలకమండలి సభ్యులుగా నియమితులైన డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి అభినందన సభ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జమ్మలమడుగు శాసనసభ్యులు ఆదినారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.





ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కు వైద్య ఆరోగ్యశాఖ శాఖ మంత్రిగా సత్యకుమార్ ప్రొద్దుటూరుకు పాలకమండలి సభ్యులుగా వరుణ్ కుమార్ రెడ్డి అవసరం ఎంతైనా ఉంది. డాక్టర్ స్థాయి పెరిగినందుకు చాలా సంతోషం విలువైన సూచనలు సలహాలు ఇచ్చి వైద్య రంగాన్ని మరింత మెరుగుపడేలా కృషి చేయాలన్నారు.ఒంటేరు మాట్లాడుతూ కడప జిల్లాలో ఈ పాలకమండలి సభ్యుడు పదవి చేపట్టిన తొలి వైద్యులు డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి. కరోనా సమయంలో కరోనా సమయంలో తక్కువ ఖర్చుతో ప్రజలకు సేవ చేశారని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు అంకాల్ కొండయ్య, కోశాధికారి భోగా గంగాధర్,సి.పి.యస్ రాష్ట్ర క్రమశిక్షణ సంఘం అధ్యక్షులు జనార్ధన్ రెడ్డి, రాయలసీమ వ్యాయామ శిక్షణ కళాశాల ప్రిన్సిపాల్ శెట్టిపల్లె రవిశంకర్, అధ్యాపకులు డాక్టర్ పంజుగల మధుసూదన్, డాక్టర్ కూరపాటి శ్రీనివాసులరెడ్డి,ఆకేపాటి శివశంకర్ రెడ్డి, విశ్రాంత వ్యాయామ అధ్యాపకులు కోట ఓబుళ రెడ్డి, భజరంగదళ్ భాస్కర్ రెడ్డి, రెడ్డి సేవా సంఘం వైస్ ప్రెసిడెంట్ రామిరెడ్డి, ఉపాధ్యాయులు మాధవరెడ్డి ,సుబ్బారెడ్డి , జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కంభం వెంకటేష్, ఓబులేసు, రిజ్వాన్,ప్రైవేటు ఉపాధ్యాయులు కె.పిఓబుళ రెడ్డి,విశ్వం, ప్రొద్దుటూరు గౌడ సంఘం అధ్యక్షప్రధాన కార్యదర్శులు రామయ్య గౌడ్, రామకృష్ణ గౌడ్, గౌరవాధ్యక్షులు మాచర్ల గౌడ్, భాస్కర్ గౌడ్, టిడిపి యువ నాయకులు దుగ్గిరెడ్డి రఘునాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మనసున్న నాయకుడు చంద్రబాబు

**రాయదుర్గం సీ.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన కాలవ.**

**రాయదుర్గం జూన్ 15 సూర్య న్యూస్:** పేదలు, దిగువ మధ్య తరగతి వర్గాల వైద్య సేవలకు ఆర్థిక చేయూతనిస్తూ ఆదుకొంటున్న మనసున్న వ్యక్తి చంద్రబాబని ప్రభుత్వ



విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు కొనియాడారు. రాయదుర్గం పట్టణంలోని ఎమ్మెల్యే ఇంట్లో 46మందికి సీ.ఏం.ఆర్.ఎఫ్ కింద మంజూరైన రు.24లక్షల చెక్కులు ఆదివారం ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పేదలకు ఏ కష్టం వచ్చినా ఆదుకోవటానికి తానున్నాన్నంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు వెంటనే స్పందిస్తారన్నారు. అలాంటి వ్యక్తి ముఖ్యమంత్రిగా ఉండటం మన రాష్ట్ర ప్రజానీకం చేసుకొన్న గొప్ప అదృష్టమని వెల్లడించారు. అత్యవసర పరిస్థితుల్లో అనేకమంది అప్పులు చేసుకుని మరీ వైద్యం చేసుకొంటునారన్నారు. ఆర్థిక ఇబ్బందుల్లో సతమతమవుతున్న అలాంటి వారికి ప్రభుత్వం తరపున ఉడతాభక్తిగా ఆర్థిక చేయుతనందించటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. 2014-19మధ్యన వందలాది మందికి సీ.ఏం.ఆర్.ఎఫ్ కింద దాదాపు రూ.కోటి పంపిణీ చేశామన్నారు. తిరిగి ఈ ఏడాది కూడా అదే విధంగా వైద్య సేవల నిమిత్తం ఆర్థిక సాయం తమ చేతుల మీదుగా అందిస్తుండటం ఎంతో సంతృప్తినిస్తోందన్నారు. ఆపదలో ఉన్నవారిని ఆదుకొన్నప్పుడు జీవిత కాలం వారంతా గుర్తు పెట్టుకొంటారన్నారు. పేదల కోసం మానవతా దృక్పథంతో ఈ పథకాన్ని కొనసాగిస్తున్న చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు, మండల కన్వీనర్లు బలరామి రెడ్డి, లాలేప్ప, కురుబ హనుమంతు, రాష్ట్ర ఆర్యవైశ్య, పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్లు నాగల్లీ రాజు, పురుషోత్తం, మాజీ చేనేత కార్పొరేషన్ డైరెక్టర్ టి. హనుమంతు, క్లస్టర్ ఇంచార్జి మోహన్ రెడ్డి, కేశవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం

**పులివెందుల టౌన్ జూన్ 15 సూర్య న్యూస్:** పట్టణంలోని స్థానిక ఎస్.ఎస్.ఎస్ ఫంక్షన్ హాల్ లో మాదిగ ఉద్యోగుల సమాఖ్య ఆధ్వర్యంలో మాదిగ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళన



కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఎంఈఎఫ్ అధ్యక్షులు బిక్షాలు మాదిగ మాట్లాడుతూ యస్. సి. సబ్ కేటగేరిజేషన్ అవశ్యకత గురించి వివరిస్తూ ఇందుకు ఎంతోమంది చేసిన త్యాగఫలం భవిష్యత్తు తరాలకి ఉపయోగించుకునేలా గ్రామ గ్రామాల్లో యువత కు తెలియజేసి సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని కోరారు. తిరుపతి జిల్లా జడ్జ్ టి. రామచంద్రుడు మాట్లాడుతూ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కృషి చేసి అందించిన రిజర్వేషన్ ఫలాలు అందుకుని జీవితంలో ఉన్నత స్థానానికి ఎదిగేలా ప్రోత్సహించి జాతి కి అంకితభావంతో సమాజానికి మంచి చేయాలని కొనియాడారు. అనంతరం ముఖ్య అతిథులను, గెజిటెడ్ అధికారులను, విశిష్ట అతిథులను అందరిని దుష్యలువ మరియు పూలమాలతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పులివెందుల నియోజకవర్గ ఎంఈఎఫ్ అధ్యక్షుడు కె. రవీంద్ర గారు మాట్లాడుతూ సంఘం చేస్తున్న వివిధ రూపాల్లో జాతికి చేస్తున్న సేవలను కొనియాడారు మరియు సంఘం బలోపేతానికి కృషి చేస్తున్న ప్రతి ఉద్యోగికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు రామకృష్ణ, శ్రీనివాస పిళ్ళై, కత్తి శ్రీనివాసులు, అడవి రాముడు, హరిప్రసాద్ ప్రధాన కార్యదర్శి చిరంజీవి, ట్రెజరర్ రాంప్రసాద్, కడప జిల్లా ఎంఈఎఫ్ అధ్యక్షులు పిచికే బాబు, ప్రధాన కార్యదర్శి చల్లగాల్ల రమణ, జిల్లా గౌరవ అధ్యక్షుడు భాస్కర్ రావు, కార్యదర్శి రామ సుబ్బయ్య, పెనుగొండ అగ్రికల్చరల్ ఏ.డి కృష్ణమీనన్, రవి, రవీంద్ర, గంగులయ్య, రామ్మోహన్, తిరుపాల్, శ్రీరాములు, బ్రహ్మయ్య, లెక్చరర్ నవీన్ కుమార్, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ముమ్మెల ముని బాబు మరియు మాదిగ ఉద్యోగులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## లేపాక్షి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జూన్ 22న

# అనంత సాహితీ ఉత్సవాలు

**చిలమత్తూరు జూన్ 15 సూర్య న్యూస్ :** ప్రతిపదం చైతన్యం కోసం ప్రతిపాదం ప్రగతి కోసం అనే నినాదంతో,సాహిత్యాభివృద్ధితోపాటు, సామాజిక అభివృద్ధిని కాంక్షిస్తూ



చేస్తున్న నిరంతర సాహిత్య కార్యక్రమాలలో భాగంగా లేపాక్షి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పొట్లూరి హరికృష్ణ నేతృత్వంలో వడ్డి సుధాకర్ అధ్యక్షతన అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఈ నెల 22న అనంతపురం నగరంలోని సెంట్రల్ లైబ్రరీహాలు నందు అనంత సాహితీ ఉత్సవం పేరిట జాతీయ శతాధిక కవిసమ్మేళనం జరగబోతుందని, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక తదితర రాష్ట్రాల కవులు కళాకారులు పాల్గొననున్నారని లేపాక్షి ఫౌండేషన్ అధ్యక్షులు వడ్డి సుధాకర్ తెలియజేశారు. యువతకు పెద్దపీట వేస్తూ,మరుగునపడిన ప్రతిభను ప్రపంచానికి పరిచయం చేస్తున్నామని, ప్రతినెలా ఒక్కో జిల్లాలో కార్యక్రమాలు నిర్వహించి సాహితీ ప్రియులకు ఘనసత్కారం చేయనున్నామని వడ్డి సుధాకర్ తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ప్రధాన కార్యదర్శి చిన్నారి అనిల్ కుమార్ మాట్లాడుతూ కవిత్వం, సంప్రదాయక నృత్యాలు, పాటలు, నాటకం తదితర రంగాల ప్రతిభావంతులతో తెలుగు సంస్కృతి ఉట్టిపడేలా, అనంత వైభవాన్ని చాటేలా అనంత సాహితీ ఉత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలియజేశారు. కార్యనిర్వాహక కమిటీ సభ్యులుగా శ్రీనివాసులు, చంద్రశేఖర్, శశికళ, విజయ్ కుమార్, అంపయ్య, బాలాజీ లు వ్యవహరించనున్నారు. ఎటువంటి రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదని, పాల్గొన్న వారందరికీ ఆత్మీయ సత్కారం,సాహితీవిందు ఏర్పాటుచేశామని తెలియజేస్తూ, తదితర వివరాలకు 90521 02042, 9573360881 నెంబర్లను సంప్రదించాలని తెలియజేశారు.

# పేదల కళ్ళల్లో ఆనందం చూస్తుంటే మనసుకు సంతోషంగా ఉంది

**రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ**

**నెల్లూరు, జూన్ 15 సూర్య న్యూస్:** వి ఆర్ హై స్కూల్ పూర్వ వైభవంతో పేదల కళ్ళల్లో ఆనందం చూస్తుంటే మనసుకు చాలా సంతోషంగా ఉందని తన జీవితంలో ఒక గొప్ప రోజుగా నిలిచి ఉంటుందని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ అన్నారు.ఆదివారం మంత్రి నారాయణ దంపతులు లాంచనంగా అడ్మిషన్ల ప్రక్రియను ప్రారంభించారు. దీంతో నెల్లూరు వి ఆర్ హైస్కూల్ లో పండుగ వాతావరణం నెలకొంది. ఎన్నడూ లేని విధంగా తల్లిదండ్రుల కళ్ళల్లో అవధులు లేని ఆనందం కనిపించింది. దీంతో అడ్మిషన్లు పొందిన. అడ్మిషన్ల కోసం వచ్చిన తల్లిదండ్రులు, విద్యార్థులతో వి ఆర్ హైస్కూల్ కిటకిటలాడింది. తమ బిడ్డల కోసం అత్యాధునిక సౌకర్యాలతో మంత్రి నారాయణ అద్భుతంగా నిర్మించిన వి ఆర్ పాఠశాలను చూసి ఇది కలా... నిజమా అని తల్లిదండ్రులు అవాక్కయ్యారు. ఈ క్రమంలో మంత్రి నారాయణ, ఆయన సతీమణి రమాదేవి వి ఆర్ పాఠశాలలో విద్యార్థులు, తల్లిదండ్రులతో కలిసి మాట్లాడారు. మంత్రి నారాయణ కి జీవితాంతం రుణపడి ఉంటామని తమ బిడ్డల భవిష్యత్తు గురించి ఆలోచన చేస్తున్న నారాయణ పది కాలాల పాటు చల్లగా ఉండాలని భావోద్వేగంతో మంత్రి నారాయణ దంపతులకు వారు దీవెనలు అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పురపాలక పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ గొప్ప చరిత్ర ఉన్న స్కూల్ ని గత ప్రభుత్వ హయాంలో మూత పడేసిందని.. మా ప్రభుత్వంలో వీఆర్ హైస్కూల్లో నర్సరీ నుంచి 9వ తరగతి వరకు ఉంటుందని..వచ్చే సంవత్సరం ఇంటర్మీడియట్ వరకు





నిరుపేద బిడ్డలకు కార్పొరేట్ స్థాయి విద్య అందించబోతున్నట్లు తెలిపారు. ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం స్నాక్స్... రవాణా సౌకర్యాలతో పూర్తి ఉచితంగా విద్యార్థులకు డిజిటల్ విద్యాబోధన అందుతుందన్నారు. అన్ని రకాల క్రీడా పరికరాలతో క్రీడా మైదానం ఏర్పాటు చేసామని తెలిపారు. ఏదేమైనా మంత్రి నారాయణ గొప్ప మనసు.. పేదల పట్ల అపారమైన ప్రేమకు నెల్లూరు నగర ప్రజలు ఫిదా అవుతున్నారు. పేదల ఆనందం... చిన్నారుల కేరింతలతో వి ఆర్ పాఠశాల మళ్లీ కళకళలాడడం చాలా సంతృప్తిగా ఉందని, ఇది మర్చిపోలేని రోజులని ఇటు మంత్రి నారాయణ, అటు తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. వి ఆర్ పాఠశాలను తిరిగి ప్రారంభించి ఎన్నికల సమయంలో నెల్లూరు ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నానని మంత్రి తెలిపారు. వెయ్యి మందికి పైగా విద్యార్థులకు ఈ విద్యా సంవత్సరం నుంచి అడ్మిషన్లు కల్పిస్తున్నామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. ఈనెల 23న లాంఛనంగా వి ఆర్ పాఠశాల ప్రారంభోత్సవం జరుగుతుందని వెల్లడించారు. అదేవిధంగా నెల్లూరు నగరంలోని 54 మున్సిపల్ పాఠశాలలను దాతల సహకారంతో ఇదే తరహాగా తీర్చిదిద్దుతామని మంత్రి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, కమిషనర్ నందన్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, కార్పొరేషన్ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# సోమవారం జరగనున్న ప్రజావాణి రద్దు

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**పినపాక జూన్ 15 సూర్య న్యూస్:** సోమవారం రైతునేస్తం కార్యక్ర మంలో భాగంగా రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రైతులతో రాష్ట్రవ్యాప్తంగా ముఖా ముఖి కార్యక్రమం నిర్వహించ నున్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న రైతు వేదికలలో రైతులు పాల్గొననున్నారు. జిల్లా అధికారులందరూ ఇట్టి కార్యక్రమ ఏర్పాట్లలో నిమగ్నమై ఉన్నందున సోమవారం నిర్వహించనున్న ప్రజావాణి రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున ప్రజలు గమనించి దరఖాస్తులు సమర్పించడానికి ఐ డి ఓ సి కార్యాలయమునకు రావద్దని కలెక్టర్ సూచించారు.

# ఫ్రీజర్ బాక్స్ ల ఏర్పాటు

**రాయదుర్గం జూన్ 15 సూర్య న్యూస్:** పట్టణంలోని శాంతినగర్ లో గల హిందూ రుద్రభూమి ఆవరణలో ప్రజల సౌకర్యార్థం శవం ఉంచుటకు రెండు ఫ్రీజర్ బాక్సు



ఏర్పాటు చేసినట్లు హిందూ రుద్రభూమి అభివృద్ధి కమిటీ గౌరవాధ్యక్షులు టంకశాల హనుమంతు, అధ్యక్షులు చుంచుల నాగప్ప తెలిపారు. అలాగే శవాన్ని మోసుకెళ్లేందుకు రెండు స్టాండ్లు కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శవాన్ని తీసుకు వెళ్ళేందుకు త్వరలో కొత్త “వైకుంఠ రథం” వాహనాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రాయదుర్గం పట్టణ ప్రజలు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ కోశాధికారి సూరే సుందర్ రావు, సభ్యులు పూజారి శ్రీనివాసులు, కాంబ్లీ పురందర, గుడేకోట శివకుమార్, బజారు బాబు, మాంత శ్రీనివాసులు, పొరాలు శ్రీనివాసులు, డీలక్స్ రాజు, మున్సిపల్ వార్డు సభ్యులు పొరాలు గోవిందరాజులు, ఆటో డ్రైవర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు. ఫ్రీజర్ బాక్స్ అవసరమైన వారు అధ్యక్షులు నాగప్ప సెల్ నెంబర్ 8639572960, గౌరవ అధ్యక్షులు హనుమంతు సెల్ నంబర్ 9440822875, ఆటో డ్రైవర్ సురేష్ 9550067909 లను సంప్రదించాలని కోరారు.

## రైతులు నకిలీ విత్తనాలతో...

# అప్రమత్తంగా ఉండాలి

**నకిలీ విత్తన వ్యాపారులు దొరికితే చట్టపరమైన చర్యలు తప్పవు**

**మండల వ్యవసాయ అధికారి ఆనంద్ లోకదళ్**

**హొళగుంద జూన్ 15 సూర్య న్యూస్:** మండలంలోని పలు గ్రామాల రైతులు నకిలీ విత్తన వ్యాపారుల నుండి అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయాధికారి ఆనంద్ లోకదళ్ అన్నారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాలలో నకిలీ విత్తన విక్రయం జరుగుతోందని వస్తున్న కథనాలపై ఆయన స్పందించారు. నకిలీ విత్తనాలు చల్లి రైతులు నష్టపోరాదని, పొలంలో విత్తనాలు చల్లే కన్నా ముందే సరైన అధికారులతో సంప్రదింపులు జరిపి నాణ్యమైన విత్తనాలను గుర్తింపు గల విత్తన వ్యాపారి వద్ద నుండి విత్తనాలను కొని సాగు చేసుకోవాలన్నారు. అలా కాకుండా నకిలీ విత్తనాలను తీసుకుని నష్టపోరాదని



సూచించారు. రైతులు ఈ విషయాన్ని గమనించి గ్రామాలలో ఎక్కడైనా రైతులు తక్కువ ధర అని మోసపోకుండా, నాణ్యమైన విత్తనాలను తీసుకొని తీసుకొని గుర్తింపు గల షాపుల నుండి రసీదును పొందాలన్నారు. అయితే నకిలీ విత్తన వ్యాపారులపై ఎవరైనా సమాచారం అందిస్తే అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ విరుపాక్షి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# డ్రైనేజీ పనులను పరిశీలన

**తాళ్ళపూడి జూన్ 15 సూర్య న్యూస్ :** మండలంలోని పెద్దేవం గ్రామంలో ఉన్న 7వ వార్డు లో ఈ రోజు సర్పంచ్ తిగిరిపల్లి వెంకటరావు, ఉప సర్పంచ్ తోట రామకృష్ణ ఆధ్వర్యంలో




గత 50 సంవత్సరాలుగా మెయిన్ రోడ్ నందు ఊడిపోయి ఉన్న పట్టించుకోని డ్రైనేజీ పనులను శరవేగంగా జరుగుతున్నాయి. పనులను దగ్గరుండి పరిశీలిస్తున్నట్టు ఉప సర్పంచ్ తోట రామకృష్ణ తెలిపారు. వారి వెంట 7వ మెంబర్ ముప్పనపల్లి వీరబాబు, యండపల్లి వీర వెంకట సత్యనారాయణ ఉన్నారు.

# చంద్రబాబుతోనే మాదిగలకు న్యాయం

**జిల్లా ఎమ్మార్పీఎస్ ప్రచార కార్యదర్శి,ముత్యాల గాదిలింగ**

**రాయలసీమ కోఆర్డినేటర్ జూన్ 15 సూర్య న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తోనే మాదిగలకు న్యాయం జరుగుతుందని, ఎమ్మార్పీ ఎస్ జిల్లా ప్రచార కార్యదర్శి ముత్యాల గాదిలింగ మాదిగ పేర్కొన్నారు. ఆదివారం చిప్పగిరి గ్రామ ఎమ్మార్పీఎస్ కమిటీలను ఎమ్మార్పీ ఎస్ అధ్యక్షులు జీఎస్ నెట్టికంటయ్య మాదిగ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న నాయకులు అధ్యక్షులుగా ఆర్ క్లింటన్,ఉపాధ్యక్షులుగా బి.ఎం.మల్లేష్ ఏకగ్రీవ తీర్మానంతో ఆమోదించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రచార కార్యదర్శి ముత్యాల గాదిలింగ మాదిగ మాట్లాడుతూ గత 30 ఏళ్లగా ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో చేపడుతున్న నిరసన ఆందోళన,కార్యక్రమాలకు గత ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలకు ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తమ సంపూర్ణ మద్దతు తెలుపుతూ ఇటీవల ఎస్సీ





వర్గీకరణకు ఆమోదముద్ర తెలుపుతూ పార్లమెంటుకు బిల్లును ప్రవేశపెట్టి మాదిగలకు అండదండగా నిలిచిన ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని జిల్లా ఎమ్మార్పీఎస్ ప్రచార కార్యదర్శి,ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల గాదిలింగ కొని ఆడారు. ఆదివారం సాయంత్రం మండల కేంద్రమైన చిప్పగిరీల్లో మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు జీఎస్.నెట్టికంటయ్య మాదిగ ఆధ్వర్యంలో స్థానిక ఆర్డిటి భవనము నందు గ్రామ నూతన ఎమ్మార్పీఎస్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ నూతన అధ్యక్షుడుగా ఆర్. క్లింటన్, ఉపాధ్యక్షులుగా బి.ఎం.మల్లేష్ లతోపాటు దాదాపు 15 మంది కమిటీ మెంబర్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ముత్యాల గాదలింగ మాట్లాడుతూ మాదిగల చిరకాల వాంఛైన ఎస్సీ వర్గీకరణ కోసం దాదాపు 30 ఏళ్లకు పైగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ పోరాట ఫలితం కారణంగానే నేడు ఎస్సీ వర్గీకరణకు పార్లమెంట్లో చట్టబద్ధత కల్పించారన్నారు. మాదిగల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఎప్పటికీ అండగా ఉంటామని,అందరూ కలిసికట్టుగా కూటమి ప్రభుత్వానికి మద్దతుగా నిలుద్దామని ఆయన వివరించారు. కార్యక్రమంలో గ్రామంలో ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# ఐపిఎల్ ను తలపించిన కేపిఎల్

**నేడే కే సి ఎల్ -2 ఫైనల్ పోటీలు**

**ఉత్కంఠ భరితంగా సాగిన లీగ్, సెమీ ఫైనల్స్**

**రాయదుర్గం జూన్ 15 సూర్య న్యూస్:** కాలవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాయదుర్గంలో నిర్వహిస్తున్న కె సి ఎల్ -2 క్రికెట్ పోటీలు ఐ పి ఎల్ పోటీలను తలపించాయి. గ్రామీణ యువతలో దాగిన క్రీడా ప్రతిభను గుర్తించేందుకు రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తనయుడు కాలవ భరత్ సహకారంతో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలు గ్రామీణుల్లో ఉత్కంఠ రేపాయి. భారీ షాట్ లతో బ్యాట్స్ మెన్ చెలరేగగా, అదే స్థాయిలో బౌలర్లు బంతులతో విజృంభిస్తూ ప్రేక్షకులకు కనువిందు చేశారు. 23 రోజుల పాటు వివిధ దశల్లో కొనసాగిన పోటీలునేటితోముగియగా.రాయదుర్గం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో సోమవారం జరగబోయే ఫైనల్ మ్యాచ్లో విజేత జట్టుకు రు.లక్ష నగదుతో పాటు ఎన్ టి ఆర్ ట్రోఫీ అందచేస్తారు.రాయదుర్గం నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామీణ క్రికెట్ పోటీల్లో పాల్గొనే ఔత్సాహిక క్రీడా కారులను భరత్ ఆధ్వర్యంలో నిర్వాహకులు ఆహ్వానించగా భారీ స్పందన వచ్చింది. నియోజకవర్గ వ్యాప్తంగా 206 జట్లు పోటీల్లో పాల్గొనేందుకు ముందుకు వచ్చాయి. అందులో బొమ్మనహాళ్ మండలం నుండి 40జట్లు, గుమ్మఘట్ట 24, రాయదుర్గం రూరల్ 26, కణేకల్లు 42, డి హిరేహాళ్ 32, రాయదుర్గం పట్టణం నుండి 42 జట్లు ఎంపికయ్యాయి. మే 20న నుండి జూన్ 6వతేది వరకు ఆయా మండలాల పరిధిలోని జట్ల మధ్య లీగ్ మ్యాచ్ లు నిర్వహించారు. మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన జట్లకు రు. 50వేల నగదు బహుమతి అందచేశారు. అలాగే ఓడిన జట్టుకు ప్రోత్సాహకంగా రు.30వేలు ఇచ్చారు. ప్రతి మండలం నుండి నాలుగు జట్లు చొప్పున మొత్తం 24 జట్లు సెమీ ఫైనల్ కు ఎంపికయ్యాయి.సెమీ ఫైనల్లో పాల్గొన్న అన్ని జట్లకు ప్రత్యేకంగా జెర్సీ, లోయర్స్ అందచేశారు. రాయదుర్గం పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానంలో జూన్ 9వ తేదీ నుండి 15వ తేదీ వరకు సెమీ ఫైనల్ జరిగాయి. ఇందులో గెలుపొందిన.జట్ల మధ్య సోమవారం ఫైనల్ పోటీ జరగనుంది. మండల స్థాయి పోటీల్లో స్థానిక సీనియర్ క్రీడాకారులు నిర్వాహకులుగా వ్యవహరించగా అనంతపురం క్రికెట్ అసోసియేషన్, ఆర్ డి టి క్రీడాకారులు సెమీ ఫైనల్ మ్యాచ్లకు నిర్వహణ బాధ్యతలు చేపట్టారు. 23రోజుల పాటు 206 జట్ల మధ్య ప్రశాంతంగా మ్యాచ్ లు జరిగేలా నిర్వాహకులు ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. ఎక్కడ వివాదాలకు పోటీవ్వకుండా జాగ్రత్త వహించారు. అన్ని జట్ల క్రీడాకారులు సహితం గెలిపినా ప్రత్యర్థిని అభినందిస్తు క్రీడా స్ఫూర్తిని పాటించారు. నేడు జరిగే ఫైనల్ మ్యాచ్ లో ముఖ్య అతిథిగా మాంచో ఫెర్రర్, విశిష్ట అతిథులుగా ఎంపీ అంబికా లక్ష్మీ నారాయణ, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబులు పాల్గొంటారు.



**ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల జీతాలు**

# వెంటనే విడుదల చేయాలి

**చింతలపూడి జూన్ 15 సూర్య న్యూస్ :** పట్టణ లో ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల ఐదు నెలల పెండింగ్ జీతాలు విడుదల చేయాలని ఏఐటీయుసి జిల్లా జాయింట్ సెక్రటరీ తొర్లపాటి బాబు డిమాండ్ చేశారు. ఏలూరు జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు గత నాలుగు ఐదు మాసాల నుంచి జీతాలు ఇవ్వడం లేదని 15,నెలల పిఎఫ్ పెండింగ్ లో ఉందని, వీటిని తక్షణం విడుదల చేయాలని లేని పక్షంలో సమ్మెలోకి వెళ్తామని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మెడికల్ అండ్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ చింతలపూడి శాఖ అధ్యక్షురాలు టీ మరియమ్మ, నాగరాజు, కుమారి వాణి, సిపిఐ మండల కౌన్సిల్ సభ్యులు ముల్లగిరి నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.



# ఛలో ఏడుగుర్రాలపల్లె కార్యక్రమం

**రాయదుర్గం జూన్ 15 సూర్య న్యూస్:** ఉమ్మడి అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గంలోని రామగిరి మండలం ఏడు గుర్రాల పల్లె లో 8వ తరగతి చదువుతున్న దళిత ఎస్సీ మైనర్ బాలికపై రెండు సంవత్సరాలు గా దాదాపు 18 మంది లైంగికంగా అనుభవిస్తూ చివరకు బాలికను గర్భవతిని చేసిన సంఘటను తీవ్రంగా ఖండిస్తూ బాధితులకు న్యాయం జరగాలని, నిందుతులకు కఠిన శిక్ష విధించాలని డిమాండ్ చేస్తూ భాధిత కుటుంబానికి భరోసా కల్పిస్తూ దళిత, గిరిజన, మైనారిటీ బడుగు బలహీన బహుజన వర్గాలకు అండగా బిఎస్పీ అనంతపురం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఛలో ఏడుగుర్రాలపల్లె కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. కావున బిఎస్పీ అనంతపురం జిల్లా అన్ని నియోజకవర్గాల ఇంచార్జిలు తమతమ నియోజకవర్గాల నుంచి ఒకటికి తగ్గకుండా కనీసం రెండు వాహనాలు ఏర్పాటు చేసుకుని 10 నుంచి 20 మంది దాకా వాహనాల్లో అనంతపురం నగరంలోని జిల్లా పరిషత్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్దకు తేదీ 18-06-2025, బుదవారం నాడు ఉదయం 9:00 గంటలకు చేరుకోవాలని తెలియజేస్తూ మరీ ముఖ్యంగా ఈ యొక్క కార్యాలయం లో బిఎస్పీ జిల్లా అధ్యక్షులు మరియు రాష్ట్ర కార్యదర్శులు ముఖ్య అతిథులుగా హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాల అలంకరించి, అక్కడి నుంచి వాహనాల కాన్వాయ్ తో బయలు దేరి ఏడు గుర్రాల పల్లె సందర్శించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



**అర్హత ఉన్న రైతులు తప్పనిసరిగా**

# ఈకేవైసి చేయించాలి

**చింతలపూడి జూన్ 15 సూర్య న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం రైతులకు బాసటగా అమలు చేస్తున్న అన్నదాత సుఖీభవ పథకం పొందాలంటే రైతులు తప్పనిసరి రైతు సేవ కేంద్రాల్లో ఈ కేవైసీ చేయించుకోవాలని చింతలపూడి వ్యవసాయ సబ్ డివిజన్ సహాయ సంచాలకులు బి.నాగ కుమార్ సూచిం చారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకం లబ్ది పొందాలంటే ఓటిపి ద్వారా నమోదు చేసే అవకాశం లేదని, తప్పనిసరి రైతులు రైతు సేవ కేంద్రం వద్ద ఈ కేవైసీ వేయాలని అన్నారు. అర్హత ఉన్న రైతుల జాబితా మీ పొలం ఉన్న రైతు సేవా కేంద్రం ల వద్ద ఉన్నది అని తెలిపారు. ఈ కే వై సి వేలు ముద్ర వేసిన రైతులకు మాత్రమే అన్నదాత సుఖీభవ పథకం వర్తిస్తుంది అని బి. నాగ కుమార్ తెలిపారు.కావున రైతులు సోమవారం నాడు వారికి సంబంధించిన రైతు సేవా కేంద్రాల వద్ద అర్హత ఉన్న రైతుల జాబితా పరిశీలించుకొనితప కే వై సి చేయించుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.

# సీయోను మందిరంలో ఫాదర్స్ డే వేడుకలు

**ఏసుక్రీస్తు అడుగుజాడల్లో నడుచుకుందాం ...రెవరెండ్ పాస్టర్ టి జయమ్మ**

**ఫాదర్స్ డే వేడుకల్లో దాసరి బ్రదర్స్ ...కేక్ కటింగ్ ఓరెత్తిన సంబరాలు**

**రాయలసీమ కోఆర్డినేటర్ జూన్ 15 సూర్య న్యూస్ :** కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గం లోని చిప్పగిరి మండల కేంద్రంలో వెలసిన సీయోను ప్రార్థన మందిరంలో ఆదివారం ఫాదర్స్ డే వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. దైవ సేవకులు దంపతులు జయమ్మ రాజు హాజరై వాక్యాన్ని బోధించారు. అనంతరం సంఘ పెద్దల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఫాదర్స్ డే వేడుకల్లో, చిప్పగిరి గ్రామ నివాసి దాసరి మదగన్న, ఎన్నో సంవత్సరాల నుండి నంద్యాల జిల్లా సిమెంట్ నగర్ గ్రామంలో నివాసం ఉంటూ సొంత చిప్పగిరి గ్రామం స్వస్థలంపై ఉన్న ప్రేమతో ఆదివారం చిప్పగిరి సీయోను ప్రార్థన మందిరానికి రాగా సంఘ కాపరులతోపాటు, సంఘ పెద్దలు సంఘస్తులు సాధారణ స్వాగతం పలికారు. అనంతరం చిప్పగిరి గ్రామ సర్పంచ్ దాసరి గోవిందరాజులు స్వయాన చిన్నాయన అయినటువంటి దాసరి మదగన్న ప్రత్యేక ప్రార్థనలతో పాటు ప్రత్యేక గీతాలను వినిపించి సంఘస్థలను గ్రామస్తులను ఆనంద భరితులను చేశారు. ఫాదర్స్ డే వేడుకలకు ముఖ్య అతిథిగా దాసరి



మధుగన్నా రావడం సొంత ఊరు సొంత గ్రామం కావడంతో గ్రామస్తులతో కాలనీవాసులంతా సొంత మనిషిగా దేవుని ప్రేమతో పలకరించడంతో ఆనంద భరితులై హర్షం వ్యక్తం చేశారు. అనంతరం దాసరి సురేష్ మనమరాలు జన్మదిన వేడుకలను కాపర్ల ఆధ్వర్యంలో నిర్వహించారు.అనంతరం సంఘస్తులకు దాసరి బ్రదర్స్ మంచి విందు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సంఘ పెద్దలు సంపత్ కుమార్, స్వామి



దాసు, జోసెఫ్ విజయ్ కుమార్, లాజర్, చిప్పగిరి గ్రామ నివాసి సీనియర్ ఉపాధ్యాయుడు దాసరి నారాయణస్వామి, హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ కృష్ణ కుమార్, మహిళలు చిన్నపిల్లలు తదితరులు హాజరై జన్మదిన వేడుకలను నిర్వహించి ఆశీర్వదించి వెళ్లారు.

**నాన్నల ప్రాముఖ్యతను తెలియజేయడమే**

# అంతర్జాతీయ పితృ దినోత్సవ లక్ష్యం

**కాంగ్రెస్ పార్టీ నాయకులు తులసి రెడ్డి**

**వేంపల్లె జూన్ 15 సూర్య న్యూస్ :** నాన్నంటే ఓ ధైర్యం, నాన్నంటే ఓ బాధ్యత , నాన్నంటే ఓ భద్రత, కాంగ్రెస్ పార్టీ నాయకులు తులసి రెడ్డి అన్నారు.ఆదివారం అంతర్జాతీయ పితృ దినోత్సవం సందర్భంగా వేంపల్లి లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ నాన్నల విశిష్టతను సమాజానికి, బిడ్డలకు గుర్తు చేయడమే ఉద్దేశ్యమన్నారు. అమ్మకు,బ్రహ్మకు మధ్య వారధి నాన్న అనితర్థి నిరంతరం బిడ్డల బాగోగుల గురించి, వారి బంగారు భవిష్యత్ గురించి ఆలోచిస్తుంటాడని తెలిపారు. త్రాగుబోతు తండ్రి కూ డా తన బిడ్డ త్రాగుబోతు కావద్దని అనుకుంటాడు.కానీ ప్రస్తుత సమాజం లో కొందరు నాన్నలు వృద్ధాప్యంలో బిడ్డలు పట్టించుకోని కారణంగా దుర్భర జీవితాన్ని గడుపుతున్నారని, భూలోకంలో యమలోకం చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అటువంటి పరిస్థితి రాకూడదన్నదే అంతర్జాతీయ పితృ దినోత్సవం లక్ష్యమని తులసి రెడ్డి అన్నారు.



# రిటైనింగ్ వాల్ పనుల ప్రారంభం

**కొబ్బరికాయ కొట్టిన ఎమ్మెల్యే సత్యానందరావు**

**ఆత్రేయపురం జూన్ 15 సూర్య న్యూస్:** రిటైనింగ్ వాల్ పనులను ఆదివారం ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. మండలంలోని వద్దిపర్రు



నీటి సంఘం పరిధిలో రాజవరం వద్ద అంకంపాలెం ఛానల్ కు రూ.9.87లక్షలతో తలపెట్టిన రిటైనింగ్ వాల్ నిర్మాణం పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరితగతిన పనులను పూర్తి చేయాలని అధికారులకు తగు సూచనలు చేశారు.

**మండల కమిటీ సభ్యులు సమావేశానికి**

# హాజరుకండి

**మండల కన్వీనర్ ఎం చంద్రశేఖర్**

**సి.బెళగల్ జూన్ 15 సూర్య న్యూస్ :** మండల కమిటీ,మండలంలో గల వివిధ గ్రామ కమిటీలు మండల అనుబంధ సంఘాల కమిటీలు మరియు నియోజకవర్గ కమిటీలో ఉన్న నాయకులు బూత్ మరియు యూనిట్ మరియు క్లస్టర్ ఇంచార్జ్ రేపు సోమవారం ఉదయం 10 గంటలకు కర్నూలు జిల్లా పరిషత్ హాల్ లో ఉన్న మండల పరిషత్ హాల్ దగ్గర సమావేశం ఉన్నది ఈ సమావేశానికి కేడీసిసిబి చైర్మన్ డి. విష్ణువర్ధన్ రెడ్డి కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి కోడుమూరు నియోజకవర్గం పరిశీలకులు శ్రీరామలింగారెడ్డి హాజరువుతున్నారు. కావున అందరు హాజరు కావలసిందిగా.బెలగల్ మండల తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ ఒక ప్రకటనలో తెలిపారు.



**అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే**

# చర్యలు తప్పవు:సీఐ చాంద్ బాషా

**పులివెందుల టౌన్ జూన్ 15సూర్య న్యూస్:** అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని అర్బన్ సీఐ చాంద్ భాషా అన్నారు.ఆదివారం మధ్యాహ్నం 3 గంటల నుండి పట్టణంలోని ఫుట్ పెట్రోలింగ్ ను అలాగే పలు లాడ్జిలను ఆయన తనిఖీ చేశారు.ఈ సందర్భంగా లాడ్జిలలో వచ్చే పోయే వారి సమాచార రిజిస్టర్ ను పరిశీలించారు.ప్రతి లాడ్జ్ నిర్వాహకులు తప్పనిసరిగా లాడ్జిలో బస చేసే వారి ఆధార్ కార్డుతో పాటు వారి వివరాలను రిజిస్టర్ నమోదు చేయాలని సూచించారు.జూదం, వ్యభిచారం వంటి సాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే లాడ్జిలను సీజ్ చేయడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సై విష్ణు నారాయణ హెడ్ కానిస్టేబుళ్ళు, కానిస్టేబుళ్ళు, హోమ్ గార్డ్ లు తదితరులు పాల్గొన్నారు.



**వెన్నుపోటు పరిపాలనకు చంద్రబాబు బ్రాండ్ అంబాసిడర్ గా మారారని**

# కూటమి ప్రభుత్వం పై ధ్వజమెత్తిన..ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి

**నెల్లూరు జూన్ 15 సూర్య న్యూస్:** వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా జిల్లా కార్యాలయంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం జరిగిన అక్రమాలపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన పుస్తకాన్ని ఆవిష్కరించారు నెల్లూరు జిల్లాలోని ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి జెడ్పి చైర్ పర్సన్ అరుణమ్మ అనంతరం వారు మాట్లాడుతూ జగన్ అంటే నమ్మకం – చంద్రబాబు అంటే మోసం.. అనే విషయం ప్రజలకు పూర్తిగా అర్ధమైందని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ అన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతున్న ప్రతిపక్ష నేతలపై కూటమి ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టడం సరికాదన్నారు. ఎమ్మెల్సీ మేరీగ మురళి కామెంట్స్ జగన్మోహన్ రెడ్డి ప్రజల పక్షాన నిలిచి చేస్తున్న పోరాటాలకు.. భయపడి చంద్రబాబు నాయుడు.. తల్లికి వందనం పథకాన్ని ఎలాంటి ఆర్భాటం లేకుండా అమలు చేశారని తెలిపారు.తల్లికి వందనం పథకాన్ని..కూటమి ప్రభుత్వం తూతూ మంత్రంగా నిర్వహించిందన్నారు. పూర్తిస్థాయిలో లబ్ధిదారులందరికీ తల్లికి వందనం పథకం అందలేదన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ ప్రతిపక్ష పార్టీ నేతలపై ఇష్టా రీతిలో కేసులు పెడుతుందన్నారు.ప్రజలందరూ గమనిస్తున్నారని అన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ. సూపర్ సిక్స్ పథకం పేరుతో ఈ రాష్ట్రంలో ఐదు కోట్ల ఆంధ్రులను చంద్రబాబు మోసం చేశారు. వెన్నుపోటుకు బ్రాండ్ అంబాసిడర్ గా చంద్రబాబు పరిపాలన సాగిస్తున్నారు.మొదట వెన్నుపోటు తోనే చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యారని,అదే విధంగా ప్రజలను కూడా వెన్నుపోటు పొడిచారు.2014 లో ఎన్నికల్లో బాబు వస్తేనే జాబ్ వస్తుందని ఇంటికో ఉద్యోగమని ప్రచారం చేసుకొని.. కేవలం ఐదేళ్ల పాలనలో చంద్రబాబు 34 వేల ఉద్యోగాలు మాత్రమే ఇచ్చారని అన్నారు.ఆ తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి 3 లక్షల 70 వేల ప్రభుత్వ



ఉద్యోగాలు కల్పించి.. ప్రజలకు సుపరిపాలన అందించారని తెలిపారు.చంద్రబాబు అధికారంలోకి వచ్చేందుకు ప్రజలకు 143 హామీలను గుప్పించి వాటిని అమలు చేయకుండా ప్రజలను నిలువునాదగా చేశారని మండిపడ్డారు. జగన్మోహన్ రెడ్డి చేస్తున్న పోరాటాల ఫలితంగా చంద్రబాబు నాయుడు ఒకటి, రెండు పథకాలను తూతూ మంత్రంగా అమలు చేసి చేతులు దులుపుకున్నారని అన్నారు. ఉచిత గ్యాస్ సిలిండర్, తల్లికి వందనం పథకాలు అమలు చేసినప్పటికీ.. అందులో పారదర్శకత లోపించింది దన్నారు. సూపర్ సిక్స్ అంతా ఇచ్చేసామని.. ఇంకెవరైనా సూపర్ సిక్స్ గురించి మాట్లాడితే.. వారి నాలుక కోస్తామని చెప్పబోయి మళ్ళీ సవరించుకొని అలాంటి వారందరికీ నాలుక మందం అని చంద్రబాబు చెప్పడం ఆయన అహంకారానికి నిదర్శనం అన్నారు. ఓటు వేసిన ప్రజలను కించపరిచేలా వారి నాలుక కోస్తామన్న చంద్రబాబువ వ్యాఖ్యలను. ప్రజలు అసహ్యించు కుంటున్నారు. గతంలో జగన్మోహన్ రెడ్డి మహిళలకు ఎన్నో పథకాలు అమలుచేసి వారు ఆర్థికంగా.. అభివృద్ధి చెందేందుకు.. దోహదపడ్డారని అన్నారు.ఈరోజు అవన్నీ లేకుండా ఆడబిడ్డ నిధి కింద 18 సంవత్సరాలు నిండి.59 సంవత్సరాలలోపు వయస్సు ఉన్న ప్రతి మహిళకు నెలకు 1500 ఇస్తామన్న హామీని చంద్రబాబు పూర్తిగా విస్మరించారని అన్నారు.ఆడబిడ్డ నిధి పథకం అమలు చేయమని కోరుతుంటే.. పి4తో



అనుసంధానం చేశామని కబుర్లు చెబుతున్నారని మండిపడ్డారు.నిరుద్యోగ భృతి గురించి కూడా అడిగిన వారికి.. కూడా ఇదేవిధంగా ఇండస్ట్రీ స్ తో పి4 అనుసంధానించామని చెబుతూ యువతను మభ్య పెడుతున్నారని అన్నారు.అలాగే 50 సంవత్సరాలు నిండిన ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ మహిళలందరికీ పెన్షన్ ఇస్తామని చెప్పి.. ఈరోజు దాని ఊసే లేదన్నారు. రైతులకు రైతు భరోసా కింద 20 వేల రూపాయలను.. అందిస్తామని చెప్పి కేంద్రం ఇచ్చిన దాని గురించి చెబుతూ సమాధానం దాటవేస్తున్నారని అన్నారు. ఇలా చంద్రబాబు ఇచ్చిన హామీలన్నీ మరచి ప్రజలను దగా చేస్తున్నారని అన్నారు. చంద్రబాబు ప్రజలకు చేసిన మోసాలకు వెన్నుపోటుకు నిదర్శనంగా వైఎస్ఆర్సిపి..జగన్ అంటే నమ్మకం-చంద్ర బాబు అంటే మోసం పుస్తకాన్ని ఆవిష్కరణ జరిపి.. ప్రజలకు వారిచ్చిన కార్యక్రమంలో వై సీపీ మహిళా విభాగం జోనల్ అధ్యక్షురాలు మొయిళ్ల గౌరి, మాజీ ఏ యం సి చైర్మన్ కోటేశ్వ ర రెడ్డి, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు, కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు అశ్రీత్ రెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు దాసరి భాస్కర్ గౌడ్, సాయి మోహన్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సూర్య
సోమవారం 16 జూన్, 2025

# పేకాటశిబిరాల పై మెరుపు దాడి

**పేకాట రాయుళ్ళ అరెస్ట్, భారీ నగదు స్వాధీనం**

**హిందూపురం జూన్ 15సూర్య న్యూస్:** జిల్లా పోలీస్ అధికారిణి రత్న ఆదేశాల మేరకు హిందూపురం సబ్ డివిజనల్ పోలీస్ అధికారి అయిన కే వి మహేష్ పర్యవేక్షణలో హిందూపురం పట్టణము నందు జరుగుతున్న పేకాట పై నిఘా ఉంచి హిందూపురం రూరల్ అప్గ్రేడ్ సి ఐ ఆంజనేయులు ఆధ్వర్యము లో 2వ పట్టణ సి ఐ అబ్దుల్ కరీం మరియు రూరల్ సి ఐ జనార్దన్ లు ప్రత్యేక బృందాలు గా ఏర్పడి పక్కసమాచారము తో ఆదివారం హిందూపురం టౌన్ లో పరిగి రోడ్డు లోను, ముద్దిరెడ్డి పల్లి ఏరియా లో జరుగుతున్న జరుగుతున్న పేకాట శిబిరాల పై దాడులు జరిపి, పేకాట ఆడుతున్న 20 మంది వ్యక్తులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి మొత్తం 1,94,650 నగదు ను స్వాధీన పరుచుకోవడమైనది. హిందూపురం పట్టణ ప్రజలు మీ ప్రాంతములో జరిగే అసాంఘిక కార్యకలాపాల పై తగు సమాచారము అందచేస్తే, వెంటనే తగు చర్య తీసుకోబడుతుంది. స్థానిక నియోజకవర్గం ప్రజలు మీ ప్రాంతములో జరిగే అసాంఘిక కార్యకలాపాల పై తగు సమాచారము అందచేయాలని హిందూపురం పోలీసు వారి విజ్ఞప్తి. ఎవ్వరైనా పేకాట ఆడిన లేక నిర్వహించిన కఠిన చర్యలు తప్పవని మరొకసారి హెచ్చరించడం జరిగింది.

## వ్యవసాయ శాఖ మంత్రి మామిడి రైతులకు ఇచ్చిన

# భరోసాకు విలువ లేదా..?

**ధరల పట్టిక ప్రదర్శించని ఫ్యాక్టరీ ల లైసెన్సును రద్దు చేయాలి**

**చిత్తూరు జూన్ 15సూర్య న్యూస్ :** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి చిత్తూరు మార్కెట్ యార్డువద్ద చేసిన ప్రకటన మేరకు మామిడి రైతులకు కచ్చితంగా రూపాయలు 12





మద్దతు ధర అందజేయాలని మామిడి రైతుల సంక్షేమ సంఘం ఒక ప్రకటనలో కోరింది. మామిడి రైతులతో ముఖాముఖి సందర్భంగా సంక్షేమ కమిటీ తరఫున వినతి పత్రం అందజేసి మామిడి రైతులను ఆదుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి జిల్లాలో ప్రతి ఒక్క ఫ్యాక్టరీ కచ్చితంగా రూపాయలు 8 చెల్లించాలని, ప్రభుత్వం తరఫున రూపాయలు 4 వారి ఖాతాలో వేస్తామని బహిరంగంగా ప్రకటించారు. ప్రభుత్వం నిర్ణయాన్ని ఖాతరు చేయని వారిపై కఠినంగా చర్యలు ఉంటాయని కూడా ఆసందర్భంగా హెచ్చరించారు. గతంలో అధిక లాభాలు పొందిన యజమానులు ప్రస్తుతం రైతాంగానికి తోడ్పాటు ఇవ్వాల్సిన ఔచిత్యం, భాధ్యత ఎంతగానో ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో రైతాంగాన్ని, ఫ్యాక్టరీల సాధక బాధకాలను దృష్టిలో ఉంచుకునే, రూపాయలు 168 కోట్లు సబ్సిడీ రూపంలో అందజేస్తున్నామని తెలిపారు. మంత్రి మాటకు విలువ లేదా, జిల్లాలో వ్యవసాయ శాఖ మంత్రి హామీని, బహిరంగ హెచ్చరికలను గుజ్జు యజమానులు కొందరు నేటికీ బేఖాతరు చేయడం దారుణమని సంక్షేమ కమిటీ కన్వీనర్లు, డాక్టర్ టి. జనార్ధన్, ఎస్.ఆనంద నాయుడు, ఎ.హరిబాబు చౌదరి, ఎ., ఉమాపతి నాయుడు మండిపడ్డారు. మంత్రి జిల్లాలో మూడు చోట్ల సభలు పెట్టి ప్రభుత్వ నిర్ణయాన్ని మంత్రి ప్రకటించినా నేటికీ పలు గుజ్జు ఫ్యాక్టరీలు ధరల పట్టిక ప్రదర్శించకపోవడం దుర్మార్గమన్నారు. ఆదివారం సైతం పలు ఫ్యాక్టరీలు పూర్తిస్థాయిలో తోతాపురి ని కొనుగోలు చేయడం లేదని, సహాయ నిరాకరణ చేస్తున్నారని విమర్శించారు. అలాంటి ఫ్యాక్టరీలపై జిల్లా యంత్రాంగం సత్వరం తగు చర్యలు తీసుకొని కఠినంగా వ్యవహరించాలని కోరారు. ముఖ్యంగా ప్రభుత్వ నిర్ణయాన్ని దిక్కరిస్తున్న సిద్ధార్థ, ఎఫ్ త్రీ ఫ్యాక్టరీల లైసెన్సు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో రైతు సంఘం ఆధ్వర్యంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

## సిసి రోడ్డు భూమి పూజ చేసిన సర్పంచ్ భాస్కర్

**దేవనకొండ జూన్15సూర్య న్యూస్:** మండల పరిధిలోని సింగపురం గ్రామంలో ఎస్సీ కాలనీలో సిసి రోడ్డు భూమి పూజ ఆదివారం రోజు గ్రామ సర్పంచ్ భాస్కర్ పూజా






కార్యక్రమం నిర్వహించారు. అనం తరం గ్రామ సర్పంచ్ వెలమకూరు భాస్కర్ మాట్లాడుతూ గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రాకపోకల సమస్యలు పరిష్కారానికి సీసీ రోడ్ నిర్మాణాన్ని ఆ ప్రారంభి స్తున్నామని వారు అన్నారు. అలాగే ఈ రోడ్డు నిర్మాణం పనుల కోసం ప్రభుత్వం నుండి రూ. 5 లక్షలు నిధులు మంజూరయ్యాయి. పనులు వేగంగా పూర్తి చేసి ప్రజల సేవలో అందుబాటులోకి తేవాలని లక్ష్యంగా పెట్టుకున్నాం అని తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళా సంఘాల ప్రతినిధులు, యువత పాల్గొన్నారు.

## నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని రౌడీ షీటర్లకు...

# కౌన్సిలింగ్ చేస్తున్న జిల్లా పోలీసులు

**చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి**

**కర్నూలు జూన్ 15సూర్య న్యూస్:** జిల్లా ఎస్పీవిక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు జిల్లాలో నేరనియంత్రణ,శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీసు





స్టేషన్ల పరిధిలో రౌడీ షీటర్లకు, నేరచరిత్ర గలవారికి,చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు.

## సిద్దేశ్వరం వద్ద బ్రిడ్జి కం బ్యారేజ్ నిర్మాణం కోసం...

# రాయలసీమ ప్రజాప్రతినిధులు సీఎం చంద్రబాబుపై వత్తిడి పెంచండి

**మహా సముద్రం లాంటి తెలుగుదేశం పార్టీలో గ్రూప్ రాజకీయాలకు మీ స్థాయేంటో తెలిసికోండి**

**టీడీపీని నమ్ముకున్న కార్యకర్తలకు తప్పకుండా పదవులు వస్తాయి:మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి**

**నంద్యాల జూన్ 15 సూర్య న్యూస్ :** రాయలసీమ రైతులకు మేలుజరిగేలా నిర్ణయాలు తీసుకోవాలని, నంద్యాల జిల్లా కొత్తపల్లి మండలం సిద్దేశ్వరం వద్ద కృష్ణానదిపై తీగల వంతెన ( ఐ కానిక్ బ్రిడ్జి ) బదులు బ్రిడ్జి కం బ్యారేజ్ నిర్మాణం కోసం రాయలసీమ మంత్రులు, ఎం. పి లు, ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై వత్తిడి పెంచి రాయలసీమ శాశ్వత కరువు, వలసల నిర్మూలనకు కృషి చేయాలని, ఇప్పటికే ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, తాను పలు మార్లు సిద్దేశ్వరం వద్ద బ్రిడ్జి కం బ్యారేజ్ కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దృష్టికి తీసుకెళ్ళామని, మహా సముద్రం లాంటి తెలుగుదేశం పార్టీలో గ్రూప్ రాజకీయాలు చేయాలనుకునే వారి స్థాయేంటో ముందు తెలుసుకోవాలని నంద్యాల జిల్లా లోని కొందరు టీడీపీ నేతలకు చురకలు అంటిస్తూ టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి ప్రసంగించారు. ఆదివారం నంద్యాల టెక్కె మార్కెట్ యార్డ్ ఆవరణలో ఉమ్మడి కర్నూలు జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్ నూతన చైర్మన్ గా వై. నాగేశ్వరావు పదవి ప్రమాణ స్వీకార సభలో మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి ప్రసంగించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రులు బి సి జనార్ధన్ రెడ్డి, ఎన్ ఎం డి ఫరూక్, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధుల సమక్షంలో బైరెడ్డి మాట్లాడుతూ ఒట్టి మాటలు కట్టిపెట్టి, గట్టిమేలు తలపెట్టయ్ అంటూ మహాకవి గురజాడ అప్పారావు కవితను ఉటంకిస్తూ ప్రజా ప్రతినిధులు ఒట్టి



మాటలు కాకుండా రాయలసీమ రైతులకు గట్టిమేలు తలపెట్టేందుకు కృషి చేయాలని కోరారు. రెండు సార్లు ఎమ్మెల్యే గా, ఉమ్మడి కర్నూలు జిల్లాకు రెండు పర్యాయాలు టీడీపీ జిల్లా అధ్యక్షులుగా తాను బాధ్యతగా పనిచేసి ప్రజా సేవలో కొనసాగుతున్నానని, ప్రస్తుతం నంద్యా ల ఎంపీగా తన కూతురు డాక్టర్ బైరెడ్డి శబరి కూడా ప్రజా సేవచేస్తున్నారని అది తెలుగుదేశం పార్టీ వల్లే సాధ్యమైనందని బైరెడ్డి రాజశేఖరరెడ్డి గుర్తు చేశారు. నంద్యాల జిల్లాలో కొందరు టీడీపీలో భాద్యతాయుత పదవుల్లో ఉంటూ గ్రూప్ రాజకీయాలు చేయాలని చూస్తున్నారని, మహా సముద్రం లాంటి తెలుగుదేశం పార్టీలో గ్రూప్ రాజకీయం చేయాలనే వారి స్థాయేంటో ముందు తెలుసుకోవాలని టీడీపీలో గ్రూప్ కట్టేవారికి బైరెడ్డి చురకలు అంటించారు. టీడీపీనినమ్ముకొని ఉన్న వారికీ పదవులు వస్తాయి అన్నవాటికి ఎన్ ఎం డి ఫరూక్ నిదర్శనమని, ఎన్ టీ ఆర్ టీడీపీని స్థాపించినప్పటి నుంచి నేటి వరకు ఫరూక్ నిజమైన టీడీపీ కార్యకర్తగా ఉండడం వల్లే ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, విభజిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్పీకర్ గా, డిప్యూటీ స్పీకర్ గా, పలు మార్లు రాష్ట్ర మంత్రి గా, ప్రస్తుత రాష్ట్ర మంత్రి గా ఫరూక్ ప్రజా సేవ చేయడం జరుగుతుందని బైరెడ్డి వివరించారు. తాను ఉమ్మడి కర్నూలు జిల్లా టీడీపీ అధ్యక్షులు గా ఉన్న సమయంలో వై. నాగేశ్వరయాదవ్ చురుకైన టీడీపీ కార్యకర్త అని పార్టీని నమ్ముకున్నందుకు సీఎం చంద్రబాబు ఉమ్మడి కర్నూలు జిల్లా సహకార మార్కెటింగ్ లిమిటెడ్ కు అధ్యక్షులుగా నాగేశ్వరయాదవ్ కు అవకాశం ఇచ్చారని, ఈ పదవి రైతుల మేలుకోసం ఉపయోగించాలని బైరెడ్డి నాగేశ్వరయాదవ్ కు సలహా ఇచ్చారు.

## లింగ నిర్ధారణ చేయడం చట్టరీత్యా...

# నేరం అవుతుంది..ఆర్డీవో మహేష్

**ధర్మవరం జూన్ 15 సూర్య న్యూస్:** లింగ నిర్ధారణ చేయడం చట్టరీత్యా నేరమవుతుందని ఆర్డిఓ మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుట్టబోయేది ఆడబిడ్డ?




లేక మగ బిడ్డ? అని తెలుసుకోవడం చట్టరీత్యా నేర మవుతుందని తెలిపారు. లింగ నిర్ధారణ పరీక్షలకు పాల్పడిన వైద్యునికి చట్ట ప్రకారం మొదటి తప్పుకు మూడు సంవత్సరాలు జైలు శిక్ష, పదివేల రూపాయల జరిమానా తో పాటు భారత వైద్యమండలి నందు వారి వైద్య ధ్రువీకరణ పత్రం ఐదు సంవత్సరాల వరకు తొలగించబడుతుందని తెలిపారు. తదుపరి లింగ నిర్ధారణ పరీక్షలకు పాల్పడినట్లయితే ఐదు సంవత్సరములు జైలు శిక్ష, 50వేల రూపాయల జరిమానా తో పాటు భారత వైద్యమండలి నందు వైద్య ధ్రువీకరణ పత్రం శాశ్వతంగా తొలగించబడుతుందని తెలిపారు. ఎవరైనా లింగ నిర్ధారణ పరీక్షలు చేయమని అడిగినా, ప్రోత్సహించిన, మొదటి తప్పక మూడు సంవత్సరాలు జైలు శిక్షతోపాటు 50 వేల రూపాయల జరిమానా ఉంటుందన్నారు. తదుపరి ఉల్లంఘనకు పాల్పడినట్లయితే ఐదు సంవత్సరముల జైలు శిక్షతో పాటు లక్ష రూపాయల జరిమానా ఉంటుందని తెలిపారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన వారు, చేయించుకున్న వారు, ప్రోత్సహించిన వారు కూడా శిక్ష అర్హులు అవుతారని తెలిపారు. కావున ప్రైవేటు ఆసుపత్రి యాజమాన్యాలు లింగ నిర్ధారణ చేయకుండా ప్రభుత్వ నియమ నిబంధనలు తప్పక పాటించాలని తెలిపారు. పట్టణంలో మా ఆకస్మిక తనిఖీలు నిర్వహించినప్పుడు పై విషయాలు బయటపడితే తప్పక కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

## కేజీబీవీ పాఠశాలలో...

# 20 శాతం సీట్లు పెంచాలి

**- ఆలూరు ఎమ్మెల్యే బీ.విరూపాక్షి**



**ఆలూరు (రూరల్) జూన్ 15 సూర్య న్యూస్:** ఆలూరు నియోజకవర్గంలోని కేజీబీవీ పాఠశాలలో 20 శాతం సీట్లు పెంచాలని ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి అన్నారు. ఆదివారం కర్నూలులో జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో డీఈవో శామ్యూల్ పాల్ను ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆలూరు నియోజకవర్గంలో విద్యా సమస్యలపై స్పందించాలన్నారు.

## ప్రజా సమస్యలపై వచ్చే వినతులను...

# త్వరితగతిన పరిష్కరించాలి

**అధికారులకు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆదేశం**

**నంద్యాల/ బనగానపల్లె జూన్15సూర్య న్యూస్:** ప్రజల నుంచి వచ్చిన వినతులను చిత్తశుద్ధితో పరిష్కరించి బాధితులకు త్వరితగతిన న్యాయం చేయాలని అధికారులకు రాష్ట్ర రోడ్లు %ಒ% భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆదేశించారు. నేటి ఉదయం బనగానపల్లె క్యాంపు కార్యాలయంలో ప్రజల నుంచి వచ్చిన పలు అర్జీలను మంత్రి బీసీ జనార్థన్ రెడ్డి స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆయా సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరిస్తామని బాధితులకు హామీ ఇవ్వడం జరిగింది. అలాగే చట్టబద్ధంగా ఉన్న సమస్యల విషయంలో మంత్రి సంబంధిత అధికారులతో అక్కడికక్కడే ఫోన్ లో మాట్లాడి ఆయా సమస్యలకు పరిష్కరించడం జరిగింది. క్షేత్రస్థాయిలో మౌలిక సదుపాయాల కల్పనపై వచ్చే సమస్యలను పరిష్కరించేందుకు సత్వరమే చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించడం జరిగింది. ఈ అర్జీలు స్వీకరణ కార్యక్రమంలో సమస్యలపై మంత్రి సానుకూలంగా స్పందించడంతో బాధితుల నుంచి సర్వత్రా సంతోషం వ్యక్తమైంది. మంత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ అర్జీల స్వీకరణ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా వివిధ వర్గాల ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు.







## సీసీ రోడ్డు, డ్రైయిన్ నిర్మాణానికి శంకుస్థాపన : ఎమ్మెల్యే బండారు

**ఆత్రేయపురం జూన్ 15 సూర్య న్యూస్:** సీసీ రోడ్డు, డ్రైయిన్ నిర్మాణానికి శంకుస్థాపన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు చేశారు. మండలం రాజవరం గ్రామంలో రూ.6.75 లక్షలతో అంగర త్రిమూర్తులు ఇంటి నుంచి అంగర రాంబాబు ఇంటి వరకు, కొల్లి వెంకట్రావు ఇంటి నుంచి కొల్లి ఇజ్రాయిల్ ఇంటి వరకు నిర్మించతలపెట్టిన సిసి రోడ్డు, డ్రైయిన్ పనులు ప్రారంభ నిమిత్తం ఆదివారం ఎమ్మెల్యే సత్యానందరావు భూమి పూజ నిర్వహించారు. అనంతరం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాజవరం సర్పంచ్ ఆంజనేయులు, లోల్ల సర్పంచ్ కాయలు జగన్నాథం, వెంకటరాజు గబ్బర్ సింగ్, చిటికెన సత్యనారాయణ, బాబు, ఎంపీడీవో వెంకట వెంకట రామన్ కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.




## ప్రవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలకు కోమ్ముకాస్తున్న

# విద్యాశాఖ అధికారులను తక్షణమే సస్పెండ్ చేయాలి

**ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు బంగి శివ డిమాండ్**

**రాయదుర్గం జూన్ 15 సూర్య న్యూస్:** రాయదుర్గం పట్టణంలో ప్రవేట్ కార్పొరేట్ పాఠశాలలో మరియు కళాశాలలో ప్రభుత్వ విద్య నియమ నిబంధనలకు విరుద్ధంగా ఫీజులు వసూలు చేస్తున్నప్పటికీ ఇక్కడి విద్యాశాఖ అధికారులు మాత్రం పట్టి పట్టినట్లుగా వ్యవహరించడాని ఎస్ఎఫ్ఐ తీవ్రంగా ఖండిస్తోంది. గతంలో కూడా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అనేకమార్లు విద్యాశాఖ అధికారి సమక్షంలోనే అనేక ప్రైవేట్ పాఠశాలలో పాఠ్యపుస్తకాలను అధిక ధరలకు విక్రయిస్తున్నారని ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో అనేకమార్లు పోరాటాలు చేస్తూ ఇదే విషయాన్ని విద్యాశాఖ అధికారులు తీసుకెళ్లిన జిల్లా విద్యాశాఖ అధికారులు ఏమాత్రం పట్టినట్లుగా వ్యవహరించడం జరిగింది. అదే విధంగా రాయదుర్గం పట్టణంలోని ప్రవేట్ కార్పొరేట్ పాఠశాలలో చేస్తున్నటువంటి మోసాలపై అనేక పత్రికలలో కథనాలు సైతం వచ్చినప్పటికీ జిల్లా అధికారులు మాత్రం పట్టి పట్టినట్లుగా వివరించడానికి ఎస్ఎఫ్ఐ తీవ్రంగా ఖండిస్తోంది. ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల్లో ఇచ్చే మామూలు మత్తులో విద్యాశాఖ అధికారులు మునిగి పేద విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడటం ఎంత మేలు సమంజసమని ఎస్ఎఫ్ఐ ప్రశ్నిస్తున్నది. గతంలో రాయదుర్గం పట్టణంలో ప్రైవేట్





కార్పొరేట్ పాఠశాలలు కళాశాలలో చేస్తున్నటువంటి దోపిడీపై జిల్లా విద్యాశాఖ అధికారులకు సైతం ఫిర్యాదులు చేసినప్పటికీ కనీసం వారిపై ఇప్పటివరకు జిల్లా విద్యాశాఖ అధికారులు కానీ లేదా స్థానికంగా ఉన్నటువంటి విద్యాశాఖ అధికారులు కానీ ఎటువంటి చర్యలు తీసుకోకుండా వారికే వత్తాసు పలుకుతూ వారు ఇచ్చేటటువంటి మామూలు మత్తులో మునిగితేలుతూ పేద విద్యార్థుల యొక్క తల్లిదండ్రుల రక్తాన్ని జలగల పిలుస్తున్నటువంటి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాల పట్ల ఈ విద్యాశాఖ అధికారులు వ్యవహరిస్తున్న తీరును ఎస్ఎఫ్ఐ తీవ్రంగా ఖండిస్తోంది. ఒకవైపు ప్రభుత్వం ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని చెబుతున్న దాని ఏమాత్రం లెక్క చేయని మామూలుకు అలవాటు పడ్డ ఇలాంటి విద్యాశాఖ అధికారులు ఉన్నంత కాలం రాయదుర్గం పట్టణంలో ఉన్నటువంటి ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలకు వీరు అండగా నిలుస్తున్నారు తప్ప పేద విద్యార్థులకు మాత్రం ఏ మాత్రం సహకరించడం లేదు. కావున ఎలా తరబడి ఇక్కడే విద్యాశాఖ అధికారిగా కొలువై ఉన్న ఈ విద్యాశాఖ అధికారిని తక్షణమే బదిలీ చేసి, రాయదుర్గం పట్టణంలో ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో కళాశాలలో ఫీజుల రూపంలో పుస్తకాల రూపంలో చేస్తున్నటువంటి దోపిడీని అరికట్టేటువంటి నిజాయితీపరుడైన విద్యాశాఖ అధికారిని నియమించాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుంది.

## గుబ్బాలమ్మ జాతర మహోత్సవంలో పాల్గొన్న
# ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ

**ఘన స్వాగతం పలికిన బుద్ధ బ్రదర్స్ మరియు ఆలయ కమిటీ**

**ఏలేశ్వరం జూన్ 15 సూర్య న్యూస్:** జిల్లా లోని ప్రత్తిపాడు నియోజకవర్గం, ఏలేశ్వరం మండలం పెద్దనాపల్లి గ్రామంలో అత్యంత వైభవంగా జరుగుచున్న గుబ్బాలమ్మ తల్లి





జాతర మహోత్సవంలో ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ముందుగా ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభకి సర్పంచ్ బుద్ధ సూర్యప్రకాష్, ఎంపీటీసీ బుద్ధ సత్యవతి ఈశ్వరరావు, యువ నాయకుడు బుద్ధ కృష్ణబాబు ఘన స్వాగతం పలికారు.అమ్మవారి దర్శనం అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే సత్యప్రభని సన్మానించి తీర్ద ప్రసాదాలు అందచేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుబ్బాలమ్మ అమ్మవారి 12 వ జాతర మహోత్సవం సందర్భంగా కుంకుమ పూజలు,కోలాట నృత్యాలు,వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు మూడు రోజుల పాటు గ్రామ ప్రజల సహాయ సహకారాలతో ఘనంగా నిర్వహించామని తెలిపారు.అమ్మవారి ఆశీస్సులతో గ్రామ ప్రజలు అందరూ సుభిక్షంగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గుబ్బాలమ్మ అమ్మవారి ఆలయ కమిటీ సభ్యులు పెదకంశెట్టి గోవిందరావు,బుద్ధ నానాజీ,బుద్ధ నాగభూషణం,బొడ్డేటి వినోద్, దాడి గంగాధర్,బూర అనూష,కాళ్ళ రామకృష్ణ,మళ్ళ పార్వతయ్య, కోడెల మురళీ తదితరులు పాల్గొన్నారు.

## ధర్తిఆబ జన్ భగిదరి అభియాన్ కార్యక్రమంను
# సద్వినియోగం చేసుకోవాలి

**గిరిజన సంక్షేమ ఫలాలు ప్రతి ఇంటికి అందేలా ప్రభుత్వ చర్యలు**

**ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి ,యంపిపి వై గిరిజమ్మ ఆదేశాల మేరకు మండల ఇంచార్జీ విశ్వనాథ రెడ్డి హాజరు**

**మంత్రాలయం జూన్ 15 సూర్య న్యూస్ :** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో మీ గ్రామంలో 15రోజుల పాటు జరిగే జన్ భగిదరి అభియాన్ కార్యక్రమం ద్వారా ప్రతి



గిరిజన ప్రజలందరూ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రాలయం మండల ఇంచార్జీ విశ్వనాథ రెడ్డి కోరారు. కేంద్ర ప్రభుత్వం జన్ జాతీయ గౌరవ్ వర్ష్ వేడుకల్లో భాగంగా ధర్తిఆబ జన్ భగిదరి అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం మంత్రాలయం మండలం పరమాన్ దొడ్డి తాండ యందు సర్పంచ్ యస్ యం విజయభారతి అధ్యక్షతన వివిధ శాఖల అధికారుల సమన్వయంతో ఏర్పాటు చేసిన విజన్ నుండి మిషన్ వరకు 15 రోజుల శిభిరం సమావేశం లో గిరిజన సంక్షేమ శాఖ (యస్టీ) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తులసి దేవి ,మండల ఇంచార్జీ విశ్వనాథ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని 26 రాష్ట్రాలు,4కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 63వేల గ్రామాల యందు 700పైగ గిరిజన తెగలకు సంబంధించిన 5.5 కోట్ల జనాభాకు 80వేల కోట్ల రూపాయలతో ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని,ఈ కార్యక్రమం ద్వారా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాలు అందకుండా ఉన్న ప్రతి ఒక్కరూ 15రోజుల కార్యక్రమంలో భాగంగా ఫిర్యాదు చేస్తే, అక్కడిక్కడే సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మజ్జిగ గోవిందమ్మ, యంపిటిసి ఈరన్న, నాయకులు సత్యా రెడ్డి, లక్ష్మన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల వైద్యమే శిరోధార్యం..!

**పల్నాడు నుంచి క్యాన్సర్ భూతాన్ని తరిమికొడదాం..ఎంపీ లావు, ఎమ్మెల్యే జూలకంటి**

**పల్నాడు బ్యూరో జూన్ 15 సూర్య న్యూస్ :** పేదల వైద్యమే శిరోధార్యంగా భావించి కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు







శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. ఆదివారం కారంపూడి పట్టణంలోని బ్రహ్మానాయుడు జిల్లా పరిషత్ హై స్కూల్ నందు ఉన్నం హాస్పిటల్స్ పిడుగురాళ్ల, ఆర్క హాస్పిటల్ గుంటూరు వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన మెగా ఉచిత వైద్య శిబిరంలో ఎంపీ లావు, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని, మాట్లాడారు.ఈ సందర్భంగా ఎంపీ లావు మాట్లాడుతూ.. సమాజం నుంచి క్యాన్సర్ భూతాన్ని తరిమికొట్టేందుకు ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర బడ్జెట్ లో పెద్ద ఎత్తున నిధులు కేటాయించారని ఆయన వివరించారు.తిరుపతి బర్డ్ హాస్పిటల్ వారి సహకారంతో పల్నాడులోని అన్ని మండల కేంద్రాల్లో ఉచిత ఆర్థో క్యాంపులను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఆరోగ్యకరమైన సమాజం కోసం, అహర్నిశలు పాటుపడతామని భరోసా ఇచ్చారు. ఉన్న హాస్పటల్,ఆర్కా హాస్పటల్ సేవలు ప్రసంశనీయమన్నారు.

**ఆయుష్మాన్ భవ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి:–** అన్నీ వర్గాల పాలిట వరంగా నిలిచిన కేంద్ర ప్రభుత్వ పథకం ఆయుష్మాన్ భవ పథకాన్ని ప్రజలు సద్వినియోగపర్చుకోవాలని ఎంపీ లావు కోరారు. పథకం వినియోగానికి ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది అయిన ఎఎన్ఎంలు కీలక పాత్ర పోషించాలని సూచించారు. పేదల ఆరోగ్యం కోసం ఆదివారం సైతం లీవ్ తీసుకోకుండా పని చేయడం వృతి పట్ల ఆరోగ్య సిబ్బంది చిత్తశుద్ధి కనపడుతోందని కారంపూడి మండల వైద్యఆరోగ్య సిబ్బందిని కొనియాడారు. అనారోగ్య సమస్యలు తలెత్తినప్పుడు వారి ప్రాణాలను కాపాడేందుకు నగదు రహిత వైద్యం ఆయుష్మాన్ భవ పథకంతోనే సాధ్యపడుతోందని ఎంపీ పేర్కొన్నారు.

**ఆరోగ్యమే మహాభాగ్యం..అధికారులు అప్రమత్తంగా ఉండాలి:–** ఆరోగ్యం ఒక సంపద..అది ఉంటేనే మహాభాగ్యమని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. వెనకబడ్డ పల్నాడు ప్రాంతంలో పేదలకు ఉచితంగా మెరుగైన వైద్య సేవలు అందిచుటకు కార్పోరేట్ హాస్పటల్స్ సైతం ముందుకు రావాలని ఆయన కోరారు. సీజనల్ అంటువ్యాధులు ప్రబలకుండా గ్రామీణ స్థాయిలోనే అధికారులు వాటిని అరికట్టాలని సూచించారు. ఉచిత వైద్య శిబిరాన్నిఏర్పాటు చేసిన నిర్వాహకులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, ఉన్నం,ఆర్కా హాస్పటల్స్ యాజమాన్యం, వైద్యులు,సిబ్బంది పాల్గొన్నారు.

# డి.సి.సి.బి.ఉమ్మడి జిల్లాల చైర్మన్ వై.నాగేశ్వరరావు యాదవ్ ప్రమాణస్వీకారం

**ముఖ్య అతిథులుగా పాల్గొన్న మంత్రులు ఫరూక్, బీసీ జనార్ధన్ రెడ్డి**

**నంద్యాల జూన్ 15సూర్య న్యూస్ :** నూతన చైర్మన్ వై.నాగేశ్వరరావు యాదవ్ కి మంత్రులు ఫరూక్, బీసీ జనార్ధన్ రెడ్డి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. అలాగే ఇటీవల కర్నూలు డి.సి.సి.బి. చైర్మన్‌గా ఎన్నికైన విష్ణువర్ధన్ రెడ్డిని కూడా ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగామంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి బీసీల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం బడుగుబలహీన వర్గాల ప్రగతికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందనితెలియజేశారు.డీసీఎంఎస్ చైర్మన్ పదవి బీసీ వర్గానికి చెందిన నాగేశ్వర్ యాదవ్ కి దక్కడం తెలుగుదేశం పార్టీ బీసీల పట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారుపార్టీకి అంకితమై సేవలందించిన నాయకులకు కార్యకర్తలకు మరిన్ని పదవులు కల్పించనున్నట్టు తెలిపారు తెలుగుదేశం పార్టీ నాయకులను తయారు చేసే పరిశ్రమ అని ఆయన పేర్కొంటూ వై నాగేశ్వర్ యాదవ్ యువకుడిగా ఉన్న సమయం నుండి పార్టీకి అంకితంగా పనిచేసి ప్రజలతో ఉన్న బంధాన్ని కొనసాగిస్తూ ఈ పదవికి అర్హత సాధించారని కొనియాడారు అదేవిధంగా రైతుల సమస్యలను నేరుగా





తెలుసుకొని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు నూతన ఛైర్మన్ కృషి చెయ్యాలని ఈ సందర్భంగా వారికీ సూచించారు. అనంతరం వై నాగేశ్వరరావు యాదవ్ డీసీఎంఎస్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమంలో కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు,డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి, కేడీసీసీ ఛైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి,కర్నూల్ జిల్లా టిడిపి అధ్యక్షులు తిక్కారెడ్డి, నంద్యాల జిల్లా టిడిపి అధ్యక్షులు మల్లెల రాజశేఖర్, విత్తనావృద్ధి సంస్థ చైర్మన్ ధర్మవరం సుబ్బారెడ్డి, నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

## జగన్ భారతి రెడ్డి వెంటనే
# క్షమాపణ చెప్పాలి

**సాక్షి టీవీని బ్యాన్ చెయ్యాలి :నియోజకవర్గ తెలుగు మహిళ విభాగం డిమాండ్**

**నంద్యాల జూన్ 15 సూర్య న్యూస్:** పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం రాజ్ టాకీస్ నందు నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశంలో తెలుగు మహిళా విభాగం




నాయకురాలు కౌన్సిలర్లు జైనాబి శ్రీదేవి నాయకురాలు జ్యోతి రాయల్ పావని మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పాలనలో మహిళలకు జరిగిన అవమానాలను గుర్తు చేస్తూ వైసీపీ హయాంలో మహిళల పట్ల అసభ్యకర వ్యాఖ్యలు చేస్తూ నిమ్మకు నీరెత్తినట్లు నిశ్శబ్దంగా ఉన్న జగన్ రెడ్డి నేడు ప్రతిపక్షంలో ఉంటూ తన పార్టీ నేతలతో మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేయిస్తున్నారని ఈ రాష్ట్రానికి పట్టిన దౌర్భాగ్యం జగన్ మోహన్ రెడ్డి అని నిలాదిస్తూ జగన్ మహిళలను అణగదొక్కే ధోరణిని ఖండిస్తూ జగన్ పాలనలో మహిళలకు రక్షణ లేదన్న విషయం రాష్ట్ర ప్రజలకు విధితమే అనిమహిళల పట్ల ద్వేషపూరిత వ్యాఖ్యలు చేసిన వైసీపీ నేతలను మందలించకుండా వారిని ప్రోత్సహిస్తూ ఉండడం అత్యంత హేయమైన చర్య అని తెలియజేశారు. జగన్మోహన్ రెడ్డి తన సొంత కుటుంబంలోని తల్లికి చెల్లికి న్యాయం చేయలేని వాడు రాష్ట్ర మహిళా లోకానికి ఏం న్యాయం చేస్తాడని మరోసారి తెలుగు మహిళా విభాగం నేతలు ఖండించారు. సాక్షి టీవీ డిబేట్ ఛానల్లో అమరావతి మహిళలపై కించపరిచే విధంగా మాట్లాడిన కొమ్మినేని శ్రీనివాస్ మరియు కృష్ణం రాజు లపై వేటు వెయ్యకుండా వారిని ఇంకా వెనకేసుకొస్తున్న జగన్మోహన్ రెడ్డి మానసిక పరిస్థితి ఎలా ఉందో ప్రజల అర్థం చేసుకుంటున్నారు.కూటమి ప్రభుత్వం పై అసత్య విష ప్రచారాలు చేసిన ప్రజల మన్ననలతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఈ సందర్భంగా తెలిపారుకావున వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి మరియు సాక్షి టీవీ అధినేత భారతి రెడ్డి తక్షణమే క్షమాపణ చెప్పి సాక్షి టీవీని బ్యాన్ చేయాలంటూ డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నంద్యాల మహిళా విభాగం నేతలు పద్మావతి, జ్యోస్న ,భారతి తదితరులు పాల్గొన్నారు.

## దేవరగట్టు మాళ మల్లేశ్వర స్వామికి
# ప్రత్యేక పూజలు

**హొళగుంద జూన్ 15 సూర్య న్యూస్:** మండలంలోని దేవరగట్టు గ్రామంలో వెలసిన శ్రీ మాళ సహిత మల్లేశ్వర స్వామికి ఆదివారం ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ పూజలలో భాగంగా స్వామివారికి ఆకు పూజ, కుంకుమార్చన, బండారార్చన, బిల్వార్చన, తదితర పూజలతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం సెలవు దినం కావడంతో ఆంధ్ర కర్ణాటక తదితర ప్రాంతాల నుండి అశేషంగా భక్తులు తరలివచ్చి స్వామివారికి తమ మొక్కబడులు తీర్చుకున్నారు.మహిళలు పొర్లు దండాలతో, మోకాలితో నడుస్తూ కాలి నడకన స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ నిర్వాహకులు వచ్చిన భక్తులకు అన్నదాన ప్రసాదాలను ఏర్పాటు చేశారు.





## మానవత ఆధ్వర్యంలో...
# ఉచితంగా కంటి ఆపరేషన్లు

**వేంపల్లి జూన్15సూర్య న్యూస్ :** మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని శ్రీ చైతన్య హైస్కూల్ నందు ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించినట్లు వేంపల్లి మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో, తిరుపతి కి చెందిన అరవింద్ కంటి ఆసుపత్రి నిర్వహణ లో భాగంగా కంటి వైద్య శిబిరం లో 45 మందికి ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ఉచిత బస్సు




సౌకర్యం ఏర్పాటు చేసి వారిని తిరుపతి అరవింద్ కంటి ఆసుపత్రి కి తరలించినట్లు చైర్మన్ చక్రపాణి రెడ్డి , రీజినల్ చైర్మన్ చల్లా బాలాజీ , మండల శాఖ ఉపాధ్యక్షులు ఫిజియోథెరఫి డాక్టర్ యోగేశ్వర బాబు లు తెలిపారు.

## మనం చదువుకున్న పాఠశాలకు మన వంతు సహాయంగా
# అభివృద్ధి చేసే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు జూన్ 15 సూర్య న్యూస్:** మనం చదువుకున్న పాఠశాలకు మన వంతు సహాయంగా అభివృద్ధి చేసే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా







తెలిపారు.నంద్యాల జిల్లా నందికొట్కూరు లో సుబ్బారావు పేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ప్రాథమిక విద్య అభ్యసించిన పాఠశాల..తాను చదువుకున్న పాఠశాల అభివృద్ధి చేయాలన్న ఉద్దేశ్యంతో ఆ పాఠశాలలో రూ.13 లక్షలతో చేపట్టనున్న మరమ్మతు పనులకు నందికొట్కూరు ఎమ్మెల్యే తో కలిసి జిల్లా కలెక్టర్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డీఎంఎఫ్ నిధుల కింద 13 లక్షల రూపాయలతో కాంపౌండ్ వాల్, పెయింటింగ్, రూమ్ సీలింగ్, ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్, తదితర 5 ముఖ్యమైన పనులను చేసేందుకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు.అదేవిధంగా హెడ్ మాస్టర్ తన దృష్టికి తీసుకుని వచ్చిన మిగిలిన పనులను కూడా 2 నెలల్లో శాంక్షన్ చేయించే విధంగా చర్యలు తీసుకుంటానన్నారు.తాను చదివిన పాఠశాలలో ప్రతిరోజు రెండు గంటల పాటు క్రికెట్ ఆడేవాడినని కలెక్టర్ గుర్తు చేసుకున్నారు.పిల్లలు పాఠశాల సమయం అయిపోయిన తర్వాత క్రీడల్లో కాసేపు పాల్గొని ఆడుకోవాలని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మెగా డీఎస్సీ ద్వారా జిల్లాలో 2 వేల 600 పోస్టులు భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటోందన్నారు.మనం చదువుకున్న పాఠశాలకు, చదువుకునే రోజులలో సాయం చేసిన వ్యక్తులకు తిరిగి రుణం తీర్చుకునేందుకు కృషి చేయాలన్నారు... పి4 కార్యక్రమంలో భాగంగా 69 మందిని మార్గదర్శకులుగా బంగారు కుటుంబాలకు టై అప్ చేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా కర్నూలు నగరంలో 4 కోట్ల రూపాయలతో నిర్మించిన స్టేడియంను త్వరలో ప్రారంభించడం జరుగుతుందన్నారు. నందికొట్కూరులో ఉన్న డిగ్రీ కళాశాలలో కూడా పెయింటింగ్ పనులు చేయించడం జరిగిందన్నారు.మనం చదువుకున్న పాఠశాలకు, పేదరికం లో ఉన్న ప్రజలకు మన వంతు సాయం చేయాలని కలెక్టర్ తెలిపారు.నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య మాట్లాడుతూ కలెక్టర్ గారు ఆయన చదివినటువంటి పాఠశాలను గుర్తుపెట్టుకుని అభివృద్ధి చేయడం అనేది చాలా గర్వించదగ్గ విషయమన్నారు.నందికొట్కూరు ప్రాంతంలో సెంట్రల్ లైటింగ్ కి సంబంధించిన పనులు కూడా టెండర్ దశలో ఉన్నాయన్నారు. పదోతరగతి ఇంటర్మీడియట్ విద్యార్థులు చాలామంది డ్రాప్ ఔట్ అవుతున్నారని పాలిటెక్నిక్, ఐటిఐ కళాశాలలను తీసుకుని రావాలని కలెక్టర్ ని కోరారు.నందికొట్కూరు ప్రాంతంలో ఉన్నటువంటి కుటుంబాల తలసరి ఆదాయం పెంచే విధంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.కార్యక్రమంలో డీఈఓ శామ్యూల్ పాల్ తదితరులు పాల్గొన్నారు.

## బాబు ఏడాది పాలన అంతా అరాచకమే..!

**నిత్యం బురద చల్లుతూ డైవర్షన్ పాలిటిక్స్**

**కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో చీకటి రోజులు**

**వైకాపా బీసీ విభాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంగాల సింగరయ్య యాదవ్**

**పల్నాడు బ్యూరో జూన్ 15 సూర్య న్యూస్ :** చంద్రబాబు ఏడాది పాలన అంతా అరాచకం అని, నేర, మాయ రాజకీయాలకు చంద్రబాబు ఆద్యుడు అని వైకాపా బీసీ




విభాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంగాల సింగర్ యాదవ్ అన్నారు. ఆదివారం నాడు పత్రిక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర పాలనలో జగన్ అంటే ఒక నమ్మకం – చంద్రబాబు అంటే మోసం అని నిత్యం బురద చల్లుతూ, డైవర్షన్ పాలిటిక్స్ కు చంద్రబాబు దిట్టా అని అన్నారు. ఏడాది పాలనలో తాను ప్రజలకు ఏం చేశానో చెప్పుకోవడానికి ఏమీ లేక, ఇప్పటికీ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారన్నారు.ఏడాదిగా చంద్రబాబు అత్యంత హేమమైన పాలన సాగించారని, విపక్ష నేతలను,కార్యకర్తలను లక్ష్యంగా కోసుకొని హత్యలు, హత్యాయత్నాలు, ఆస్తులు విధ్వంసంతో పాటు, రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ, అక్రమ కేసులు బనాయిస్తు బరితెగిస్తున్నారని అన్నారు.మరోవైపు వైయస్ జగన్ పొగాకు రైతులను పరామర్శ కోసం పొదిలి వెళితే టిడిపి కార్యకర్తలతో దాడులు చేయించి, రాజకీయ హింసను రాజేసి ఆ మంటల్లో చలిగాచుకుందామని చంద్రబాబు కుట్ర పందుతున్నారని, అది ఫలించకపోవడంతో రైతులపై రౌడీలుగా ముద్ర వేసి, వారిపై అక్రమంగా కేసులు పెట్టి కక్ష సాధిస్తున్న చంద్రబాబువి నేర మాయ రాజకీయాలు కావా..! అని ప్రశ్నించారు. రాష్ట్రంలో కూటమి ఏడాది పాలన చీకట రోజులని ఆయన మండిపడ్డారు.

## యల్లమ్మ జాతరలో పాల్గొన్న విప్ ఎమ్మెల్యే అరవ శ్రీధర్

**కూటమి నేతలను సన్మానించిన కృష్ణయ్య యాదవ్, డాక్టర్ రాజశేఖర్**

**రైల్వే కోడూరు జూన్ 15 సూర్య న్యూస్:** ఓబులువారిపల్లి మండలంలోని ముక్కావారిపల్లి పంచాయతీ అమృత వారి పల్లి (గొల్లపల్లి) గ్రామమునందు యల్లమ్మ జాతర పూజలో





ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ రైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇంచార్జ్ కడ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి కుమారుడు యువనేత ముక్కా సాయి వికాస్ రెడ్డి పాల్గొన్నారు అనంతరం డాక్టర్ రాజశేఖర్ గ్రామ పెద్ద కృష్ణయ్య యాదవ్ ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ని ముక్కా సాయి వికాస్ రెడ్డి సింగనమాల శాలువాతో సన్మానించారు ఈ సందర్భంగా సాయి వికాస్ రెడ్డి మాట్లాడుతూ గ్రామస్తులంతా అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఎల్లమ్మ దేవతను వేడుకున్నానన్నారు. ఈ కార్యక్రమం సింగనమాల మల్లికార్జున రెడ్డి, చిట్వేల్ మండలం నాయకులు గుత్తి నరసింహ, ఉడుము శివారెడ్డి, కోటేశ్వర చౌదరి పోలసాని కిరణ్, అమృతాల వెంకటేష్ గ్రామ ప్రజలు నాయకులు పాల్గొన్నారు.

## కళా సంస్థల ఆధ్వర్యంలో పి.ఆర్.మోహన్ సంస్మరణ కార్యక్రమం

**చిలకలూరిపేట జూన్15సూర్య న్యూస్:** పట్టణంలోని ఆర్వీ ఎస్ హైస్కూల్ ఎదుట వున్న హరినాద్ బాబా మందిరంలో ఆదివారం ఇటీవల మృతి చెందిన కళానిలయం



వ్యవస్థాపకులు ప్రగాఢ రాజా మోహనరావు సంస్మరణ కార్యక్రమం జరిగింది. స్థానిక కళా సంస్థలు, ప్రజా నాట్యమండలి, జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఏవీ శివయ్య, గంజి పోలయ్య, మున్సిపల్ మాజీ ప్రతిపక్ష నాయకులు జమల్ భాష, సలీం, పేలూరు రామారావు, పేరుబోయిన వెంకటేశ్వర్లు, డా.పీవీ సుబ్బారావు, డా. గట్టు రంగారావు పాల్గొని మాట్లాడారు. రాజమోహన్ వ్యక్తిత్వం గురించి వివరించారు. కళాకారుడిగా పి.ఆర్ మోహన్ తో తమకున్న అనుభవాలు, అనుభూతులు గురించి తోటి కళాకారులు వివరించారు.కళా నిలయం ద్వారా ఎందరో కళాకారులను సృష్టించిన ఘనత పి.ఆర్ మోహన్ దే అని కొనియాడారు. చిలకలూరిపేట ఖ్యాతిని నలుదిశలా వ్యాపింపజేసిన ఋషివలుడు ప్రగఢ రాజమోహన్ రావు అని సభకు అధ్యక్షత వహించిన ఏవీ శివయ్య అన్నారు. తొలుత ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముకులు, వివిధ కళా సంస్థల ప్రతినిధులు, కళాకారులు పాల్గొన్నారు.

### నూకాలమ్మ బ్రహ్మోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న...

## టిడిపి కార్యనిర్వాహ కార్యదర్శి కస్తూరి విశ్వనాథ నాయుడు

**రైల్వే కోడూరు జూన్ 15 సూర్య న్యూస్:** పుల్లంపేట మండలంలోని బావికాడపల్లి గ్రామపంచాయతీ రామాపురం గ్రామం నందు ఆదివారం గ్రామస్తుల ఆహ్వాన మేరకు



నూకాలమ్మ తల్లి బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి, రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ మాజీ ఇంచార్జ్ కస్తూరి విశ్వనాథ నాయుడు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు అనంతరం గ్రామస్తుల ఏర్పాటు చేసిన వనభోజన కార్యక్రమంలో పాల్గొని ఆదిత్యం అందుకున్నారు. ఈ చప్పిడి సురేష్‌బాబు,రమేష్‌బాబు, తెలుగుదేశంపార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు

# పల్నాడులో ఫ్యాక్షన్ సహించం..!

**హత్యరాజకీయాలకు చంద్రబాబు వ్యతిరేకి..!...గుండ్లపాడు పర్యటనలో ఎంపీ లావు,ఎమ్మెల్యే జూలకంటి**

**పల్నాడు బ్యూరో జూన్ 15 సూర్య న్యూస్ :** పల్నాడులో ఫ్యాక్షన్ ను ఎట్టిపరిస్థితిలో సహించబోమని నరసరావుపేట ఎంపీ లావు శ్రీ కృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. వెల్దుర్తి మండలం, గుండ్లపాడు గ్రామంలో ఆదివారం వారు పర్యటించారు. ఇటీవల ప్రత్యర్థుల చేతిలో హత్యగావించబడిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,దివంగత జెవిశెట్టి వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ముందుగా బొదిలవీడు గ్రామ శివారులో హత్య జరిగిన ప్రదేశాన్ని ఎంపీ సందర్శించారు.హత్య జరిగిన విధానాన్ని ఎమ్మెల్యే జూలకంటి ఎంపీకి వివరించారు. అనంతరం దివంగత జెవిశెట్టి వెంకటేశ్వర్ల, కోటేశ్వరరావు గృహాలకు వెళ్లి.., వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి..అన్నీ విధాలుగా పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎంపీ, ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జెవిశెట్టి సోదర్ల కుటుంబాల చేస్తున్న ఆర్తనాదలు తనను ఎంతగానో కలిచివేస్తోందని ఎంపీ లావు అవేదన వ్యక్తం చేశారు. ఏడాది కాలంలో పల్నాడు ప్రాంతంలో ఎక్కడ అక్రమ కేసులు, అక్రమంగా అరెస్ట్ లు..దాడులు లేవని..ప్రశాంతంగా పాలన సాగిస్తున్న



ప్రాంతంలో వైసీపీ నాయకులు కుట్రలు చేస్తున్నారని ఎంపీ వాపోయ్యారు. జెవిశెట్టి సోదర్లను హత్య చేసిన ఏ ఒక్కరిని వదిలే ప్రసక్తే లేదని, పాత్రదారులు,సూత్రదారులను కఠినంగా శిక్షిస్తామని చెప్పారు. అసాంఘీక శక్తులపై ఉక్కుపాదం మోపి..పల్నాడులో శాంతిని నెలకొల్పేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నారని ఆయన వివరించారు. త్వరలో చంద్రబాబుతో జెవిశెట్టి కుటుంబ సభ్యులకు భేటీ ఏర్పాటు చేసి.., బాధిత కుటుంబాన్ని ఆదుకుంటామన్నారు. ఉద్యోగం, పక్కా ఇంటి నిర్మాణానికి ప్రభుత్వంతో పాటు తమవంతు సాయం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

**పల్లెల్లో చిచ్చుపెడితే ఖబడ్దార్..!** మాచర్ల నియోజకవర్గంలోని పచ్చని పల్లెల్లో చిచ్చు రాజేయ్యాలని చూస్తే ఖబడ్దార్ అని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి హెచ్చరించారు. జెవిశెట్టి సోదర్ల హత్యలకు చట్టప్రకారం శిక్షలు పడేవరకు పోరాడతామని ఆయన చెప్పారు. వారి కుటుంబాలకు పార్టీ అండగా ఉండటమేకాకుండా, సమాజక భరోసా కూడా కల్పిస్తామని హామీ ఇచ్చారు. అరాచక శక్తులు వెన్నుతట్టే జగన్ రెడ్డి.., వారికి ఏదో అన్యాయం జరుగుతోందని ధర్నాలు చేయడం హాస్యస్పదంగా ఉందన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు పరిశ్రమలు, పెట్టుబడులు గురించి ఆలోచిస్తుంటే..మరోవైపు జగన్ రెడ్డి ప్రాంతాలు, మతాలు, కులాల మధ్య చిచ్చురేపుతున్నారని విమర్శించారు.ఈ కార్యక్రమంలో మాచర్ల నియోజకవర్గ స్థాయి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### అస్వస్థతతో బాధపడుతున్న టిడిపి సీనియర్ నాయకుడిని

## పరామర్శించిన యువ నాయకుడు గిరి మల్లేష్ గౌడ్

**హొళగుంద జూన్ 15 సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని స్థానిక కోటవీధిలో ఉన్న టీడీపీ సీనియర్ నాయకులు గాళివీరభద్రగౌడ్ అస్వస్థతతో బాధపడుతున్నారని



తెలుసుకొన్న , యువ నాయకుడు గిరి మల్లేష్ గౌడ్ మరియు ఎల్లెల్సీ డిసి ఛైర్మన్ మిక్కిలినేని వెంకట శివ ప్రసాద్, మండల కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య మరియు సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ రాజా పంపన్న గౌడ్, కార్యకర్తలు ఆయన ఇంటికి వెళ్లి ఆయన ఆరోగ్యం పట్ల వివరాలను అడిగి తెలుసుకుని, పరామర్శించారు.అలాగే టిడిపి యువ నాయకుడు ఉళూరు రుద్రగౌడ్ దిన కర్మ పూజలో పాల్గొని,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.అనంతరం డాక్టర్ తిప్పయ్య క్లినిక్ లో కార్యకర్తలతో కలిసి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. మండల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని, కూటమి ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని సూచించారు. అలాగే ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళే భాధ్యత కూటమి నాయకులు కార్యకర్తలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు మోయిాన్, జాకీర్, అబ్దుల్ సుభాన్, అబ్దుల్ రహిమాన్,ఈరప్ప,జంబప్ప, కార్యకర్తలు తదితరులు, కూటమి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### బాపూజీ నగర్ వార్డులోని...

## డ్రైనేజీ సమస్యలను పరిష్కరిస్తాం

**మాజీ కౌన్సిలర్ పాతూరి ప్రసాద్**





**మిర్యాలగూడ జూన్ 15 సూర్య న్యూస్:** పట్టణంలో బాపూజీ నగర్ 21వ వార్డులో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు మాజీ కౌన్సిలర్ పాతూరి ప్రసాద్,సోషల్ మీడియా టౌన్ కన్వీనర్ పాతూరి శరత్,మందడి కన్నారెడ్డి వార్డ్ లోని డ్రైనేజీ సమస్యలను పరిశీలించారు.తప్పకుండా డ్రైనేజీ నిర్మాణాలు, కరెంటు స్తంభాలు లేనిచోట తప్పకుండా వేయిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అనంతరం రేషన్ షాప్ లోకి వెళ్లి షాప్ ఏర్పాట్లను,సన్న బియ్యాన్ని పరిశీలించి వార్డ్ ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని రేషన్ షాప్ డీలర్ ను కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## కంటి చూపు లేకుంటే జీవితం వ్యర్థం

**పామిడి జూన్ 15 సూర్య న్యూస్ :** పట్టణంలో భవసార క్షత్రియ కళ్యాణమండపం నందు ఆదివారం లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ వైద్య పరీక్షలు బెంగళూరు శంకరానంద హాస్పిటల్ వారి వైద్య బృందం 280 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా అందులో ఆపరేషన్ కొరకు 117 మంది ఆపరేషన్ కొరకు ఎంత గేయాలు పామిడి లైన్స్ క్లబ్ వ్యవస్థాపకుడు తిరుపతి నాయుడు మరియు శంకరానంద హాస్పిటల్ బృందం మాట్లాడుతూ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సేవ చేయడం చాలా సంతోషంగా ఉంది ఎందుకంటే ఈ సమాజంలో కూడా ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తూ సేవ చేస్తున్నామంటే మేము గత జన్మలో చేసుకున్న పుణ్యమే





అన్నారు మానవ జీవితంలో కంటి చూపు లేకపోతే వారి జీవితం వ్యర్థం అన్నారు ఇక్కడ వచ్చిన వంటి వైద్య పరీక్షలు నిర్వహించుకున్న ప్రతి ఒక్కరికి లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం కూడా చేయడం జరిగిందని తిరుపతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ఉపాధ్యక్షుడు పత్రా శ్రీనివాసులు షాషావలి జమీర్ నర్సులు మానస కల్పన లక్ష్మీ హాస్పిటల్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**మంత్రి నారాయణ కు పుట్టినరోజు శుభాకాంక్షలు: పసుపులేటి వికాస్ బాబు**



**సీతారామపురం జూన్ 15 సూర్య న్యూస్ :** రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ కు పుట్టినరోజు శుభాకాంక్షలను సీతారామపురం మండల టిడిపి యువ నాయకుడు పసుపులేటి వికాస్ బాబు(విక్కీ) తెలియజేశారు. ఆదివారం మంత్రి పొంగూరు నారాయణ పుట్టినరోజు సందర్భంగా వికాస్ బాబు (విక్కీ) మీడియాతో మాట్లాడుతూ అమరావతి రాజధాని పునర్నిర్మాణంలో ప్రముఖ పాత్ర పోషిస్తున్న మంత్రి పొంగూరు నారాయణ పుట్టినరోజు వేడుకలు నిండు నూరేళ్లు ఘనంగా జరుపుకోవాలని దేవుణ్ణి కోరుతున్నామన్నారు. పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ పనితనంతో రాజధాని ప్రాంతం అత్యంత వేగంగా అభివృద్ధి చెంది దేశంలో రెండవ స్థానంలో నిలుస్తుందన్నారు. అదేవిధంగా రాష్ట్రంలోని ప్రతి జిల్లా అభివృద్ధి చెందుతుని ఆశా భావం వ్యక్తం చేశారు

## చెట్నాపల్లి గ్రామంలో మాదిగల ఇళ్ళ ముందు శవాలను పూడ్చడం ఆపండి

**మంత్రాలయం జూన్ 15 సూర్య న్యూస్ :** పట్టణంలో ప్రవేట్ ఆవరణమునందు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా జై భీమ్ యం ఆర్ పి యస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కం జానయ్య మాదిగ మాట్లాడుతూ మండలం లోని చెట్నహళ్లి గ్రామ సర్వే నంబర్ 113, 114 =2.82ఎకరములు, ప్రస్తుతం 1 ఎకరం పైనే మాదిగలు ఇల్లు ముందున్న ఎస్సీ ల్యాండ్ సీలింగ్ (రస్తా పరంపోగు) భూమిని మాదిగలు గడ్డివాములు, ఇళ్ళు కట్టుకొని జీవనం కొనసాగిస్తూ ఉన్నారు. అదేవిధంగా అన్ని కులాలు చనిపోతే అక్రమంగా ఇక్కడే పూడ్చేవారు.మాదిగలు ఇళ్ల ముందే శవాలను పూడ్చడం వల్ల అపరిశుభ్రత ఏర్పడి,మాదిగలు ఎంతో అనారోగ్యానికి గురవుతుంటే 2018 సంవత్సరం నుండి ఎన్నో ఉద్యమాలు చేస్తే అప్పట్లో ఉన్న మండల అధికారులు గ్రామ సర్వేనెంబర్ 125,126 = 3.54 సెంట్లు భూమిని స్మశాన వాటికని గ్రామ మొత్తానికి ప్రభుత్వం కేటాయించడం జరిగింది. అప్పటినుంచి గౌడ్స్, లింగాయుతులు, బ్రాహ్మణులు వైశ్యులు కులాల వారు నేటికీ అక్కడే పూడ్చుకుంటూ ఉన్నారు. బోయ, కురువ, బెస్త, వడ్ల ఇంకా కొన్ని %దీజ% కులాలు వారు అక్రమంగా కుల అహంకారంతో మాదిగలను అణిచివేయాలని 113, 114 సర్వే నంబర్ లోనే పూడుస్తూ, అవసరమైతే మాదిగలు ఇళ్ల కడుపు మొద్దులకే పూడ్చి, ఇళ్ళ ముందే పుర్రెలు, ఎముకలు,మనిషి కళేబరాలు పడేసి వెళ్తూ ఉన్నారు. అయితే గత 6 నెలలు నుండీ ప్రభుత్వం కల్పించిన 125,126 సర్వే నంబర్ లో ఉన్న స్మశాన వాటికకు రోడ్డు లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నామని పలుమార్లు జిల్లా కలెక్టర్ కి వినతి పత్రాలు అందజేస్తే,45 లక్షల రూపాయలు మంజూరు చేసి, రోడ్డు వేయమని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. పలుమార్లు ఆదోని సబ్ కలెక్టర్ ఇరువర్గాలతో చర్చలు జరిపి, న్యాయం చేస్తామని తెలపగా, చర్చలు అన్ని విఫలం




అవుతున్నాయి. నిన్నటి దినమున మాదిగల ఇళ్ళ ముందు అక్రమంగా పూడుస్తున్న భూమికి కంచ వేయాలని జిల్లా అధికారులు వస్తే ఆ పనులకు బీసీ సామాజిక వర్గం అడ్డు చెప్పడం జరిగింది. గ్రామంలో 144 సెక్షన్ ఉన్నప్పటికైన బీసీలను గుంపులు గుంపులుగా రోడ్ల మీదకు అధికారులు రప్పించుకుంటున్నారు. దళితులను మాత్రం రోడ్ల మీదకు రానివ్వడం లేదు.మాదిగలు ఇళ్ళ మీదకు %దీజ% వాళ్లు దాడులు చేస్తున్నప్పటికైన ఎస్సీ ఎస్టీ కేసులు పెట్టి రిమాండ్ కు తరలించడంలో కూడా జిల్లా పోలీసు అధికారులు విఫలమయ్యారు.ఏదేమనప్పటికీ చెట్నహళ్లి గ్రామ మాదిగలు రికార్డు పరంగా,చట్టపరంగా శాంతియుతంగా ఉన్నప్పటికీ జిల్లా రెవెన్యూ,పోలీసు అధికారులు అన్యాయం చేయాలని చూస్తే సహించేది లేదని మాట్లాడి, గ్రామంలో బీసీ సామాజిక వర్గం నేటికీ అల్లర్లు సృష్టించినప్పటికీ జిల్లా పోలీస్ అధికారులు చూసి చూడనట్లు పోతున్నారు. ఇది కేవలం దళితులు మీద కుల వివక్షత ప్రభుత్వమే చూపిస్తుందనేలాగ నిరూపణ అవుతుంది. ఇప్పటికైనా జిల్లా రెవెన్యూ,పోలీస్ అధికారులు మరింత జోక్యం చేసుకొని దళితులకు వివక్షత జరగకుండా తక్షణమే రెవెన్యూ రికార్డు ప్రకారం 113,114 సర్వే నెంబర్లు రస్తా పరంబోకు, మాదిగల ఇళ్లని ఉన్నావు. కాబట్టి ఆ భూమి మొత్తానికి కంచవేసి, సర్వే నంబర్ 125 126 = 3.54 ఎకరుములలో ప్రస్తుతానికి 84 సెంట్లు ప్రభుత్వం శుభ్రం చేసి ఉన్నారు. గ్రామంలో ఎవరైనా చనిపోతే 125,126 సర్వే నెంబర్ స్థలంలోనే ఖననం చేసే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ, లేకపోతే రెండు మూడు రోజుల్లో చలో అమరావతి, చలో కలెక్టర్ ఆఫీస్,చలో చట్నాహళ్లికు పిలుపునిచ్చి రాష్ట్ర ఉద్యమాలకు నాంది పలికి, మంత్రాలయం నియోజకవర్గ రాజకీయ నాయకులు జిల్లా, డివిజన్ అధికారుల మీద ఒత్తిడి తెచ్చి మాదిగల ఇళ్ల ముందే శవాలను అక్రమంగా పూడ్చాలని హుకుం జారీ చేస్తూ, ఎస్సీ ఎస్టీ కేసులను కాకుండా ఆపుతున్నారు.ఈ రాజకీయ నాయకులు గూర్చి రాష్ట్రానికి తెలిసే విధంగా ఎండగట్టి, 2029 అసెంబ్లీ ఎన్నికల్లో, జరగబోయే సర్పంచ్ ఎన్నికల్లో మాదిగల సత్తా అంటే ఏమో ఓటుతో బుద్ధి చెబుతామని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో జై భీమ్ ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి గర్జీ హనుమన్న మాదిగ, జై భీమ్ ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా కార్యదర్శి మాదిగరత్నం,జై భీమ్ ఎంఆర్పిఎస్ మంత్రాలయం నియోజకవర్గ ఇన్చార్జి సంఘటి యోహాను మాదిగ, జై భీమ్ ఎంఆర్పిఎస్ మంత్రాలయం నియోజకవర్గ నాయకులు దేవరపాట అనిల్ కుమార్,మారెన్న,నాగేంద్ర, జై భీమ్ యం ఆర్ పి యస్ మంత్రాలయం నియోజకవర్గం కన్వీనర్ గుండుపోగుల దేవిడ్,జై భీమ్ ఎమ్మార్పీఎస్ మంత్రాలయం మండల అధ్యక్షుడు గాడిమోడి నరసింహులు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## ఆత్మీయ అభినందన సత్కార కార్యక్రమం

**వేంపల్లె జూన్ 15 సూర్య న్యూస్ :** తలిశెట్టి సుబ్రహ్మణ్యం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్ గా పనిచేస్తూ పదోన్నతి పై ప్రధానోపాధ్యాయులుగా



జడ్.పి.హెచ్.ఎస్, నూలివీడు, గాలివీడు మండలం వెళ్ళిన ఎస్. రాజశేఖర్ మరియు స్కూల్ అసిస్టెంట్ గణిత శాస్త్ర ఉపాధ్యా యుడుగా పనిచేస్తూ పదోన్నతి పై ప్రధానోపాధ్యాయులుగా జడ్పీహెచ్ ఎస్, నాగవరం, చిట్వేల్ మండలం వెళ్లిన బి. చంద్రమోహన్ రెడ్డి కి ఎస్ టి యు ఏ పి వేంపల్లి రీజియన్ పక్షాన ఏర్పాటు చేసిన ఆత్మీయ అభినందన సత్కార కార్యక్రమంలో వారిని ఘనంగా సత్కరించారు. రాష్ట్రోపాధ్యాయ సంఘం వేంపల్లి ప్రాంతీయ శాఖకు వారు చేసిన సేవలను స్మరిస్తూ వారిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రీజియన్ కన్వీనర్ ప్రతాపరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సంగమేశ్వర్ రెడ్డి, రాష్ట్ర సీనియర్ నాయకులు నరసింహారెడ్డి, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ శివారెడ్డి, వేంపల్లి,చక్రాయపేట మండల శాఖల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు వారి సేవలను కొనియాడుతూ, వృత్తి ధర్మానికి సంపూర్ణ న్యాయం చేసి ఎందరో విద్యార్థుల జీవితాలలో వెలుగులు ప్రకాశించేసి వారి ఉజ్వల భవిష్యత్తుకు మార్గదర్శకులుగా నిలిచారని, అలాగే ప్రధానోపాధ్యాయులుగా మరింత పేరు ప్రఖ్యాతులు తెచ్చుకునేలా కృషి చేయాలని వారు కోరారు.

### రొట్టెల పండగ ఏర్పాట్లపై మంత్రి నారాయణ

## సమీక్ష సమావేశం

**జులై 6 నుంచి ప్రారంభం కానున్న రొట్టెల పండుగకు భారీ ఏర్పాట్లు**

**నెల్లూరు జూన్ 15 సూర్య న్యూస్ :** ప్రసిద్ధ బారాషాహీద్ దర్గా రొట్టెల పండుగకు ఘనమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు



నారాయణ సంబంధిత అధికారులకు సూచించారు. నెల్లూరు కలెక్టరేట్లోని ఎస్ ఆర్ శంకరన్ హాల్లో మంత్రి నారాయణ జులై 6 నుండి ప్రారంభమయ్యే రొట్టెల పండుగ



ఏర్పాట్లపై నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ కార్తీక్, ఎస్పీ కృష్ణ కాంత్, ఇతర అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఘన చరిత్ర గల బారాషాహీద్ దర్గా పరిసర ప్రాంతాలను గతంలో ఎంతో అభివృద్ధి చేశామన్నారు. ముఖ్యమంత్రి ప్రత్యేకంగా దర్గా అభివృద్ధికి ఐదు కోట్లు మంజూరు చేశారన్నారు. 20 వేల మంది భక్తులు ఒకేసారి ప్రార్థనలు చేసేందుకు అనుకూలంగా ప్రార్థన మందిరాన్ని ఆయా నిధులతో నిర్మిస్తామన్నారు. అయితే ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా నుడా ఆధ్వర్యంలో ఈ నిర్మాణాన్ని పూర్తి చేస్తామన్నారు. రొట్టెల పండుగలో భక్తులకు అవసరమైన ఇతర ఏర్పాట్లపై మున్సిపల్ అధికారులు జాయింట్ కలెక్టర్ తో సమన్వయం చేసుకొని పనులు పూర్తి చేయాలన్నారు.

**నగరంలో పెయింటింగ్ పనుల సాగతీతపై మంత్రి నారాయణ మండిపాటు:** నెల్లూరు నగరంలోని అండర్ పాసులు, ఓవర్ బ్రిడ్జిల వద్ద, అలాగే ఓవర్ హెడ్ ట్యాంకుల వద్ద అందమైన పెయింటింగ్ పనులు సంవత్సర కాలంగా కొనసాగుతుండడం పై సంబంధిత అధికారులు, పెయింటింగ్ కాంట్రాక్టు వారిపై మంత్రి నారాయణ మండిపడ్డారు. నగరాన్ని అందంగా తీర్చిదిద్దాలన్న ఉద్దేశంతో అండర్ పాస్ గోడలు, ఓవర్ బ్రిడ్జి స్తంభాలపై అందమైన పెయింటింగ్ లు వేయమని సూచించామన్నారు. రాబోయే 45 రోజుల్లో నగరంలోని అన్ని ప్రదేశాల్లో పెయింటింగ్ పనులను పూర్తిచేయాలని ఆదేశించారు.బారాషాహిద్ దర్గా అభివృద్ధికి మంత్రి నారాయణ సహకారం అపూర్వం ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి ప్రపంచ ప్రఖ్యాత నెల్లూరు బారాషాహీద్ దర్గా అభివృద్ధికి మంత్రి నారాయణ సహకారంతో ముఖ్యమంత్రి ఐదు కోట్ల నిధులు మంజూరు చేశారన్నారు. ఈ నిధులతో విశాల ప్రార్ధనా మందిరాన్ని నిర్మిస్తామన్నారు. రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ నేతృత్వంలో ప్రార్ధనా మందిర డ్రాయింగ్ పూర్తి చేయడం జరిగిందని, నుడా ఆధ్వర్యంలో నిర్మాణాన్ని త్వరలోనే పూర్తి చేస్తామన్నారు.నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ మత సామరస్యానికి ప్రతీకైన నెల్లూరు బారాషాహిద్ దర్గా రొట్టెల పండుగ సందర్భంగా నుడా ఆధ్వర్యంలో ప్రార్థన మందిరాన్ని నిర్మిస్తామన్నారు. త్వరలోనే టెండర్ ప్రక్రియ పూర్తిచేసి పనులు ప్రారంభిస్తామన్నారు. పనులు వేగవంతంగా చేయటానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నందన్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, మున్సిపల్, నుడా అధికారులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు

## జన్మదిన వేడుకలు

**మిర్యాలగూడ జూన్ 15 సూర్య న్యూస్:** పట్టణ లో కాంగ్రెస్ పార్టీ కి వెన్నుముక గా ఉన్నటువంటి లెజెండ్ నూకల వేణుగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు స్థానిక రాజీవ్ భవన్





కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డీసీసీ ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ విచ్చేసి కేక్ కట్టింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టౌన్ సోషల్ మీడియా కన్వీనర్ పాతూరి శరత్,యువజన పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పర్వేజ్ ఖాన్,యువజన కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ అజారుద్దీన్,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,బి ఎల్ ఆర్ బ్రదర్స్,ఎన్ వి ఆర్ యూత్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రకాశం బ్యారేజీ నుండి ప్రధాన కాలువలకు సాగు నీరు విడుదల

**గన్నవరం జూన్ 15 సూర్య న్యూస్ :** ప్రకాశం బ్యారేజీ దిగువున హెడ్ రెగ్యులేటర్ నుండి ప్రధాన కాలువలకు



సాగునీరు విడుదల చేసిన ప్రభుత్వవిప్ విజయవాడ సెంట్రల్ శాసనసభ్యులు బోండా ఉమా మహేశ్వర రావు, ప్రభుత్వ విప్ గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు, అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్, ఎన్.టి.ఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీషా, సాగు నీటి వినియోగ దారుల సంఘాల



సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు, కృష్ణా తూర్పు డెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వర రావు, వైస్ చైర్మన్ వల్లూరి పల్లి గణేశ్ తదితరులు ఈ కార్యక్రమంలో జలవనరుల శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ కె.నరసింహ మూర్తి, చీఫ్ ఇంజనీర్ బి.రాంబాబు,



సూపరింటెండింగ్ ఇంజనీర్ ఆర్. మోహనరావు, ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ లు రావెళ్ళ రవికిరణ్, బి. ఆంజనేయ,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### హెూలిస్టిక్ హాస్పిటల్ ఆధ్వర్యంలో

## ఉచిత మెగా మెడికల్ క్యాంప్

**ప్రొద్దుటూరు జూన్ 15 సూర్య న్యూస్:** స్థానిక పట్టణం శ్రీనివాస నగర్ నోకియా కేర్ ఆవరణంలో ఆదివారం. వి ఎస్ ముక్తియార్, హెూలిస్టిక్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత





మెగా మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు. ఈ క్యాంపు నందు గుండె వైద్య నిపుణులు డాక్టర్: రాజశేఖర్ వర్మ. హరీష్ బాబు. ఎల్ ఎన్ రెడ్డి. మరియు జనరల్ వైద్య నిపుణులు డాక్టర్ నాగ శేఖర్ రెడ్డి వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముక్తియర్ మాట్లాడుతూ పట్టణంలో సుమారు పది ప్రాంతాలలో ఉచిత మేఘా మెడికల్ క్యాంపులు నిర్వహించాలని అలాగే ఈ క్యాంపులు హాజరైన వ్యాధిగ్రస్తులకు వారికి ఈసీజీ. టు డి ఏకో. బిపి. షుగర్. గుండెకు సంబంధించిన వ్యాధులు చెక్ అప్ చేసి అవసరమైన వారికి ప్రభుత్వపరంగా ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ ద్వారా నైనా వారికి మేలైన వైద్యం కల్పించాలని పట్టణంలో అందరూ ఆరోగ్య వంతులుగా ఉండాలని అలాగే విద్యావంతులుగా ఉండాలని సంకల్పంతో ఉచిత మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగింది. అలాగే ఈ క్యాంపులో సుమారు 320 పైచిలుకు ప్రతి ఒక్కరికి వచ్చిన వారందరికీ ఫ్రీ చెకప్ చేసి మందులు మెడిసిన్ కూడా అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో బొల్లవరం భాష. అలి అక్బర్.ఎండి అయూబ్ ఖాన్.మేకల రాజరత్నం ప్రజాసీమ రాష్ట్రాల షెడ్యూల్ కులాల, షెడ్యూల్ తెగల, హక్కుల పరిరక్షణ సంక్షేమ సంఘం ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు మేకల రాజ రత్నం అంబేద్కర్, మబు సాహెబ్. ఖలీల్. ఎస్ఎం భాష. టి మహబూబ్ భాష. సేమియాలు భాష. షేక్ గఫూర్. పూలమండి నూర్. టింబర్ డిపో షఫీ. షబ్బీర్. యూసుఫ్. ఫరాన్. తదితరులు పాల్గొన్నారు.

### వృధాగా పోతున్న నీరు -ప్లాస్టర్ వేస్తే

## శాశ్వత పరిష్కారమా..!

**చౌడేపల్లి జూన్ 15 సూర్య న్యూస్ :** మండలం లోని చారాల గ్రామపంచాయతీ యస్సి కాలనీ సమీపంలో గల బోర్ వెల్ రూము వద్ద గత వారం రోజులుగా మంచినీరు వృధాగా





పోతుంది.మంచినీరు వదిలే వారు ప్రతి రోజు గమనిస్తున్నారు.ఐతే ఈ సమస్యను ఎలా అధిగమించాలో తెలియదా? ఒక చారాల గ్రామపంచాయతీ లోనే ఇలా ఉంటే మిగతా గ్రామ పంచాయతీ లో పరిస్థితి ఎలా ఉందో కాస్త ఆలోచించండి.ఎందుకంటే చాలా వరకు గ్రామస్తులు ఈ నీటినే త్రాగుతారు.ఈ విషయం పైన గతం లో కూడా వార్తాకథనాలు. చేర్చారని,ఎక్కడైతే నీళ్ళు వృదా అవుతున్నాయో అక్కడ ప్లాస్టిక్ టేపు చుట్టారు.ఈ టేపు చుట్టడం ద్వారా శాశ్వత పరిష్కారం లభిస్తుందా? అని గ్రామస్తులు కోరుతున్నారు.

## పేదల ఆరోగ్య సంరక్షణే ధ్యేయం

**సీఎంఆర్ఎఫ్ చెక్కుల ద్వారా 39 మందికి లబ్ధి**

**చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి**

**నెల్లూరు జూన్ 15 సూర్య న్యూస్:** పేద ప్రజల ఆరోగ్య సంరక్షణే కూటమి ప్రభుత్వ లక్ష్యమని కోవూరు ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. ఆదివారం నెల్లూరు నగరంలోని





విపిఆర్ నివాసంలో 39 మందికి 34 లక్షల విలువచేసే సిఎంఆర్ చెక్కులను పంపిణీ చేశారు. ఇందులో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పరిధిలో 7 చెక్కుల ద్వారా రూ.12 లక్షల 8 వేలు, అలాగే కోవూరు నియోజకవర్గ పరిధిలో 32 మందికి రూ.21 లక్షల 81 వేలు అందజేశారు. ఇప్పటివరకు ఎంపీ మరియు ఎమ్మెల్యే పరిధిలో 230 మందికి 3 కోట్ల 24 లక్షల రూపాయలు సీఎంఆర్ఎఫ్ చెక్కుల ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ పెద్దమొత్తంలో పేద ప్రజల వైద్యం కోసం నిధులు అందిస్తున్న గౌరవ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వం పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్య సదుపాయాలు కల్పిస్తూ.. వారికి అండగా నిలుస్తోందన్నారు. సీఎంఆర్ఎఫ్ కు నమోదు చేసుకున్న వెంటనే నిధులు అందజేస్తుందని చెప్పారు. వరకు 12 విడతల్లో సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశామన్నారు. ఈ నిధుల వల్ల వేలాది మంది ప్రాణాలు కాపాడగలుగుతున్నామని వివరించారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమాన్ని సమపాళ్లలో అమలు చేస్తున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు కి, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కి మరొకసారి ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు బెజవాడ వంశీ రెడ్డి, ఇందుకూరుపేట మండల పార్టీ మాజీ అధ్యక్షులు వీరేంద్రనాయుడు, కొడవలూరు మండల పార్టీ అధ్యక్షులు నాప వెంకటేశ్వర్లు నాయుడు, విడవలూరు మండల పార్టీ అధ్యక్షులు ఏటూరి శ్రీహరి రెడ్డి, కోవూరు మండల పార్టీ అధ్యక్షులు కొల్లా సుధాకర్ రెడ్డి, బుచ్చి పట్టణ అధ్యక్షులు గుత్తా శ్రీనివాసులు, బుచ్చి రూరల్ మండలాధ్యక్షులు బెజవాడ జగదీష్, బుచ్చి మున్సిపల్ చైర్ పర్సన్ మోర్ల సుప్రజ, జనసేన నాయకులు గుడి హరి రెడ్డి, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### కైకాల రాంబాబు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**తాళ్ళపూడి జూన్ 15 సూర్య న్యూస్ :** మండల పరిధిలో ని వేగేశ్వరపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కైగాల రాంబాబు, కైగాల శ్రీనివాస్ తల్లి రత్తమ్మ



ఇటీవల మరణించడం జరిగింది. మరణ వార్త తెలుసుకుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఆమె చిత్రపటానికి నివాళులు అర్పించిన నియోజకవర్గ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ఆయనతో పాటు ద్విసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, కంటమణి రామకృష్ణ, సూరపనేని చిన్ని, టిడిపి మండల అధ్యక్షుడు పరమేశ్వరరావు, సిద్దన రాధాకృష్ణ, అంబటి కృష్ణ పరామర్శించిన వారిలో ఉన్నారు.

### కూటమి ప్రభుత్వ ఏడాది సంబరం


# తల్లులందరికీ పండుగ అంబరం

**గండేపల్లి లోఆనందంతో విద్యార్థుల తల్లి దండ్రులు కుటమి నాయకులకు పాలాభిషేకం**

**గండేపల్లి జూన్ 15 సూర్య న్యూస్:** కూటమి ప్రభుత్వ ఏడాది సంబరం - తల్లులందరికీ పండుగ.. ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికీ తల్లికి వందనం ఎన్నికల ముందు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలలో ఒకటైన ప్రధాన హామీ తల్లికి వందనంను ప్రజలు నమ్మి కూటమి ప్రభుత్వంకి బ్రహ్మరథం పట్టారు.ఆ నమ్మకాన్ని వమ్ము చేయక తల్లికి వందనం పథకం అమలు చేయటం రాష్ట్రం లో పండుగ వాతావరణం కనిపిస్తుంది అని గండేపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోతుల మోహనరావు అన్నారు. గండేపల్లి ఎన్టీఆర్ విగ్రహం వద్ద తల్లికి వందనం అకౌంట్లో పట్టేటువంటి విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా పోతుల మోహనరావు మాట్లాడుతూ వైసీపీ నాయకులు అంటే పార్టీ అధ్యక్షుడు నుంచి గ్రామస్థాయి నాయకులు వరకు ఈ పథకం విషయం చాలా విమర్శలు చేశారు అని వాటన్నింటినీ లెక్కచేయకుండా తనకు తెలిసిన విద్య మాటలతో కాదు చేతలతోనే చేసి చూపించిన మా నాయకుడు, విజనరీ లీడర్,



సంపద సృష్టికర్త ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తనకు తానే సాటి. విద్యా సంవత్సరం మొదలైన రోజే ఈ పథకం అమలుచేయటంతో పిల్లలు తల్లులు హర్షాతిరేకం వ్యక్తం చేస్తున్నారు అని అన్నారు.విమర్శించిన వారు జేజేలు పలుకుతున్నారు. గత ప్రభుత్వం 42లక్షల విద్యార్థులకు ఇస్తే,ఇప్పుడు మన కూటమి ప్రభుత్వం 67 లక్షల విద్యార్థులకు, పది వేల కోట్లకు పైగా భారీ నిధులు విడుదల చేయటం రాష్ట్ర చరిత్రలో, రాష్ట్రాల చరిత్రలోనే ఉండదు అని గతంలో ఈ పథకం జనవరి నెలలో అమలు పరిస్తే అప్పుడు ఆ మొత్తం కోడిపందెలకు, మద్యం సేవించుటకు



ఉపయోగించేవారు, ఇప్పుడు విద్యార్థుల స్కూల్ ఫీజులు, పుస్తకాలు, ఇతర అవసరాల కోసం ఉపయోగపడతాయని తల్లులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఒక్కరు ఉంటే 13000 ఇద్దరూ ఉంటే 26000 ముగ్గురు ఉంటే 39,000 నలుగురు ఉంటే 52,000 అలా ఒక్కొక్కరికి 13000 చొప్పున తల్లుల ఖాతాలో జమవుతున్నాయి.ఈరోజు తల్లుల ఆనందంలో చిరునవ్వులు చిందిస్తున్నారని వారునాయకులకు పాలాభిషేకం చేసి, వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**మహానంది జూన్ 15 సూర్య న్యూస్:** మండల కేంద్రంలో తిమ్మాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2011 -12లో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తరగతి గదుల్లో చిన్ననాటి చిలిపి చేష్టలను, గత మధుర స్మృతులను నెమరు వేసుకున్నారు. తమకు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులుతో విద్యార్థులు సరగా గడిపారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయులకు ఘనం సన్మానం చేశారు. 13 ఏళ్ల తర్వాత ఒకరిని ఒకరు కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు. పాఠశాల ప్రాంగణంలో ప్రార్థన చేసి గత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వరీ, అక్బర్, వంశీ కృష్ణ,భాస్కర్,తిరుపాలు,విశ్వనాథ్,నజీర్,హరి కృష్ణ, వెంకట శివ తదితరులు పాల్గొన్నారు.

# వేంపల్లె అమ్మవారిశాలలో సంకట హర చతుర్దశి పూజలు

**వేంపల్లె జూన్ 15 సూర్య న్యూస్ :** పట్టణంలో 121 సంవత్సరాలు చరిత్ర గల శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో ఈ నెల నుండి 21 నెలలు సంకటహర చతుర్థి పూజలు



నిర్వహిస్తున్నట్లు ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు బచ్చు బాగ్యేశ్వరమ్మ తెలిపారు. ఇందులో భాగంగా శనివారం ఆలయంలో వెలసిన వినాయకుడికి ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ నేతృత్వంలో వినాయకుడికి వేద మంత్రాలతో పంచామృతాభిషేకం, గణపతి పూజ, అర్చన తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఆర్యవైశ్య మహిళలు అష్టోత్తరాలు, సంకటహర చతుర్థి వ్రత కథ పాటించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్, ఆలయ నిర్వాహకులు మిట్టా మోహన్ రావు, మహిళా మండలి కార్యవర్గ సభ్యులు ,ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య యువజన సంఘం, శ్రీ వాసవి కళ్యాణ మండపం అవోపా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## సమాజ సేవే లక్ష్యంగా వృద్ధాశ్రమంలో...

# అన్నవితరణ కార్యక్రమంలో శ్రీరామ్ ఫౌండేషన్

**రాయదుర్గం జూన్ 15 సూర్య న్యూస్:** శ్రీరామ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దేవిరెడ్డిపల్లి రమేష్ జన్మదినం సందర్బంగా వారి కుటుంబ సభ్యుల సహకారంతో రాయదుర్గం




రామకృష్ణ వృద్ధాశ్రమంలో అన్న వితరణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సంస్థ సభ్యులు మాట్లాడుతూ సందర్భం ఏదైనా కానీ వృద్ధాశ్రమం వృద్ధులతో సంతోషంగా గడపాలని దేవిరెడ్డిపల్లి రమేష్ మా సంస్థ సభ్యులను సంప్రదించి ఈ మహోన్నతమైన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం అనూష, దేవిరెడ్డి పల్లి గోవింద్,ప్రవీణ్,పృథ్వి, గోవర్ధన్, రాజేష్, రమేష్,రాజుతదితరులూాల్గొన్నారు.

## కంప్యూటర్ వినియోగం -కంటిపట్ల

# జాగ్రత్తలు తప్పనిసరి

**రిటైర్డ్ జిల్లా అందత్వ నివారణ అధికారి- డాక్టర్ సంకారపు నరసింహులు**

**ధర్మవరం జూన్ 15 సూర్య న్యూస్:** కంప్యూటర్ వినియోగంపై, విద్యార్థులు, వినియోగించి వారు తప్పనిసరిగా సరియైన జాగ్రత్తలు తీసుకోకపోతే కంటికి తీవ్ర ప్రమాదం జరిగే అవకాశం ఉందని రిటైర్డ్ జిల్లా అందత్వ నివారణ అధికారి, కంటి వైద్య నిపుణులు డాక్టర్ సంకారపు నరసింహులు తెలిపారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ నేడు సాంకేతికంగా అభివృద్ధి చెంది చాలామంది జీవితాలలో కంప్యూటర్ వినియోగం అంతర్భాగం అయిందని, దీర్ఘకాలము ఏకధాటిగా వినియోగిస్తే కంటి సమస్యలు ఉత్పన్నమవుతాయని తెలిపారు. అలా కాకూడదు అంటే తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకొని కంటిని కాపాడుకోవాలని తెలిపారు. కళ్ళు పొడిబారుట, కంటినొప్పి, తలనొప్పి, కళ్ళు ఎర్రబడడం, నీరు కారడం, వెలుగును చూడలేకపోవడం లాంటివి కంటికి కలిగే ఇబ్బందులు అని తెలిపారు. ఏకధాటిగా కంప్యూటర్ చూడటం వలన కంటి రెప్పలు ఆర్పడం తగ్గిపోతుందని, తద్వారా కన్నీటి ప్రవాహము తగ్గి, కంటి తడి ఆరిపోతుందని కళ్ళు పొడి వారి సమస్యలు ఉత్పన్నమవుతాయని తెలిపారు. అందుకే కంప్యూటర్ యొక్క స్క్రీన్ కు తగినంత దూరంలో ఉండాలని, మరి దగ్గరగా మరి దూరంగా ఉండరాదని తెలిపారు. కంటి చూపులు కొంత దిగువన మానిటర్ ఉండేలా చూసుకోవాలన్నారు. గదిలో కాంతి సమానంగా ఉండేటట్లు చూసుకోవాలని, ఏకధాటిగా కంప్యూటర్ చూడకుండా కంటికి విరామం తప్పనిసరి ఇవ్వాలని తెలిపారు. అందుకే ప్రతి 20 నిమిషాలు-20 సెకండ్లు-20 అడుగుల దూరం చూస్తూ -20 సార్లు కంటి రెప్పలు ఆర్పాలని తెలిపారు. తరచుగా కృత్రిమ కన్నీటి చుక్కల మందులు డాక్టర్ సలహాలతో వాడుకోవాలని తెలిపారు. కావున కంప్యూటర్ను వినియోగించే వారు ఎవరైనా సరే కంటి పట్ల జాగ్రత్తలు తీసుకోకపోతే ఎన్నో సమస్యలను ఎదుర్కోవాల్సిన పరిస్థితి రాకుండా ముందుగానే గుర్తించితే కంటిని కాపాడుకోగలమని తెలిపారు.

## కూటమి ప్రభుత్వంపై అవాస్తవ ప్రచారాలు చేస్తే

# ఊరుకునేది లేదు - కూటమి నాయకులు

**హొళగుంద జూన్15 సూర్య న్యూస్ :** కూటమి ప్రభుత్వంపై అవాస్తవంగా ఎవరైనా అపప్రచారం చేస్తే ఊరుకునేది లేదని కూటమి నాయకులు పంపాపతి, వీరనగౌడ, జాకీర్ , దిడ్డి వెంకటేష్, జనసేన అశోక్, బిజెపి ప్రసాద్ అన్నారు. ఆదివారం స్థానిక ఎల్ఎల్సి గెస్ట్ హౌస్ నందు కూటమి నాయకులు కార్యకర్తలతో కలిసి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కొంతమంది అదే పనిగా కూటమి ప్రభుత్వంపై బురదజల్లే ప్రచారాలు చేస్తున్నారని,ఇకపై ఇలాంటి అవాస్తవ ప్రచారాలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. అంతేకాకుండా ఇకపై




ఎవరైనా అవాస్తవ ప్రచారాలు చేసినట్లు తమ దృష్టికి వస్తే వారిపై కఠినంగా చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే ఇకపై ప్రచారాలు చేసేవారు ఏవైనా ఉంటే డైరెక్ట్ గా ముసుగులో గుద్దులాటగా కాకుండా, రాజకీయంగా ఎదుర్కోవాలన్నారు. అలా కాకుండా సోషల్ మీడియా మాధ్యమం ద్వారా అవాకులు చావాకులు తెలుతూ ప్రచారం చేస్తే మాత్రం పార్టీ పరంగా కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జంబాపుర బసవ, పుట్టప్ప, ముల్లా నబి రసూల్, తిక్క స్వామి,జనసేన నాయకులు బాగోడి శీను, వెంకటేష్, బిజెపి నాయకులు తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయితీలకు

# నిధులు విడుదల చేయాలి

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి తులసి రెడ్డి**

**వేంపల్లె జూన్ 15 సూర్య న్యూస్ :** గ్రామ పంచాయతీ లలో డబ్బులు లేని కారణంగా పారిశుధ్యం పడకేసిందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి తులసి రెడ్డి



అన్నారు. ఆదివారం వేంపల్లె లో మీడియ సమావేశంలో మాట్లాడుతూ 2024- 25 ఆర్థిక సంవత్సరం రెండవ విడత 15 వ ఆర్థిక సంఘం నిధులు రు 1121 కోట్లు కేంద్ర ప్రభుత్వం 5 నెలల క్రిందట రాష్ట్రానికి విడుదల చేసింది. అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ లకు నిధులు విడుదల చేయలేదు. గ్రామ పంచాయితీలు సిబ్బందికి జీతాలు ఇవ్వలేని పరిస్థితి లో వున్నాయి. పంచాయితీల్లో పారిశుధ్యం పడకేసిందని, అంటు వ్యాధులు ప్రబలు తున్నాయని తెలిపారు. వేంపల్లి గ్రామ పంచాయతీ లో 6 నెలలుగా సిబ్బందికి జీతాలు లేవు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం 15 వ ఆర్థిక సంఘం నిధులను పంచాయితీలకు విడుదల చేయాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకం క్రింద రైతులు వడ్డీకి అప్పు తెచ్చి గోకులం, మినీ గోకులం షెడ్లు నిర్మించుకున్నారు. 6 నెలలవుతున్నా కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు రాని కారణంగా రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేయాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు.

# కులాంతర వివాహం చేసుకున్నాం..

**మాకు ప్రభుత్వం రక్షణ కల్పించండి.. ప్రేమికుల ఆవేదన**

**ధర్మవరం జూన్ 15 సూర్య న్యూస్:** తాము కులాంతర వివాహం చేసుకున్నాము మాకు ప్రభుత్వం రక్షణ కల్పించాలని కోరుతూ అఖిల ,నరేంద్ర తెలిపారు. ఈ సందర్భంగా లాయర్ త్రివేణి ఈ ప్రేమికులకు చట్టపరంగా అండగా ఉంటూ పలు విషయాలు తెలిపారు. గుత్తి మండలానికి చెందిన అఖిల 20 సంవత్సరాలు, చెన్నై కొత్తపల్లి మండలం వెంకటం పల్లి గ్రామానికి చెందిన నరేంద్ర 21 సంవత్సరాలు వీరు ఇరువురు పుట్టుకతో చెవిటి మూగతో



జన్మించడం జరిగిందని తెలిపారు. వీరు ఇరువురు బుక్కరాయసముద్రంలో ఆర్డిటిలో కలిసి చదువుకున్నారు. ఇద్దరూ ఇంటర్ పూర్తి అయిన తర్వాత ఈమధ్య బెంగళూరులో వేరు వేరు కంపెనీలో ఉద్యోగం చేస్తున్నారని తెలిపారు. వీరిద్దరి చదువుకున్న ఒరిజినల్ సర్టిఫికెట్స్ అన్నీ కూడా అఖిల బంధువులు తీసుకొని పోవడం జరిగిందని, ఆ సర్టిఫికెట్స్ ఇప్పించి న్యాయం చేయాలని కోరుతున్నారని తెలిపారు. అదేవిధంగా మాకు ప్రభుత్వం రక్షణ కల్పించి కులాంతర వివాహం చేసుకున్న మాకు ప్రభుత్వం నుండి సహాయం అందించి అండగా ఉండాలని వారు కోరడం జరిగిందన్నారు. ఇరువురు కూడా మా బంధువులు మా పుట్టింటితో ఎటువంటి సంబంధం లేదని రాయించుకోవడం జరిగిందని తెలిపారు. తదుపరి ఈనెల 15వ తేదీ ఆదివారం కనుముక్కల వేణుగోపాల స్వామి ఆలయంలో కొంతమంది బంధువుల సమక్షంలో పెళ్లి చేసుకోవడం జరిగిందని తెలిపారు. పెళ్లి కుమార్తె అయిన అఖిల నా బంధువులు అనివార్యమైన నిందలు మోపుతున్నారని న్యాయం చేయాలని కోరుతున్నారు.

## ప్రాఫిట్ షూ కంపెనీ సామాజిక సేవలు

# అభినందనీయం

**విద్యార్థుల ఆత్మీయ సత్కార సభలో ప్రముఖులు**

**పులివెందుల టౌన్ జూన్ 15సూర్య న్యూస్ :** సామాజిక సేవలో విభిన్న అంశాలలో చైర్మన్ మరియు డైరెక్టర్ ఆధ్వర్యంలోని ప్రాఫిట్ షూ కంపెనీ సేవలు అభినందనీయమని





ప్రముఖులు పేర్కొన్నారు. ఆదివారం పులివెందులలోని ప్రాఫిట్ షూ కంపెనీ బ్రాంచ్ యందు 2024 25 సంవత్సరానికి సంబంధించి పదవ తరగతి లో జిల్లాస్థాయి మరియు మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థినీ విద్యార్థుల ఆత్మీయ సత్కార సభ నిర్వహించారు. పులివెందుల మండల విద్యాశాఖ అధికారి రామానాయుడు, లింగాల మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసులు, టీచర్స్ ఫెడరేషన్ ప్రెసిడెంట్ సి.కే వెంకట్ నాథ్ రెడ్డి మరియు ఇతర ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నటువంటి ఈ సత్కార సభలో ప్రాఫిట్ షూ కంపెనీ సామాజిక సేవలను కొనియాడుతూ కంపెనీ అందించినటువంటి ప్రోత్సాహకాలను, గిఫ్ట ఓచర్లను మరియు సర్టిఫికెట్లను ప్రతిభ చూపిన విద్యార్థిని విద్యార్థులకు అందజేశారు. ప్రభుత్వ పాఠశాలను మరియు పేద విద్యార్థులను ప్రోత్సహించే విధంగా కంపెనీ చేపడుతున్నటువంటి సేవలను ప్రముఖులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం నాగిరెడ్డి రామకృష్ణ మరియు విద్యార్థిని విద్యార్థులు ప్రాఫిట్ కంపెనీ ఏఎం రామకృష్ణ బ్రాంచ్ మేనేజర్ రామ్మోహన తదితరులు పాల్గొన్నారు.

## నూతన పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న

# తుమ్మలపల్లి రమేష్

**జగ్గంపేట జూన్ 15 సూర్య న్యూస్:** జగంపేట నియోజకవర్గం జగ్గంపేట మండలం కొత్తూరు గ్రామంలో నరిసే నాగేశ్వరరావు నూతన పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి



ముఖ్యఅతిథిగా హాజరయ్యి రిబ్బన్ కట్ చేసి బంక్ ప్రారంభించిన జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్. ముందుగా బంక్ యాజమాన్యం తుమ్మలపల్లి రమేష్ కి సాధర స్వాగతం పలికి దుస్సాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ నూతన వ్యాపారం ప్రారంభించిన నాగేశ్వరావు వ్యాపారం బాగా అభివృద్ధి చెందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాదారపు వీరబాబు, కురుమల్ల నాగేశ్వరావు,పాఠంశెట్టి రమేష్, కుంచె రాజు, అరువిల్లి నాగు, గుంటముక్కల చిన్న, అడ్డురి పద్మరాజు, గంధం వంశీ ఇతరులు పాల్గొన్నారు.



# నాన్న ప్రేమను మరవకూడదు.. స్పందన హాస్పిటల్ అధినేత డాక్టర్ బషీర్

**ధర్మవరం జూన్ 15 సూర్య న్యూస్ :** ధర్మవరం నాన్న ప్రేమను ఎప్పుడూ కూడా మరవకూడదని బాధ్యతతో నడుచుకోవాలని స్పందన హాస్పిటల్ అధినేత డాక్టర్ బషీర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు నాన్న దినోత్సవం (ఫాదర్స్ డే) సందర్భంగా పలు విషయాలను వెల్లడించారు. అనంతరం వారు మాట్లాడుతూ నాన్న ప్రేమను బాధ్యతలో చూడగలమని తల్లి జీవితాన్ని ఇస్తే, ఆ జీవితానికి దారి చూపేవారు ఒక్క నాన్న మాత్రమే అని తెలిపారు. కుటుంబంలో వచ్చే ఎంతటి కష్టానికి అయినా ముందుండి ఎదుర్కొనే సాహసశీలి అని తెలిపారు. అందుకే ప్రతి సంవత్సరం జూన్ 15న ఫాదర్స్ డేను జరుపుకుంటారని తెలిపారు. బిడ్డను కడుపులో మోషేది తల్లి అయితే, గుండెల మీద పెట్టుకొని జీవితాంతం మోషేవాడు, చూసేవాడు తండ్రి అని తెలిపారు. తండ్రి ప్రేమను పిల్లలకు వ్యక్తపరిచే విధానం పలు విధాలుగా ఉంటుందని తెలిపారు. కుటుంబములోని కూతురు పెళ్లి చేసుకుంటే తండ్రి ప్రేమ ఏంటో తెలుస్తుందని తెలిపారు. కుటుంబంలోని కూతురు ఎప్పుడూ కూడా నాన్ననే ఎక్కువగా ప్రేమిస్తారని తెలిపారు. నాన్నకు కష్టం వస్తే నాన్నతో పాటు కూతురు కూడా బాధపడుతుందని తెలిపారు. కష్టాలలో నాన్నకు కూతురు చేదోడు, వాదోడుగా ఉంటుందని తెలిపారు. కుటుంబములోని తన పిల్లలు తాను కోరుకున్న విధంగా మంచి వ్యక్తులుగా ఎదిగితే ఆ సంతృప్తి సంతోషం తండ్రి



కళ్ళల్లో కనిపిస్తుంది అని తెలిపారు. తండ్రి కూతుళ్ళ బంధం ఎంతో అందమైనదని, ఆ ఇద్దరూ ఒకే లక్ష్యంతో నడుస్తూ ఒకరికొకరు ప్రేరణగా మారుతూ సామాజిక మార్పు కోసం కృషి చేస్తారని తెలిపారు. అన్నింట నాన్న ఉన్నాడు అన్న ధైర్యం కుటుంబంలో పిల్లలకు ఉంటుంది అని వారు స్పష్టం చేశారు. కుటుంబంలో నాన్న నేర్పిస్తాడు, పిల్లలతోపాటు తాను కూడా నేర్చుకుంటాడు అని తెలిపారు. కాబట్టే కుటుంబంలో ఉన్న పిల్లలు తాము తమకున్న దానిలో సంతోషపడుతూ, చదువులో ఉన్నత శిఖరాలకు చేరుకున్నప్పుడే తండ్రికి అదే మంచి గిఫ్ట్ అవుతుందని తెలిపారు. జీవితానికి సుస్థిరబాట వేసిన నాన్న, భవిష్యత్తుకు ఆర్థిక భరోసా కల్పించే కానుక అందించడం మేలు అవుతుందని తెలిపారు. కావున కుటుంబంలోని పిల్లలు తమ తల్లిదండ్రుల పట్ల ఆప్యాయత, ప్రేమ, గౌరవం, బాధ్యత తో ఉంటూ వృద్ధాప్యంలో ఆదుకోవలసిన బాధ్యత ఆ కుటుంబంలోని పిల్లలదేనని వారు తెలిపారు. అనాథాశ్రమంలో తల్లిదండ్రులను ఎన్నడూ కూడా చేర్చరాదని, వృద్ధాప్యంలో వారి ప్రేమను కుటుంబంలోని పిల్లలు పొందినప్పుడే జీవితం సుఖమంతమవుతుందని తెలిపారు.